బీమా పరిహారాన్ని పొందగలిగారు. మిగతా వారు ప్రీమియం చెల్లించినా పంట నష్టపోయినా పరిహారం పొందలేకపోయారు. దీనికి కారణం ప్రస్తుత బీమా పథకాలు గ్రామం, మండలం యూనిట్‌గా తయారయ్యాయి. అంటే ఏదైనా వైపరీత్యం వచ్చి ఊరంతా నష్టపోతే తప్ప, రైతులకు పరిహారం అందదు. చాలా సందర్భాల్లో ఎంతటి వైపరీత్యాలు వచ్చినా కొద్దిమంది రైతులకు మాత్రమే నష్టం కలుగుతుంది. అలాంటి సందర్భాల్లో రైతులు పరిహారం పొందలేకపోతున్నారు. అందుకే ఇప్పుడున్న నిబంధనలు సవరించి ఏ పంటకు, ఆ పంటకు వర్తించేలా రైతులకు వ్యక్తిగతంగా పంటల బీమా వర్తింపజేసినట్లయితే కష్టకాలంలో బీమా పరిహారం అందుతుందని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తున్నది.

అధ్యక్షా, అందుకే బీమా పథకంలో మార్పు రావాలని ఆకాంక్షిస్తున్నాము. బీమా యూనిట్‌ని గ్రామ, మండల స్థాయి నుండి రైతు స్థాయికి తగ్గించాలని కోరుతున్నాము. దీనివల్ల ప్రతి రైతు బీమా పరిధిలోకి వస్తారు. ఏదైనా విపత్తు సంభవిస్తే మిగతావారితో సంబంధం లేకుండానే తాను నష్టపోయిన పంటకు పరిహారం పొందుతాడు. కాబట్టి, కేంద్ర ప్రభుత్వం ఈ విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకొని తెలంగాణ రాష్ట్రంలో ప్రయోగాత్మకంగా రైతు ఒక యూనిట్ ప్రాతిపదికనా వ్యవసాయ బీమా పథకాన్ని అమలు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాము. మా విన్నపాన్ని మన్నించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాము.

MR. CHAIRMAN: Now, I request the Minister for Agriculture to move the Government Resolution.

SRI POCHARAM SRINIVAS REDDY, MINISTER FOR AGRICULTURE (ON BEHALF OF HON'BLE CHIEF MINISTER): Chairman Sir, I beg to move:

"This House unanimously resolves to urge the Government of India to treat Farmer as Unit instead of Village/Mandal/District as unit under the Agriculture Crop Insurance Schemes."

MR. CHAIRMAN: Resolution moved. The question is:

"This House unanimously resolves to urge the Government of India to treat Farmer as Unit instead of Village/Mandal/District as unit under the Agriculture Crop Insurance Schemes."

(PAUSE)

The Resolution was adopted.

MR. CHAIRMAN: Now, the House is adjourned for tea break for 15 minutes.



(The House then adjourned at 12.14 p.m. for tea break)

(After tea break, the House reassembled at 12.45 p.m. with the Hon'ble Chairman in the Chair)

## ప్రభుత్వ బిల్లులు

## 2015, తెలంగాణ ద్రవ్య వినిమయ (నెం.1) బిల్లు (ఎల్.ఎ.బిల్లు నం.6)

## మరియు

## 2015, తెలంగాణ ద్రవ్య వినిమయ (నెం.2) బిల్లు (ఎల్.ఎ.బిల్లు నం.7)

## (తెలంగాణ శాసనసభ ఆమోదించిన విధంగా)

MR. CHAIRMAN: Now, the remaining two Bills i.e., L.A. Bill No.6 of 2015 and L.A. Bill No.7 of 2015 may be clubbed.

SRI EATALA RAJENDER (MINISTER FOR FINANCE): Chairman Sir, I beg to move:

"That the Telangana Appropriation (No.1) Bill, 2015 (L.A. Bill No.6 of 2015) (as passed by the Telangana Legislative Assembly)." be taken into consideration.

MR. CHAIRMAN: Motion moved.

SRI EATALA RAJENDER (MINISTER FOR FINANCE): Chairman Sir, I beg to move:

"That the Telangana Appropriation (No.2) Bill, 2015 (L.A. Bill No.7 of 2015) (as passed by the Telangana Legislative Assembly)." be taken into consideration.

MR. CHAIRMAN: Motion moved, now the discussion on consideration of the two Bills.

శ్రీ డి. శ్రీనివాస్ : అధ్యక్షా, దయచేసి రిస్ట్రిక్ట్ చెయ్యకండి. అందరికీ అవకాశం ఇవ్వండి. Today is the last day of the House. సాధ్యమైనంత వరకు నిర్ణీత సమయంలోనే పూర్తిచేసుకోవడానికి ప్రయత్నిద్దాం.

మిస్టర్ ఛైర్మెన్: శ్రీనివాస్ గారు మీకు చెప్పేటటువంటి వాడిని కానుగాని, ఒక విషయం మాత్రం దృష్టిలో పెట్టుకోండి. ఒకవేళ ఇద్దరు మాట్లాడదలచుకుంటే, మీకు మీరే time confine చేసుకోండి. కాని ఇద్దరు రెండేసి గంటలు మాట్లాడతామంటే సాధ్యంకాదు గదా.

శ్రీ డి.శ్రీనివాస్ : అధ్యక్షా, మా సభ్యులందరూ కూడా మాట్లాడే మూడ్‌లో ఉన్నారు. ఏమున్నా ఈ రోజు చివరి రోజు కార్యక్రమానికి వచ్చాము. ఇది ఒక Statutory Bill. విజ్ఞత గల ప్రతి వ్యక్తి దీనిని పాస్ చేయాల్సిందే. తప్పదు. అయితే దానిలో ఉన్న positive and negative aspects, ఇబ్బందికరమైనటువంటి అంశాలు, వీటిని అన్నిటినీ కూడా ప్రభుత్వ దృష్టికి తీసుకురావడం అవసరంగా నేను భావిస్తున్నాను. చాలా ambitious budget పెట్టారు రూ.1,15,000 కోట్లకు పైన. అన్ని అంశాలని కవర్ చేసే ప్రయత్నం చేసినారు గాని, అంత పద్ధతిగా జరిగినట్లు లేదు. సరైన రీతిలో ప్రాధాన్యాలు లేవు. ప్రభుత్వం యొక్క ఉద్దేశం ఏదున్నప్పటికీ కూడా, బేసిక్‌గా ప్రభుత్వం అనేది నిరంతరంగా నడిచేటటువంటి ఒక వ్యవస్థ. గత ప్రభుత్వం ఒకటి చేసింది కనుక మనం దానిని వదిలివేయాలి అనేటటువంటి ఆలోచన మంచిది కాదు. ఒక ప్రభుత్వం చేసిన పొరపాటు ఏదన్నా ఉంటే దాన్ని సరి చేయడంలో తప్పు లేదు. అటువంటి దశలో, మన రాష్ట్రం ఏర్పడిన తరువాత వాస్తవంగా ఇది రెండవ బడ్జెటు అయినప్పటికీ, ప్రాక్టికల్‌గా చూస్తే, ఇది మొదటి బడ్జెటు కిందే లెక్క. గత బడ్జెట్ అనేది పాత ప్రభుత్వం యొక్క వోట్‌ఆన్ ఎకౌంట్ బడ్జెట్‌గా తీసుకున్నాము.

ఈ బడ్జెటు మీ ఎన్నికల మేనిఫెస్టో మేరకు తయారు చేసుకోవడానికి ప్రజలు మీకు అధికారం ఇచ్చారు. ప్రజలు అలా అధికారం ఇచ్చిన తరువాత, సహజంగా వారికి ఇచ్చిన వాగ్దానాలు నెరవేరుస్తారనే భావనతో ఉంటారు. కొన్ని వెంటనే అమలు చేసేవి ఉంటాయి. కొన్నిటికి మూడు మాసాలు పట్టొచ్చు, కొన్నిటికి ఆరు మాసాలు, కొన్నిటికి సంవత్సరం పట్టవచ్చు. మరికొన్నిటికి సంవత్సరాలు పట్టవచ్చు. కాని ప్రధానంగా అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం, వాగ్దానాలు చేసిన దిశగా నడుస్తున్నదా, లేదా అనే అంశం ముఖ్యం. న్యాయంగా మాట్లాడితే టిఆర్‌ఎస్ పార్టీకి ఇంత సునాయాసంగా అధికారంలోకి వస్తామన్న విశ్వాసం ఏ రోజూ కూడా లేదనే చెప్పాలి. ఎందుకంటే there was confusion. ఒక లెక్కన చూసినట్లయితే ఆ ఇబ్బందికరమైన పరిస్థితి ఉందనే భావన వల్ల, ప్రజలకు మేలు జరిగిందేమోనని భావిస్తున్నాను. ఎందుకంటే ఖచ్చితంగా గెలుస్తామంటే మీరు ఇన్ని వాగ్దానాలు చేయకపోయేవారు. ఏదేమైనా మీరు ప్రజలకిచ్చిన ఆ హామీలను నేను అభినందిస్తున్నాను. కాని నత్త నడక మటుకు బాగోలేదు.

కొన్ని విషయాలలో మీరు ఫాస్ట్‌గా మూవ్ అయినారు. పెన్షన్స్ విషయంలో మూవ్ అయినారు, అవుతాఉన్నారు. We do appreciate it. కాని ఇతర అంశాలు ఏవైతే ఉన్నాయో, two bed room house కానివ్వండి, ఎస్సీలకి మూడు ఎకరాల భూమి కానివ్వండి, ఇంటికో ఉద్యోగం కానివ్వండి, యువకులకు ఎంతో ఉత్సాహంగా వారు ఈ ప్రభుత్వాన్ని తేవడానికి ప్రయత్నించి, ఉద్యోగాలు వస్తాయనే భావనతో, ఎన్నో ఆశలతో ఉన్నారు. వారిలో ఇప్పుడు అసంతృప్తి వచ్చింది. ఏ ఒక్క ఉద్యోగానికి ఇంతవరకూ నోటిఫికేషన్ లేదు.

KG to PG, మంచి పథకమే. పెండింగ్ ప్రాజెక్టుల విషయానికి వస్తే గత పది సంవత్సరాలలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఎన్నో ప్రాజెక్ట్స్‌ని చేపట్టడం జరిగింది. కొన్ని పూర్తయినాయి, కొన్ని ప్రజలకు అంకితం చేయబడ్డాయి. కొన్ని పెద్ద ప్రాజెక్టులు పెండింగ్‌లో ఉన్నాయి. మరి మనం బడ్జెట్ కేటాయింపులు చూసినట్లయితే ఈ ప్రాజెక్టులకి ఎక్కడా డబ్బులు అలకేషన్ అయినట్లు కనబడడం లేదు. ప్రత్యేకంగా తెలంగాణ ప్రాంతంలో గ్రావిటీతో వచ్చే సాగునీటి వసతులు చాలా తక్కువ. ఈ రోజు మనం చూసినట్లయితే నిజాంగారు కట్టినటువంటి నిజాంసాగర్ ప్రాజెక్టు. ఆ నాడు ఈ రకంగా క్రేన్లు లేవు, ఈ రకంగా ఇంజనీర్లు లేరు, ఇంత టెక్నాలజీ లేదు. మూడు లక్షల ఎకరాలకి గ్రావిటీ ద్వారా భూములకు నీరు సరఫరా చేసే స్థోమత నిజాంసాగర్ ప్రాజెక్టుకి ఉన్నది. అటువంటిది ఇప్పుడు లక్ష ఎకరాలకు కూడా చేసే పరిస్థితి లేదు. 2006-07 సంవత్సరాలలో ఆ నాడు మా ప్రభుత్వం అలీ సాగర్ మరియు గుత్పా లిఫ్ట్ ఇరిగేషన్ చేపట్టిన తరువాత, సుమారు లక్ష ఎకరాలకు సప్లిమెంటు చేయగలుగుతున్నాము. అయితే కూడా నాకంటే ఎక్కువ పోచారం శ్రీనివాస రెడ్డిగారికి తెలుసు, ఎందుకంటే అది ఆయన నియోజక వర్గం నుంచే మొదలవుతుంది కనుక. లక్ష అరవై నుంచి లక్ష డెబ్బై వేల ఎకరాల మటుకే మనం చేయగలుగుతున్నా. దానిని దాటలేకపోతున్నాము. మనకు ఎక్కువగా లిఫ్ట్ ఇరిగేషన్స్ ఉన్నాయి. గ్రావిటీతో పారుదలకు అవకాశాలు చాలా తక్కువగా ఉన్నాయి. ఆ విషయం కడియం శ్రీహరి గారికి బాగా తెలుసు. వారు ఇరిగేషన్ మినిస్టర్‌గా చేసారు. మరి ఈ ప్రాజెక్టులని పూర్తి చేసుకోవలసిన అవసరం ఉంది. అలా పూర్తి చేసుకోగలిగితే రైతుకి లాభం చేకూరుతుంది. రైతులకి పంట పండించుకునే అవకాశం మనం వారికి ఇచ్చినట్లయితే వారి ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది. రైతు యొక్క పరిస్థితిని బలోపేతం చేసే ప్రయత్నం ప్రభుత్వం చేసినప్పుడు మొత్తం వ్యవస్థకే మేలు జరుగుతుంది. ప్రతి యొక్క బిజినెస్ కూడా రైతుతో ముడిపడి ఉంది. కనుక దానిపైన శ్రద్ధ పెట్టడం చాలా అవసరం అనే మాట నేను మనవి చేస్తున్నాను. అది మటుకు ఈ బడ్జెట్‌లో కనబడడం లేదు.

అదే రకంగా మనం చూసినట్లయితే, ఉద్యోగులలో గాని, యువకులలో గాని, అసంతృప్తి, అస్థిరత పెరుగుతా ఉన్నది. మేము ఏమో అనుకున్నాము, కాని అనుకున్నట్లు జరగడం లేదు. ఆ రకంగా మీరు జరుపుతారని, మీరిచ్చిన మాట మీద ఖచ్చితంగా నిలబడతారని , ఆ ప్రయత్నం చేస్తారని నేను భావిస్తా ఉన్నాను. మీరు Weaker Sections Government గా క్లెయిం చేసుకుంటున్నారు. ఇవ్వాళ మైనారిటీలకు గాని, SC, STs కి గాని, మీరు SC, ST Sub-Plan లో గాని, లేదా ఇతరత్రా గాని, కేటాయిపులు రీజనబుల్‌గా చేసినారు. కానీ, మీ లెక్కల ప్రకారము, మీ సర్వే ప్రకారము 51% ఉన్న BC లకి సముచితమైన కేటాయింపులు చేయలేదు. సముచితమైన వ్యవహారంగా వారికి పథకాలు లేవు. దాని గురించి నేను జనరల్ బడ్జెట్ పైన మాట్లాడినప్పుడు కూడా చాలా చాలా స్పష్టంగా, ముఖ్యమంత్రిగారి సమక్షంలో నేను చెప్పడం జరిగింది. దాని గురించి తప్పకుండా మేము పరిశీలిస్తాము, we will take care of it అన్నారు కాని, ఇవ్వాళ కూడా అప్రాప్రియేషన్‌లో మార్పేం కనబడడం లేదు. ముఖ్యమంత్రిగారిని నేను అభినందిస్తున్నాను BC ల జనాభాని లెక్కించడంలో he is the first man. ప్రభుత్వ పరంగా సర్వే నిర్వహించి, ఒక క్లారిటీని ఇచ్చారు. 51% BCs అనేది ఇవ్వాళ నిర్ధారణ అయిపోయింది. అది రికార్డులలోకి వచ్చింది. కనుక ఆ ప్రాధాన్యత వారికి తప్పకుండా కల్పించాలి. ఆ విషయంలో నాతోపాటు సభ్యులందరూ ఏకీభవిస్తారని భావిస్తున్నాను. ఎందుకంటే ఇవన్నీ కూడా ఒక వృత్తిపరంగా జీవించే వర్గానికి చెందినవారు. వారికి కావలసిన సహాయం ప్రభుత్వ పరంగా దొరికితే కాని, వారి బ్రతుకుతెరువు బాగుపడదు. చేనేత కార్మికుల యొక్క అవస్థ మనం చూస్తున్నాము. వారికి చేయూతనివ్వడానికి పెట్టిన ఆప్కో పరిస్థితిని మనం చూస్తున్నాము. రకరకాల కార్పొరేషన్లని చూస్తున్నాము. BC Finance Corporation అంటాం. అది బిసిలకు ఇచ్చే డబ్బు ఎంత? ఏ రకంగా ఎంతమందికి వారు సాయం చేయగలుగు తున్నారు? దీనిలో రెండు అంశాలున్నాయి. ఈ క్లాసెస్‌కి ఖచ్చితంగా స్వయం ఉపాధికి మనం సహకారాన్ని అందించవలసిన బాధ్యత, అవసరం ఎంతైనా ఉంది. దానితో పాటు, అవకతవకలు జరిగి, ఫండ్స్ దుర్వినియోగం కాకుండా చూడవలసిన బాధ్యత కూడా ఉంది. ప్రజాప్రతినిధులమైన మనపైన కూడా చేసిన కేటాయింపులు సద్వినియోగం అయ్యేలా చూడవలసిన బాధ్యత ఉంది. ఎందుకంటే ప్రజా ప్రతినిధులు, మంత్రుల రికమండేషన్స్‌ని ఎక్కడో ఒక చోట దుర్వినియోగం చేసే ప్రయత్నాలు చాలా జరుగుతాయి.

1.00 మ.

నేను అంటున్నదేమంటే – రాష్ట్ర ప్రభుత్వ exchequer నుంచి పోయే ప్రతి రూపాయి కూడా utility orientedగా ఉండాలే తప్ప ఏ లెవెల్‌లో కూడా ఫైనాన్సెస్‌లో మిస్‌మేనేజ్‌మెంటు జరగకూడదు, అలా జరిగిన నాడే మనం ఫలితాలు పొందగలుగుతాం. ఈ ప్రభుత్వం వచ్చి సుమారుగా సంవత్సర కాలం అవుతోంది. ఒక సంవత్సర కాలంలో చమత్కారాలన్నీ జరిగిపోతాయని నేను అనను. మీరు ఎంతో యాంబీషియస్‌గా పెట్టుకున్న పథకాలకు సంబంధించిన కేటాయింపుల విషయంలో బడ్జెటులో క్లారిటీ లేదు. మీ రిసోర్సెస్ ఏమిటన్నది ఎక్కడా చూపించడం లేదు. ఈ రకమైన ఖర్చుకి do you have enough resources? అవి లేకుండా ఎన్ని మాటలు మాట్లాడినా వృథా అవుతుంది. ఎన్ని చెప్పినా ఏమి చేసినా బేసిక్ గా పొలిటికల్ గవర్నమెంట్ అన్నది ఒక డైరెక్షన్ ఇస్తుంది, కానీ ఇంప్లిమెంటు చేయదు. ఇంప్లిమెంటు చేసేది బ్యూరోక్రసీ, ఇంజినీరింగ్ డిపార్టుమెంటు, ఎగ్జిక్యూటివ్ డిపార్టుమెంట్లు. కానీ దురదృష్టమేమంటే ఒక ప్రభుత్వం కొన్ని డైరెక్షన్స్ ఇచ్చి, కొన్ని నిర్ణయాలు తీసుకున్నప్పటికీ ఇంప్లిమెంటింగ్ ఏజన్సీస్ ద్వారా న్యాయం జరగడం లేదు. ఆంధ్రా పాలకులు తెలంగాణ మీద సవతి తల్లి ప్రేమ చూపిస్తున్నారు, ఆంధ్రా పాలకుల వల్ల తెలంగాణ విషయంలో gross negligence జరుగుతోంది, ఏ ప్రభుత్వం ఉన్నప్పటికీ, అనే మాట మాట్లాడాము. నేను కూడా అసెంబ్లీలో మాట్లాడాను. కానీ ఈరోజు మనం ఎవరినీ బ్లేమ్ చేయడానికి వీలులేదు.

ఈరోజు మంచైనా, చెడైనా బాధ్యులం మనమే. కాబట్టి మా సభ్యులు కొన్ని అంశాల మీద చాలా క్లారిటీతో వాళ్ల అభిప్రాయాలు చెబుతుంటే జీర్ణించుకోవలసిన, పరిశీలించ వలసిన అవసరం పాలకపక్షానికి ఉంది. అవసరమైతే మార్పులు చేయాలి. లేకపోతే ఎవరితో కొట్లాడుతాం, ఎవరితో చెప్పుకోవాలి? ఈరోజు మూడో వ్యక్తిని అనే పరిస్థితి లేదు. తెలంగాణ రాష్ట్రంలో మనల్ని మనం దూషించుకునే పరిస్థితి రాకుండా చూడవలసిన బాధ్యత ప్రభుత్వానికి ఉంది. ప్రతిపక్షాలను కలుపుకుని, కాన్ఫిడెన్స్‌లోకి తీసుకుని ముందుకు పోవలసిన అవసరం ఉంది. ముఖ్యమంత్రిగారు సభకి వచ్చినపుడు చెప్పారు, అన్ని అంశాలలో ప్రతిపక్షాలను కాన్ఫిడెన్స్‌లోకి తీసుకుని, ఆల్‌పార్టీ మీటింగు పెట్టి, డెసిషన్ తీసుకుంటామని వారు చెప్పారు. అది వరకు బడ్జెట్ సెషన్‌లో కూడా చెప్పారు, కానీ దురదృష్టవశాత్తు అది జరగడం లేదు. అది జరిగితే ప్రభుత్వానికే మంచిది. ప్రతిపక్షాలను విశ్వాసం లోకి తీసుకుని చేసినప్పుడు – ఇటు హౌస్‌లో గానీ, అటు బయట గానీ ఎక్కడైనా గానీ criticism అన్నది తగ్గుతుంది. మీ అందరితో మాట్లాడే చేశాం కదా అని చెప్పవచ్చు. This system is always good for the Government.

ముఖ్యమంత్రిగారు ఏవిధంగానైతే చెబుతున్నారో ఆవిధంగా భవిష్యత్తులో చేస్తారనే విశ్వాసాన్ని నేను వ్యక్తం చేస్తున్నాను. మావాళ్లు కూడా మాట్లాడాలనే ఆసక్తితో ఉన్నారు, దయచేసి వారికి కొంత సమయం ఎక్కువ ఇవ్వండి. ఈ బడ్జెట్ ఒక statutory document కనుక, దానికి మేము ఒప్పుకున్నా ఒప్పుకోకపోయినా మీరు పాసు చేసుకుంటారు కానీ దీంట్లో ఉన్న లోపాలు, లొసుగులను ఎత్తి చూపే బాధ్యత మాకుంటుంది. మా తమ్ముడు రాజేందర్ ఫైనాన్స్ మినిస్టర్‌గా ఉన్నాడు, బలహీన వర్గాల నుంచి వచ్చిన వ్యక్తి. సామాజికన్యాయం కోసం పోరాటం చేసిన వ్యక్తి. అప్రోప్రియేషన్ బిల్లు పాస్ అయినంత మాత్రాన అంతా అయిపోయిందనేది ఏమీ లేదు. రాజేందర్, నువ్వూ నేను ఏ సెక్షన్ నుంచైతే వచ్చామో ఆ సెక్షన్‌కి చాలా అన్యాయం జరిగింది. వాళ్లకి ఒక కాన్ఫిడెన్స్ క్రియేట్ చేయడానికి మీరు తగు చర్యలు తీసుకుంటారని నమ్ముతున్నాను. ఎందుకంటే ఆ సెక్షన్స్ చాలా ఇబ్బందుల్లో ఉన్నాయి. దాంట్లో చాలా మంది బాగున్నారు, బాగున్న వాళ్ల విషయంలో తొందర లేదు. అప్పర్ క్యాస్ట్‌లో కూడా చాలా మంది పేదవాళ్లున్నారు. గతంలో బిసి శాఖ నాదగ్గర ఉన్నపుడు, బిసి విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంటు సాచ్యురేషన్ స్థాయికి తీసుకరావడానికి నిధులు పెంచాలనే భావనతో అడిగితే .. YSR was kind enough, immediate గా రూ.120కోట్లు ఇచ్చారు, 80 శాతం క్రాస్ అయ్యేలా చేశాం, తర్వాత శాచ్యురేషన్ స్థాయికి తీసుకెళ్లాం, including minorities. దీంతోబాటు economically weaker sections కూడా ఇన్‌క్లూడ్ చేయడం జరిగింది. Forward caste లో పేదవాళ్లుంటే వాళ్లను విస్మరించవలసిన అవసరం ఏమాత్రం లేదు. ఒక పద్ధతి ప్రకారం, మెరిట్ మీద తప్పకుండా ఆదుకోవాలి.

కెజి టు పిజి అన్నారు, చాలా గొప్ప అంశం. ఫీజు రీయింబర్స్‌మెంటుకి సంబంధించి FAST తీసుకొచ్చారు, Whatever it is, తర్వాత దాన్ని విత్‌డ్రా చేసుకున్నారు. ఇది వరకు నడుస్తున్న పద్ధతినే ఫైనల్‌గా అడాప్ట్ చేసుకున్నారు. ఈరోజు విద్యార్థులు నూటికి నూరు శాతం మనం ఇచ్చే ఫీజు రీయింబర్స్‌మెంటు మీదే, స్కాలర్‌షిప్స్ మీదే ఆధారపడి ఉన్నారు. కాలేజీల బెనిఫిట్స్ కోసం నేను మాట్లాడడం లేదు. విద్యార్థుల విద్యాభ్యాసానికి అవకాశం వచ్చేలా, వాళ్లకి ఏదైతే ఆర్థిక సహాయం చేస్తామని చెప్పామో, అది అన్ని సెక్షన్స్ వాళ్లకి తప్పకుండా ఇవ్వాలి. శ్రీహరిగారు మంత్రిగా వచ్చారు, అనుభవజ్ఞులు, ఆ ఫీల్డ్ నుంచే వచ్చారు. తప్పకుండా న్యాయం చేస్తారని నేను నమ్ముతున్నాను.

నేను ధైర్యంగా, ఘంటాపథంగా చెబుతున్నాను, పదేళ్ల కాంగ్రెస్ పాలనలో తెలంగాణ ఎకానమీని పెంచుకోవడం జరిగింది, దాంట్లో అనుమానం లేదు. తెలంగాణ రాష్ట్రం రావడంలో శ్రీమతి సోనియా గాంధీ గారు పవిత్రమైన రోల్ ప్లే చేశారు. ఆ విషయాన్ని స్వయానా ముఖ్యమంత్రిగారే ఇక్కడ పదే పదే చెప్పడం జరిగింది. ఆయన చమత్కారంగా మాట్లాడుతూ– సోనియా గాంధీ గారు తెలంగాణాని ఇచ్చిన మాట వాస్తవమే, మరి తెచ్చిందెవరని నన్ను అడిగారు. తెచ్చింది తెలంగాణ సమిష్టినాయకత్వం. అన్ని పార్టీల సమిష్టి కృషి వల్ల తెలంగాణ వచ్చింది. నాయకత్వం మీకు వచ్చింది. తెలంగాణాని ప్రజలు మీ చేతుల్లో పెట్టారు. ఈ తెలంగాణాని మీరు బంగారు తెలంగాణాగా తీర్చిదిద్దడానికి కృషి చేస్తారని మేము నమ్ముతున్నాం. ఈ బడ్జెటులో ఉన్న లొసుగులను సరిదిద్దుకుంటారనే విశ్వాసం రాజేందర్‌పై ఉంది. మా ఫైనల్ ఫీలింగ్స్‌ని వైండింగప్‌లో చెబుతాం, రెక్టిఫై చేసుకుంటారని ఆశిస్తూ, పెండింగు ప్రాజెక్టులు, బిసి లకు సంబంధించి గొప్పగా చర్యలు తీసుకోవాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ అరికెల నర్సారెడ్డి: అధ్యక్షా, మా టెర్మ్ మే ఫస్ట్‌తో ముగుస్తోంది. చివరి సెషన్‌లో ఈ బిల్లు మీద మాట్లాడడానికి అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. మాటెర్మ్‌ని అదృష్టంగా భావిస్తున్నాం, ఎందుకంటే నలుగురు ముఖ్యమంత్రులను చూశాం, ముగ్గురు ఆర్థిక మంత్రులను చూశాం, రెండు రాష్ట్రాలను చూశాం, ఇద్దరు ఛైర్మన్లను చూశాం. ఇది చాలా అరుదైన అవకాశం. రాష్ట్ర విభజన జరిగినప్పుడు మేము పదవిలో ఉండడమన్నది మా అదృష్టంగా భావిస్తున్నాం. ఈ సభలో మాట్లాడే అవకాశం కలగడం చాలా అదృష్టంగా భావిస్తున్నాం .

ఈ బిల్లుని మేము ఖచ్చితంగా ఆమోదిస్తున్నాం. అందులో ఎలాంటి సందేహం లేదు. ఒక ప్రతిపక్ష పార్టీగా లోపాలేమిటో ప్రభుత్వానికి చెప్పడం మా ధర్మంగా భావిస్తున్నాం. ప్రత్యేక రాష్ట్రమైన తర్వాత, చిన్న రాష్ట్రమైనప్పటికీ ఒక లక్షా పదిహేను వేల కోట్ల పైచిలుకు పెద్ద బడ్జెటుని పెట్టుకోవడం జరిగింది. వాస్తవానికి ప్రజల expectations చాలా ఎక్కువగా ఉన్నాయి. మన రాష్ట్రం మనకి వచ్చింది, మన ప్రభుత్వం ఏర్పడింది, ఇకమనకిమేలు జరుగుతుందనే expectations general గా ప్రజలకుంటాయి. మనం కూడా ప్రజలకి ఆవిధంగా చెప్పాం. అన్ని రాజకీయ పార్టీలు చెప్పాయి. రాష్ట్రవిభజన జరిగితే ఈ ప్రయోజనాలు చేకూరుతాయని చెప్పారు. ఉమ్మడి రాష్ట్రంలో మనం నష్టపోయిన మాట వాస్తవం. అదృష్టం కొద్దీ ఉద్యమంలో ఉన్న టిఆర్‌యస్ పార్టీ నేతృత్వంలో మొట్టమొదటి ప్రభుత్వం ఏర్పడడం కూడా మంచిదనే నేను భావిస్తున్నాను. ఈ ప్రభుత్వం కాకుండా వేరే ప్రభుత్వం వస్తే, ఆ ప్రభుత్వం ఉంటే అన్నీ

చేసేవాళ్లనే భావన ప్రజల్లో కలిగే అవకాశం ఉండేది. పోరాటం చేశామని చెప్పుకుంటున్న టిఆర్‌యస్ పార్టీ అధికారంలోకి రావడం మంచిదని నేను భావిస్తున్నాను.

మన రాష్ట్రానికి కొన్ని ముఖ్యమైన సమస్యలున్నాయి. ముఖ్యంగా ఇరిగేషన్‌కి సంబంధించి మన అదృష్టమో లేక దురదృష్టమో గానీ నీళ్లున్నప్పటికీ గ్రావిటీ ద్వారా వచ్చే అవకాశం పది జిల్లాలకి లేదు. అటు గోదావరి ఇటు కృష్ణా ఉన్నప్పటికీ, కాళ్ల క్రింద నీళ్లు పోతున్నాయి. బకెట్లో ముంత ముంచి ఏవిధంగానైతే నెత్తి మీద పోసుకుంటామో ఆవిధంగా లిఫ్ట్‌ల ద్వారా నీళ్లు తెచ్చుకోవలసిన పరిస్థితి మన రాష్ట్రానికి ఉంది. ప్రాణహిత – చేవెళ్ల ప్రాజెక్టు తెలంగాణ ప్రాణం. గోదావరి మన ప్రక్కనే పోతున్నప్పటికీ వాడుకునే అవకాశం ఎక్కువ లేకపోవడంతో మనం ప్రాణహితను సెలెక్ట్ చేసుకున్నాం. నీళ్లు నిజామాబాదు, మెదక్ ఈ రెండు జిల్లాలకు మాత్రమే అని మంత్రిగారు చెప్పారు. అది కరెక్టు కాదు. ఐదారు జిల్లాలు ముఖ్యంగా ఎడారిగా ఉన్న ఉత్తర తెలంగాణా ప్రాణహిత మీద ఆధారపడి ఉన్న పరిస్థితి ఉంది. ఈ ప్రాజెక్టు ద్వారా 16.50లక్షల ఎకరాలకు నీళ్లు పారాలి, దీని అంచనా వ్యయం రూ.43వేల కోట్లు, రాబోవు రోజుల్లో పెరగవచ్చు. ప్రాణహిత–చేవెళ్ల ప్రాజెక్టు క్రింద నిజామాబాదు జిల్లాలో 3.50లక్షల ఎకరాలుంది. నిజామాబాదు జిల్లాతో కలుపుకుని మొత్తం 16.50లక్షల ఎకరాలకు నీరు పారుతుందని భావించాం. కొత్త రాష్ట్రం వచ్చింది, ఈ ప్రాజెక్టుకి జాతీయ హోదాను ఇచ్చి మనల్ని ఆదుకుంటారు లేకపోతే రాష్ట్ర బడ్జెటు నుంచే ఎక్కువ నిధులు కేటాయించి ఈ ప్రాజెక్టు పూర్తయ్యేలా చేస్తారని మేము భావించాం. పోయిన సంవత్సరం బడ్జెటులో రూ.1800కోట్లు కేటాయించడం జరిగింది.

అప్పుడప్పుడే కొత్తగా ప్రభుత్వం వచ్చింది కాబట్టి ఎక్కువ మొత్తాలు కేటాయించడం సాధ్యం కాకపోవచ్చు, పూర్తి స్థాయి బడ్జెటును పెట్టినపుడు ఎక్కువ నిధులు కేటాయిస్తారని మేము ఆశించాం. కనీసం రూ.5వేల కోట్లు ఉంటే తప్ప ఈ సంవత్సరం పని చేయలేమని అధికారులు ప్రభుత్వానికి సిఫారసు చేయడం జరిగింది. అధికారులు సిఫారసు చేసినంత మాత్రాన ప్రభుత్వం చేయాలని లేదు. ఈ సంవత్సరం ప్రాణహిత–చేవెళ్ల ప్రాజెక్టుకి రూ.5వేల కోట్లు కేటాయిస్తారని ఆశించాం. కానీ అదెందుకు సాధ్యం కాలేదో తెలియదు. కేవలం రూ.1500కోట్లు మాత్రమే కేటాయించడం జరిగింది. బడ్జెట్‌పై నేను మాట్లాడినపుడు – ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టును నిర్లక్ష్యం చేసే ఆలోచన ప్రభుత్వానికి ఏమైనా ఉందా అని అడిగితే, లేదు లేదు, నిర్లక్ష్యం చేయం, దాంట్లో కొన్ని మార్పులు చేస్తున్నామని ఈ సభలోనే ఆర్థిక శాఖామాత్యులు చెప్పడం జరిగింది. ఆనాడు ముఖ్యమంత్రి గారు సభలో మాట్లాడుతూ – దీని మీద మాకు కొన్ని అనుమానాలున్నాయి, లెవెల్స్ సరిగా లేవు, మోడిఫై చేయాలనే ఆలోచన ఉందని ప్రకటన చేశారు. కాళేశ్వరం గురించి అటు ఆర్థిక మంత్రి గారు, ఇటు గౌరవ ముఖ్యమంత్రిగారు కూడా సభలో మాట్లాడారు. సంతోషం, కాళేశ్వరం నుంచి తీసుకొస్తామంటే మాకు అభ్యంతరం లేదు. కాళేశ్వరం నుంచి తీసుకొస్తే మనకి 120టియంసిలు వస్తాయి, ప్రాణహిత నుంచైతే తక్కువ వస్తాయని చెప్పారు. సంతోషం, కానీ ప్రాణహిత–చేవెళ్ల ప్రాజెక్టుకి సంబంధించి ఇప్పటి వరకు ప్లానింగ్ చేసి, ఛానల్ సిస్టం తీసుకొచ్చి, నిధులు ఖర్చులు చేసి చాలా ప్యాకేజీలు కూడా మొదలు పెట్టాం.

నాకు తెలిసినంత వరకు నిజామాబాదు జిల్లాలో మూడు ప్యాకేజీలు ప్రారంభమయ్యాయి. ప్రాణహిత నుంచి నీళ్లు తీసుకొచ్చినా, కాళేశ్వరం నుంచి నీళ్లు తీసుకొచ్చినా, దానికి ఈ మూడు ప్యాకేజీలకు సంబంధం లేదు. దీనికి లింక్ ఏమంటే, ఈ మూడు ప్యాకేజీలకు నీళ్లు రావాలంటే యస్‌ఆర్‌యస్‌పి నుంచి డ్రా చేసుకోవాలి. క్రింద కాకతీయ కెనాల్‌కి 32టియంసిలను ప్రాణహిత నుంచి వేయాలని చెప్పారు. నిజామాబాదు జిల్లాలో ఉన్న 20, 21, 22 ప్యాకేజీలకు నీళ్లు రావాలంటే 6, 7, 8 ప్యాకేజీలు కరీంనగర్ జిల్లాలో పూర్తి కావాలి. ఆ మూడు ప్యాకేజీలకు ప్రాణహిత నుంచి నీళ్లు తీసుకరావాలని మన ప్లానింగులో ఉంది. ఆ మూడు ప్యాకేజీలకు ప్రాణహిత నుంచి తీసుకొస్తారా లేక కాళేశ్వరం నుంచి నీళ్లు తీసుకొస్తారా క్లారిటీ ఇవ్వాలని కోరుతున్నాను. కాళేశ్వరానికి సంబంధించి అంచనాలు, ప్లానింగ్ చేయడానికి లేటు కావచ్చు. మొత్తం ప్రాణహిత–చేవెళ్ల ప్రాజెక్టుని డిస్టర్బ్ చేసే ఆలోచన కనబడుతోంది. మీ ఉద్దేశ్యం ఏమైనా కావచ్చు. మొత్తం కాకుండా ఈ మూడు ప్యాకేజీల మీద ఈ సంవత్సరం రూ.1500కోట్లు ఖర్చు చేసిన తర్వాత మిగతాది కాళేశ్వరం నుంచి ప్లానింగు చేసుకోమని మంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ రూ.1500కోట్లు 20,21, 22 ప్యాకేజీల మీద ఖర్చు చేస్తామని మంత్రిగారు రిప్లైలో చెబుతారని ఆశించాను.

అధ్యక్షా, టిఆర్‌యస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా తీసుకున్న మరొక అంశం ఏమంటే – తెలంగాణాలోని షుగర్ ఫ్యాక్టరీలు. ఆసియా ఖండంలోనే అతి పెద్ద షుగర్ ఫ్యాక్టరీ నిజాం షుగర్ ఫ్యాక్టరీ. దీని క్రింద బోధన్, జహీరాబాదు, మెట్‌పల్లిలో మూడు ఫ్యాక్టరీలున్నాయి. గత ప్రభుత్వంలో తప్పుడు అగ్రిమెంట్లు చేసుకున్నారు, ఆంధ్రా ప్రాంత పాలకులు తప్పుడు నిర్ణయాలు తీసుకున్నారు, మన

ప్రభుత్వం ఉంటే ఇలా జరిగేదా అని ప్రశ్నించారు ఆనాడు. ఆవిధంగా ప్రశ్నించిన పార్టీ అధికారంలోకి వచ్చింది కాబట్టి జరిగిన పొరపాటును సరిదిద్ది ఆ షుగర్ ఫ్యాక్టరీలను ప్రభుత్వమే టేకోవర్ చేయాలని రిక్వెస్ట్ చేస్తున్నాం .

అధ్యక్షా, సారంగపూర్‌లో నిజాం కోఆపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీ ఉంది. పదేళ్ల నుంచి మూత పడి ఉంది, దాన్ని ఓపెన్ చేస్తామన్నారు. దీని మీద ప్రభుత్వ ఆలోచన ఏమిటి? ఈ నాలుగు షుగర్ ఫ్యాక్టరీల ప్రస్తావన బడ్జెటులో ఎక్కడా తీసుకరాలేదు. వాటికి డబ్బు ఏమీ అవసరం లేదు. ఈ నాలుగు ఫ్యాక్టరీలను ఖచ్చితంగా ప్రభుత్వం టేకోవర్ చేసి నడిపిస్తుంది అని ఒక వాక్యంలో కనీసం గవర్నర్ ప్రసంగంలోనైనా చెప్పి ఉంటే ఈ ప్రభుత్వాన్ని అభినందించే వాళ్లం. కానీ ఆవిధంగా చేయలేకపోయారు, అది కూడా రెక్టిఫై చేయాలని కోరుతున్నాను.

అధ్యక్షా, తెలంగాణ యూనివర్శిటీని ఉద్యమంలో వాడుకున్నాం. సార్, ఉద్యమ సందర్భంగా మీరు నిజామాబాదు జిల్లాకి వచ్చినపుడు ఈ యూనివర్శిటీకి సంబంధించి ఇచ్చిన స్టేట్‌మెంట్స్ కూడా ఉన్నాయి. తెలంగాణ యూనివర్శిటీకి అన్యాయం జరిగింది, కడప యూనివర్శిటీకి రూ.100కోట్లు పెట్టారని చెప్పారు. తెలంగాణ ప్రాంతంలో ఏర్పాటు చేసిన కొత్త యూనివర్శిటీ ఇది, దీనికి అన్యాయం జరిగిందనే విధంగా మీరంతా ఆనాడు మాట్లాడారు. కొత్త రాష్ట్రం, కొత్త ప్రభుత్వం, కొత్త బడ్జెటు పెడుతున్నారు, ఖచ్చితంగా ఈ యూనివర్శిటీకి పోయిన బడ్జెటులో రూ.100కోట్లు కేటాయిస్తారని ఆశించాం. కానీ ఆ బడ్జెటులో సాధ్యం కాలేదు. ఈ విషయం గురించి మేము ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే – ఏదో పొరపాటు జరిగిపోయింది, తెలంగాణ యూనివర్శిటీకి వచ్చే బడ్జెటులో రూ.100కోట్లు పెట్టి తీరుతామని చెప్పారు. కానీ దురదృష్టమేమంటే ఈబడ్జెటులో దానికి కేవలం రూ.28కోట్లు మాత్రమే కేటాయించడం జరిగింది. ఈ మొత్తం కేవలం జీతాలు, నిర్వహణకే సరిపోతుంది. ఏ బిల్డింగ్ నిర్మాణానికి గానీ, మౌలిక సదుపాయాలకు గానీ ఒక్క రూపాయి కూడా ఖర్చు పెట్టడానికి వీలు కాదు. కాబట్టి దీని మీద ఆర్థిక మంత్రిగారు స్పందించి, ఈ తెలంగాణ యూనివర్శిటీకి రూ.100కోట్లు కేటాయించడానికి ప్రయత్నం చేస్తారని ఆశిస్తున్నాం.

అధ్యక్షా, ఈ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న మరొక స్కీము – హౌసింగ్ స్కీము. గతంలో ఈ స్కీముకి సంబంధించి కొన్ని అవకతవకలు జరిగి ఉండవచ్చు, ప్రభుత్వం అన్నాక జరుగుతాయి. దాన్ని అడ్డుపెట్టుకుని ఈస్కీమును పూర్తిగా మూసేయడానికి ప్రయత్నం చేయకూడదు. ఏ ప్రభుత్వమున్నది ఇక్కడ సంబంధం లేదు. 25సంవత్సరాల నుం! ఎంజాయ్‌మెంటు సర్టిఫికేటుంటే హౌసింగ్ స్కీమును వర్తింపజేస్తున్నాం. ఎంజాయ్‌మెంటు సర్టిఫికేటుకు సంబంధించిన పరిమితిని ఆరు వేల నుంచి లక్ష రూపాయలకు పెంచడం జరిగింది. ముఖ్యమంత్రిగారు దయతలచారు. డబుల్ బెడ్ రూము కట్టిస్తాం, లక్ష రూపాయలకు డబుల్ బెడ్ రూము కాదు, వంద గజాలు, నూట ఇరవై గజాలలో డబుల్ బెడ్ రూం ఇళ్లు కట్టాలంటే మూడు నుంచి మూడున్నర లక్షలు అవుతుందని చెప్పారు. సంతోషం, పేదలకు డబుల్ బెడ్ రూం ఇళ్లు కట్టిస్తే మంచిదే. దీనికి పోయిన సంవత్సరం బడ్జెటులో రూ.1000కోట్లు పెట్టారు, కానీ ఈ సంవత్సరం కేవలం రూ.300కోట్లకు పరిమితం చేశారు. అసలు ఉన్న స్కీమును నడిపిస్తారా లేక ఎత్తేస్తారా? క్లారిటీ లేదు. క్లారిటీ లేకపోవడంతో కొంచెం బాధ కలుగుతోంది. దాన్ని వెంటనే రెక్టిఫై చేస్తారని ఆశిస్తున్నాం.

యస్సీలకు మూడెకరాల భూమి కొనిస్తామన్నారు. పైలట్ ప్రాజెక్టు క్రింద ప్రతి నియోజకవర్గంలో ఒక గ్రామాన్ని ఎంపిక చేశారు. తెలంగాణ రాష్ట్రం వచ్చి కొత్త ప్రభుత్వం ఏర్పడి తొమ్మిది నెలలు అయిపోయింది.

1.20 మ. భూమిలేని ఎస్సీలను కేవలం 500 మంది లబ్ధిదారులను ఎన్నిక చేసినట్లుగా గవర్నరు గారి ప్రసంగంలో తెలియజేయడం జరిగింది. ఈ లెక్కన ఇంకా మీకు మిగిలున్నటువంటి నాలుగు సంవత్సరాల్లో రెండు, మూడు వేల ఎకరాల భూమిని ఎస్సీలకు పంచి చేతులు దులుపుకునే ఆలోచన ఈ ప్రభుత్వానికి ఏమైనా ఉన్నదా అని మీద్వారా ప్రభుత్వాన్ని అడుగుతున్నాను.

కేజీ నుండి పీజీ విద్యా విషయంలో పోయినసారి క్లారిటీ రాలేదు. కనీసం ప్రభుత్వం ఈసారైనా క్లారిటీ ఇస్తుందేమో అని అనుకున్నాను. కానీ, ఎక్కడా కుడా క్లారిటీ ఇచ్చిన సందర్భం కనబడలేదు. అలాగే ఇంజనీరింగ్ కాలేజీ విద్యార్థుల ఫీజుల విషయంలో కూడా గందరగోళం జరిగిన మాట వాస్తవం. దాని విషయంలో కూడా ప్రభుత్వం ఎలాంటి పాలసీ నిర్ణయం తీసుకుంటుందో తెలపాల్సిన అవసరం ఉంది.

అలాగే టిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటు చేయకముందు ఇంటికో ఉద్యోగం అని చెప్పడం జరిగింది. దానితో యువకులంతా ఉద్యోగాలు వస్తాయని ఆశపడి టిఆర్ఎస్ పార్టీని గెలిపించడం జరిగింది. కానీ, ప్రభుత్వం వచ్చి సంవత్సరం గడిచినప్పటికీ ఎవరికీ ఉద్యోగం వచ్చినట్లు కనిపించడం లేదు. డిఎస్సీ కూడా వేయడం లేదు. ఉద్యోగుల విషయంలో కూడా 43శాతం ఫిట్‌మెంట్ ఇచ్చామని చెప్పుకునే ప్రయత్నం చేసింది తప్ప, వాస్తవానికి కొత్త ఉద్యోగాలు ఎన్ని ఇస్తారు, ఎప్పుడిస్తారో చెప్పలేని పరిస్థితి. 43శాతం ఫిట్‌మెంట్

ఇవ్వడం గొప్పతనం కాదు. మనది మిగులు బడ్జెట్ ఉన్నది కాబట్టి ఇవ్వడం జరిగింది. మైనస్ బడ్జెట్ ఉన్నటువంటి ప్రక్క రాష్ట్రం వారు కూడా 43శాతం ఫిట్‌మెంట్ ఇవ్వడం జరిగింది. కానీ, ఉద్యోగస్తులకు ఇచ్చేటువంటి ఎరియర్స్‌ని బాండ్ల రూపంలో ఇస్తామంటున్నారు ఆ విషయాన్ని ఉద్యోగస్తులు తప్పుపడుతున్నారు. వాటి విషయంలో ఉద్యోగస్తులు నిరసన తెలుపుతున్నట్లుగా మేము భావిస్తున్నాము. ఇప్పటికైనా బాండ్లు ఇవ్వకుండా, అధ్యక్షా, మీరు కూడా ఆ ఉద్యోగస్తుల వర్గం నుండి వచ్చారు గనుక వారి సాధక, బాధకాలు మీకు తెలుసు. కాబట్టి వారి ఎరియర్స్‌ని వారి జిపిఎఫ్ ఖాతాలోనే జమ చేస్తారని ఆశిస్తూ, ఇంటికో ఉద్యోగం కల్పించే విధంగా ఈ రాష్ట్రప్రభుత్వ ప్రణాళిక ఉంటుందని ఆశిస్తూ నాకు మాట్లాడటానికి ఇచ్చినటువంటి అవకాశానికి ధన్యవాదాలు తెలియజేస్తూ ముగిస్తున్నాను.

మిస్టర్ ఛైర్మన్ : దయచేసి గౌరవ సభ్యులకు ఒక సూచన. జూబ్లీహాలులో వర్కింగ్ లంచ్ ఏర్పాటు చేయడం జరిగింది. కొందరు మాట్లాడుతున్ననూ, మరి కొంత మంది సభ్యులు మధ్య, మధ్యలో వెళ్లి భోజనం చేసి రావాల్సిందిగా కోరుతున్నాను. అలాగే ప్రెస్ మిత్రులు కూడా భోజనం చేసి రావాలని కోరుతున్నాను.

శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డి (ఉపాధ్యాయ నియోజకవర్గం – మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్ మరియు కరీంనగర్): అధ్యక్షా, గతంలో ఎన్నడూ లేనటువంటి రీతిగా దేశంలో 29వ రాష్ట్రంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది. కొత్త ప్రభుత్వం వచ్చిన తరువాత కొత్త ఒరవడిలో పరిపాలనా సాగాలనే సంకల్పంతోటి గత బడ్జెట్ vote on account budget అయినప్పటికీ కూడా ఒక వినూత్నమైన రీతిలో ప్రవేశపెట్టడం జరిగింది. ఇప్పుడు చూస్తే కూడా బాగా సమగ్రంగా ఆలోచించి ఏది ప్రాధాన్యత క్రమంలో ఉండాలనేది ఆలోచించి దానికి అనుగుణంగా కేటాయింపులు జరిగాయి. ప్రాధాన్యత క్రమంలో ఉండేటువంటి అంశాలకు కేటాయింపులు చేసినప్పటికీ కూడా కొంత సంతృప్తికరంగా లేదనే మాట పెద్దలు ఎల్‌ఓపి గారు కూడా తెలియజేయడం జరిగింది. దానికి మేము కూడా ఏకీభవిస్తున్నాము. మనకు ఎక్కువగా ఆశ ఉండడం సహజం. ఎందుకంటే కొత్త రాష్ట్రం వస్తే కొలువులు వస్తాయని, మన నీరు మనకు వస్తుందని, మనకు విద్యుత్తు మనకు వస్తుందనే మాట చెప్పాము. ఒక్క నిమిషం కూడా విద్యుత్తుకు అంతరాయం లేకుండా సామర్థ్యాన్ని పెంచుకోగలిగాము.

నీటిపారుదల రంగానికి వస్తే, మన ప్రాంతం మెట్ట ప్రాంతం. కృష్ణా, గోదావరి ఉభయ నదులున్నప్పటికీ కూడా ఆ నదుల నుండి గ్రావిటీ ద్వారా మన పంటలకు నీటిని పారించుకునే సదుపాయం లేకపోవడం వల్ల, 60 సంవత్సరాలు ఉమ్మడి రాష్ట్రంలో ఉండడం వల్ల మన నీటిని మనం వినియోగించుకోలేక పోయాము. దానికి సరైన ప్రణాళిక ఉండాలనే ఉద్దేశంతోటి కేవలం దీర్ఘకాల ప్రాజెక్టులే కాకుండా, తొందరగా రైతులను ఆదుకోవాలనే సంకల్పంతోటి కాకతీయ మిషన్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశాం.

దానికి నిధులు కేటాయించి, రైతులందరినీ చైతన్య పరుస్తుంటే గ్రామాల్లో రైతులు చాలా సంతోషం చెందుతున్నారు. ఒకవేళ కాకతీయ మిషన్ కార్యక్రమానికి నిధులు సరిపోకపోతున్నప్పటికీ స్వచ్ఛందంగా ఎవరైతే దాతలుంటారో, అందులో భాగంగానే విదేశాల్లో ఉండేటువంటి ప్రవాస తెలుగువారిని విరాళాల విషయంలో ఆహ్వానించడం జరిగింది. గౌరవ సభ్యులు శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి గారు వారి నియోజక వర్గంలోని చెరువును అభివృద్ధి పరచాలనే సంకల్పంతో వారు సభలోనే విరాళాలు ప్రకటించినటువంటి ఉదంతం. అంటే మేము చేస్తున్నటువంటి కార్యక్రమాలకు ముగ్ధులై గౌరవ సభ్యులు పొంగులేటి సుధాకర్ రెడ్డి గారే స్పందించారంటే ఇక ఇంతకంటే మించింది ఏముంటుంది.

ఆనాడు ఉన్నటువంటి రూ.200/– పింఛనును ఏకంగా ఐదు రేట్లు పెంచి రూ.1000/– చేసినటువంటి ఘనత ఈ ప్రభుత్వానిది. ఒకనెలకు రూ.3,500/–కోట్లు పింఛన్ల మీద ఖర్చు పెడుతున్నాము. అదేవిధంగా వికలాంగులకు, ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులకు ఫించనులు ఇస్తున్నటువంటి సందర్భం. గౌరవ ముఖ్యమంత్రి గారు నిజామాబాద్, మెదక్, కరీంనగర్ జిల్లాలు పర్యటిస్తున్న సందర్భంగా బీడీ కార్మికులు చాలా ఇబ్బందులు పడుతున్నారనే విషయాన్ని పరిశీలించి, వారిని ఆదుకోవాలనే ఉద్దేశ్యంతో వారికి రూ.1000/–ల పింఛను ఇవ్వాలని ఆలోచించే కార్యక్రమం చాలా ఉదారమైనటువంటి కార్యక్రమం. కేవలం మేము ప్రతిపక్షంలో ఉన్నాము కాబట్టి మాట్లాడాలనే ధోరణితోటి, ఏదో విమర్శించాలనే దృక్పథంలో ఆవిధంగా మాట్లాడచ్చు కానీ, వారి మనస్సులో మాత్రం విమర్శించాలని ఉండదు. నిరుద్యోగులందరికీ కూడా ఉద్యోగాలు కల్పించాలనే ఉద్దేశ్యంతో కేంద్ర ప్రభుత్వం సహకరించకపోయినప్పటికీ కూడా, కమల్‌నాథన్ కమిటీ రిపోర్టు రాకపోయినప్పటికీ కూడా, ఉద్యోగుల విభజన జరగకపోయినప్పటికీ కూడా నిరుద్యోగులందరికీ ఉపాధి అవకాశాలు కల్పించాలనే సంకల్పంతో ఆయా శాఖల్లో ఏరకమైనటువంటి ఉద్యోగాలు ఖాళీలున్నాయని ఒక నిర్ధారణ చేసి ఒక లక్షకుపైన ఉదోగాలను భర్తీ చేయాలని ఆలోచిస్తుంది ప్రభుత్వం. కాబట్టి, ఏ వర్గానికైనా సముచితంగా న్యాయం జరగాలనే ఉద్దేశ్యంతో ఎస్సీ/ఎస్టీల సబ్ ప్లాన్ నిధులు మళ్లించకుండా వారికే ఖర్చు పెట్టాలనే ఉద్దేశిస్తుంది ఈ ప్రభుత్వం.

మార్చి 25వ తారీఖు నుండి ఏప్రిల్ 25వ తారీఖు వరకు కొద్దిగా ఇబ్బంది ఉండవచ్చు ఈ నెల కాలం గట్టెక్కిందంటే ఒక్క నిమిషం కూడా విద్యుత్ అంతరాయం ఏర్పడకుండా చేసేటువంటి పూచీనాదీ అనేటువంటి మాట మాట్లాడినటువంటి ప్రజాస్వామ్యంలో ఏ ముఖ్యమంత్రైనా ఉన్నాడా అని అడుగుతున్నాను. అలా చెబుతూ, విద్యుత్తు రంగంలో కూడా విప్లవాత్మకమైన మార్పులు తీసుకువస్తున్నాము. అందరూ కూడా తెలంగాణ రాష్ట్రం వస్తే విద్యుత్తు, నీటి కష్టాలుంటాయనే మాట చెప్పారు. ఇటు నీటి ఇబ్బందులు లేకుండా కొత్త ప్రణాళికలు రూపకల్పన చేసి, విద్యుత్ విషయంలో కూడా నభూతో నభవిష్యత్ అనే రీతిగా కొత్తగా విద్యుత్ ప్రాజెక్టులకు రూపకల్పన చేయడం జరుగుతుంది. మణుగూరులో, తాటిచెర్ల, జైపూర్‌లో కానివ్వండి బొగ్గుతో విద్యుత్ తయారయ్యే ఉత్పాదక కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నాము. గత ప్రభుత్వాల మాదిరిగా ప్రైవేటు కంపెనీలకు అప్పజెప్పకుండా కేవలం ప్రభుత్వ రంగంలోనే విద్యుత్ ఉత్పత్తి జరగాలనే ఉద్దేశ్యంతో కార్యక్రమాలు రూపకల్పన చేస్తున్నాము. ఏదైనా పైన ఖర్చవుతుందంటే అది ప్రభుత్వ రంగ సంస్థలకే, కార్మికులకే చెందాలే తప్ప, ప్రైవేటు రంగ సంస్థలకు ఎట్టి పరిస్థితుల్లో చెందరాదనే సంకల్పంతో అటువంటి కార్యక్రమాలు తీసుకున్నాము.

ఉద్యోగుల సంరక్షణ కొరకు, ఉద్యోగులతో స్నేహపూర్వకంగా ఉండాలనే ఉద్దేశ్యంతో గతంలో ఎన్నడూ లేనటువంటి రీతిగా నభూతో, నభవిష్యతి అన్నట్లుగా ఫిట్‌మెంట్ 43శాతం ఇవ్వడం జరిగింది. గతంలో ఎన్నడూ లేనటువంటి రీతిగా 43శాతం ఫిట్‌మెంట్‌తో 63శాతం డిఏను మెర్జ్ చేస్తూ నూటా ఆరు శాతంగా గణనీయంగా పెంచినటువంటిది ఈ ప్రభుత్వం.

గతంలో సంక్షేమ వసతి గృహాల్లో ఎటువంటి భోజనం పెడుతున్నామనే ఆలోచన చేయలేదు. ఈరోజు గౌరవ ఆర్థిక మంత్రి వర్యులు వసతి గృహాల్లో చదివినటువంటి వ్యక్తి కాబట్టి దానిని పూర్తిగా ప్రక్షాళన చేయాలనే ఉద్దేశంతో సన్న బియ్యం పెట్టేటువంటి కార్యక్రమాన్ని తీసుకోవడం జరిగింది. ఈరోజు సంక్షేమ వసతి గృహాల్లోని పిల్లలను చూస్తే ఎంతో సంతోషంగా ఉంటున్నటువంటి విషయాన్ని గమనించాము. ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం తినలేకపోయినటువంటి విషయాన్ని గతంలో మనం గమనించడం జరిగింది. కానీ ఇప్పుడు సన్నం బియ్యాన్ని వండిపెట్టి పిల్లల మనసుల్లో ఆహ్లాదాన్ని తీసుకువచ్చే కార్యక్రమాన్ని చేపట్టాము.

ప్రభుత్వ పాఠశాలల్ని బలోపేతం చేయాలనే ఉద్దేశంతో, గతంలో ఎన్నో వినూత్నమైన కార్యక్రమాలు చేసి అనుభవం గడించినటువంటి విద్యాశాఖా మంత్రి కాబట్టి వారి నేతృత్వంలో కొత్త విద్యావ్యవస్థ రూపకల్పన జరుగబోతుంది. దానికి అనుగుణంగా ఉండేటువంటి బ్రోచర్ తయారవుతుంది. ఆ బ్రోచర్‌ను ఆధారంగా చేసుకొని ప్రతిపక్షాల వారు గాని, ఇతర మేధావులు గాని, ఉపాధ్యాయ సంఘాలు, విద్యార్థి సంఘాల నాయకులు గాని నేరుగా అందరూ సూచనలివ్వాలనే ఆలోచనలు చేస్తున్నాము. ఆ ఆలోచనకు అనుగుణంగా ఉండేటువంటి రీతిగా ప్రీప్రైమరీ ఎడ్యుకేషన్ చేస్తున్నాము. గతంలో ఎన్నడూ కూడా ప్రీప్రైమరీ ఎడ్యుకేషన్ ఉన్నటువంటి ఉదంతం లేదు. కానీ మన రాష్ట్రంలో వచ్చే విద్యా సంవత్సరం నుండి ప్రీప్రైమరీ తరగతులు కూడా, ప్రభుత్వ ఆధీనంలో కొనసాగేట్లుగా రూపకల్పన చేస్తున్నాము.

ఇంతమంచి బడ్జెట్ రూపకల్పన చేసినటువంటి గౌరవ ఆర్థిక మంత్రి వర్యులను అభినందిస్తూ మీరిచ్చిన అవకాశానికి ధన్యవాదాలు తెలియజేస్తూ ముగిస్తున్నాను.

శ్రీ కాటేపల్లి జనార్థన రెడ్డి (ఉపాధ్యాయుల నియోజకవర్గం – మహబూబ్‌నగర్, రంగారెడ్డి మరియు హైదరాబాద్): అధ్యక్షా, ద్రవ్య వినిమయ బిల్లు మీద మాట్లాడే అవకాశం కల్పించినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, ఇటు సంక్షేమాన్ని, అటు అభివృద్ధిని అద్దంపట్టే విధంగా, తెలంగాణ రాష్ట్ర సమగ్ర అభివృద్ధిని సూచించే విధంగా బడ్జెట్ రూపకల్పన చేసినటువంటి ఆర్థిక మంత్రి వర్యుల వారికి అభినందనలు తెలియజేస్తున్నాను. రాష్ట్రం బాగుపడాలంటే, ప్రతి బడుగూ, బలహీన వర్గాలు బాగుపడాలనే లక్ష్యంతో, ప్రతి కుటుంబం బాగుపడ్డప్పుడు మాత్రమే ప్రతి గ్రామం, ప్రతి గ్రామం బాగుపడ్డప్పుడు మాత్రమే ఈ రాష్ట్రం బాగుపడుతుందనే ఒకమంచి సంకల్పంతోటి ప్రతి కుటుంబం బాగుపడే విధంగా, బడుగూ, బలహీన వర్గాలకు, మైనారిటీలకు, వెనుకబడిన తరగతుల వారికి ఆత్మవిశ్వాసం కల్పించే విధంగా బడ్జెట్‌ను రూపొందించడం జరిగింది.

పిల్లలకి వయసు మళ్లిన వారు భారమని భావించకుండా మరియు బీడీ కార్మికులకు వెయ్యి రూపాయల పింఛను, వికలాంగులకు రూ.1500/-లు పింఛను చెల్లించే విధంగా ప్రతి వ్యక్తిలో ధైర్యాన్ని కల్పించే విధంగా ప్రభుత్వం సంక్షేమ కార్యక్రమాల్ని రూపొందించడం జరిగింది.

ఎస్సీ/ఎస్టీల వారు ఆడపిల్లలు భారమని భావించకుండా వారికి కళ్యాణ లక్ష్మీ, మైనారిటీ పిల్లలకు షాదీ ముబారక్ అనే కార్యక్రమాల ద్వారా రూ.51వేలు చెల్లించాలనే సంక్షేమ కార్యక్రమాన్ని రూపొందించడం జరిగింది.

మనది వ్యవసాయ ఆధారిత రాష్ట్రం గనుక వ్యవసాయానికి నీరు, విద్యుత్తు ముఖ్యం గనుక కాకతీయుల కాలం నాటి చెరువులను పునరుద్ధరించాలనే ఒక మంచి సంకల్పంతోటి మిషన్ కాకతీయ ద్వారా ప్రతి పల్లెల్లోని, గ్రామాల్లోని చెరువులు కళకలలాడే విధంగా ఇటు వ్యవసాయదారులకు మనోధైర్యాన్ని కల్పించే విధంగా సంక్షేమంతోపాటు అభివృద్ధిని కూడా కాంక్షించే విధంగా చేస్తున్నందుకు ప్రభుత్వానికి అభినందనలు తెలియజేస్తున్నాను.

నల్గొండ జిల్లాలో రక్షిత మంచినీరు లేకుండా చాలా కుటుంబాలు బాధపడుతున్న విషయాన్ని గమనిస్తున్నాము. నాలుగు సంవత్సరాల్లో ప్రతి ఇంటికి రక్షిత మంచి నీటిని అందించాలనే ఆలోచనతో వాటర్ గ్రిడ్ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. ఒకవేళ వచ్చే నాలుగు సంవత్సరాల్లో ప్రతి ఇంటికి రక్షిత మంచినీరు అందించకుంటే వచ్చే ఎన్నికల్లో ఓటు అడుగననే విషయాన్ని గౌరవ ముఖ్యమంత్రి గారు ధైర్యంగా తెలియజేయడం జరిగింది.

1.40 మ. అధ్యక్షా, వ్యవసాయంతో పాటు, పారిశ్రామికంగా అభివృద్ధి చెందినప్పుడు మాత్రమే మన రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని భావించి, సింగిల్ విండో పథకం ద్వారా 15 రోజులు, 30 రోజులలో పారిశ్రామికవేత్తలకు అన్ని రకాల అనుమతులు అందే విధంగా, ఒక మంచి సంకల్పంతో ఇటు సంక్షేమాన్ని, అటు అభివృద్ధిని కాంక్షించే విధంగా చర్యలు తీసుకుంటున్నందుకు అభినందనలు తెలియచేస్తున్నాను. అలాగే ఉద్యోగుల విషయంలో కూడా మా ప్రభుత్వం ఉద్యోగుల స్నేహపూర్వక ప్రభుత్వం అని ప్రకటించి, వారికి 43% మంచి ఫిట్‌మెంట్‌ని ఇవ్వడం ద్వారా ఉద్యోగులను, ఉపాధ్యాయులను సంతృప్తిపరిచినందుకు వారికి నా ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. ఈ విషయంలో ఉద్యోగవర్గాలలో కొన్ని సంశయాలున్నాయి. వాటిని మీ ద్వారా మంత్రిగారి దృష్టికి తీసుకురావలసిన అవసరం ఉంది. ఎందుకంటే వారి క్షేమాన్ని కోరే వ్యక్తిగా, ఏ తెలంగాణ ప్రజల ఆకాంక్షల మేరకు ఈ ప్రభుత్వం ఏర్పడ్డదో, ఆ ఉద్యోగులలో, ఉపాధ్యాయులలో ఉన్నటువంటి సంశయాలను వారి దృష్టికి తీసుకువచ్చే ప్రయత్నం చేస్తున్నాను. ముఖ్యంగా పోయిన సంవత్సరం నవంబర్‌లో హెల్త్‌కార్డ్స్‌ని అమలుచేసే విధంగా మనం జిఓ విడుదల చేయడం జరిగింది. కాని ఆ జిఓ పూర్తి స్థాయిలో అమలు కావడం లేదు. అందుకని ఉద్యోగులు, ఉపాధ్యాయులలో కొంత అభద్రత ఏర్పడిందనేది వాస్తవం.

ఎలాంటి మినహాయింపు లేకుండా, ఎలాంటి పరిమితి లేకుండా, ఎంత ఖర్చయినా ప్రభుత్వం భరించే విధంగా, ఒక మంచి కార్యక్రమం రూపొందించడం జరిగింది. కాని కార్పొరేట్ హాస్పిటల్స్‌తో పరస్పర ఒడంబడికి ఇంకా కుదరకపోవడం వల్ల, చాలా హాస్పిటల్స్‌లో ఈ రోజు హెల్త్‌కార్డ్స్‌ని పూర్తిస్థాయిలో అమలు చేయకపోవడం వల్ల, ఉద్యోగుల్లో కొంత ఇబ్బందికర పరిస్థితి ఏర్పడింది. కనీసం ఏప్రిల్ నెల నుండి అయినా పూర్తి స్థాయిలో ఈ హెల్త్‌కార్డ్స్‌ని అమలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని, ఉద్యోగులు, ఉపాధ్యాయుల యొక్క మనోభావాలు మీద్వారా తెలియచేస్తున్నా. అలాగే పిఆర్‌సి బకాయిలను బాండ్ల రూపంలో చెల్లిస్తారని ఈ మధ్య కొన్ని వార్తాపత్రికలలో వార్తలు వచ్చాయి. అందుకు ఉద్యోగులు కొంత ఆందోళన చెందుతున్నారు. పది సంవత్సరాల తరువాత వాటిని చెల్లించడం జరుగుతుందని కొన్ని పత్రికలలో వార్తలు రావడంతో ఉద్యోగులలో అభద్రతా భావం ఏర్పడింది. అందుకని ఏ విధంగానైతే ఫిట్‌మెంట్‌ను ఇస్తామని మనం ప్రకటన చేసినామో, ఏరియర్స్‌ని వారి జిపిఎఫ్ ఖాతాలో జమ చేస్తామన్నామో, అదే విధంగా చర్యలు చేపట్టాలని కోరుతున్నాను అధ్యక్షా. అదే విధంగా హెచ్‌ఆర్‌ఏ విషయంలో కూడా ఏ పట్టణ పరిధిలోనైనా ఎనిమిది కిలోమీటర్ల లోపు వారికి ఆ హెచ్‌ఆర్‌ఏ రావలసి ఉంటుంది. ఇందులో ఒక చిన్న విషయం ఉంది. మామూలు పట్టణానికి ఎనిమిది కిలోమీటర్లు , అలాగే ఏ1 సిటీ అయిన హైదరాబాద్‌లో కూడా అదే ఎనిమిది కిలోమీటర్ల పరిమితి పెట్టారు. ఈ రోజు చూస్తే హైదరాబాద్ సిటీ చాలా విస్తరించి ఉంది. మిగతా పట్టణాల మాదిరిగా కాకుండా, హైదరాబాద్ పట్టణం యొక్క పరిధిని ఒక ఇరవై కిలోమీటర్లకి పెంచినట్లయితే అప్పుడు దూర ప్రాంతాలలో నివసించే ఉద్యోగులకు న్యాయం జరుగుతుందని మీ ద్వారా తెలియచేస్తున్నాను. అలాగే డిఏ విషయంలో కూడా వారికి కొన్ని సంశయాలున్నాయి. ఈ నాడు దాదాపు మొత్తం డిఏ మెర్జ్ అయి, కొత్త పే స్కేళ్లు వారు తీసుకున్నారు. ఇప్పుడున్న డిఏ మొత్తం మెర్జ్ అయింది కనుక, కేంద్ర ప్రభుత్వం ఇచ్చే డిఏలో 0.53 అనేది మనం చెల్లించడం సబబే. కాని భవిష్యత్తులో కూడా ఇదే విధానం కొనసాగుతుందా అని ఉద్యోగుల్లో సంశయం ఏర్పడింది. కేంద్ర ప్రభుత్వం యొక్క కొత్త పే స్కేళ్లు వచ్చిన తరువాత, మన యొక్క డిఏ పర్సెంటేజ్ కూడా పెరుగుతుందనే భావన ఈ రోజు ఉద్యోగులు, ఉపాధ్యాయులలో ఉన్నటువంటి సంశయాన్ని తొలగించేటటువంటి విధంగా ఆర్థికమంత్రిగారు నివృత్తి చేయాలని, ఆ విధంగా ఇటు ఉద్యోగుల స్నేహపూర్వక ప్రభుత్వంగా, అటు సంక్షేమాన్ని, అభివృద్ధిని సమభాగంగా చూసే విధంగా ఒక మంచి బడ్జెటును, రూపొందించినందుకు ఆర్థికమంత్రిగారికి అభినందనలు తెలుపుతూ, ఈ అవకాశమిచ్చిన మీకు కృతజ్ఞతలు తెలియచేస్తూ, సెలవు తీసుకుంటున్నాను.

డా.కె. నాగేశ్వర్ (పట్టభద్రుల నియోజకవర్గం – మహబూబ్‌నగర్, రంగారెడ్డి మరియు హైదరాబాద్): అధ్యక్షా, ముందుగా శాసన మండలిలో చివరి ఉపన్యాసం ఇచ్చే అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు. నేను గత ఎనిమిది సంవత్సరాలలో దాదాపు ప్రతి అప్రాప్రియేషన్ బిల్ పైన మాట్లాడాను. ఈ రోజు కూడా ఆ బిల్ పైన మాట్లాడాలంటే ఇక్కడున్న కాగ్ రిపోర్టులో అసలు మనకు రాష్ట్రాలకు ఇచ్చే వనరులు ఎలా నిర్వహిస్తున్నారు, బడ్జెటింగ్ అనేది ఎలా జరుగుతుంది అనేటటువంటి అంశాల మీద ఒక రిపోర్టు ప్రతి ఏటా ఇస్తున్నారు. నాకు ఆశ్చర్యం కలిగించేది ఏమిటంటే ఈ కాగ్ రిపోర్టు ఎందుకు చివరి రోజు ఇస్తారు, అది కూడా చివరి గంటలో ఇస్తారు. అంటే బహశా దీనిని ఎవరూ చదవొద్దు. వాస్తవానికి ఈ ప్రభుత్వానికి ఆ సంప్రదాయం అనుసరించవలసిన అవసరం లేదు. ఎందుకంటే ఇది ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌ది. కాంగ్రెసు ప్రభుత్వంలో జరిగిన దాని గురించి ఇచ్చిన రిపోర్టు ఇది. అయినా కూడా అదే సాంప్రదాయాన్ని కొనసాగిస్తూ, పాపం ప్రతిపక్షానికి ఎందుకు ఇబ్బంది అనుకున్నారో, లాస్ట్ డే ఇచ్చారు.

కాని నా రిక్వెస్ట్ ఏమిటంటే ఈ రిపోర్టుని వారంగాని, లేదా రెండు,మూడు రోజులు ముందుగా గాని ఇచ్చి ఉంటే, ఈ బడ్జెట్ పైన విశ్లేషించడానికి అవకాశముంటుంది. మేజర్ సమస్య ఏమిటంటే బడ్జెట్‌లో, చివరి క్వార్టర్‌లోనే ఫండ్స్‌ని ఎక్కువగా ఖర్చు చేయడం ఈ రిపోర్టులో కనబడుతుంది. అది కూడా చివరి నెలలోనే ఎక్కువగా ఖర్చు చేస్తున్నారు. అంటే very bad style of public expenditure management. దీనివల్ల ప్రయోజనం ఉండదు. ఉదాహరణకు నేను అటవీ శాఖ స్టాండింగ్ కమిటీలో ఉండేవాణ్ణి. అటవీ శాఖకి వర్షాకాలం వచ్చేముందు వారికేమన్నా నిధులు ఇస్తే, వారు మొక్కలు నాటే కార్యక్రమం చేపడతారు. అంటే జూన్‌లో రుతుపవనాలు వస్తాయి. ఏప్రిల్, మే లో వారికి నిధులు ఇస్తే, వారు మొక్కలు వేస్తారు. ప్లాంటేషన్ పెరుగుతుంది. కాని వారికి డిసెంబర్‌లో డబ్బులు ఇస్తారు. అప్పుడు వర్షాలుండవు. ఎండలొచ్చే టైము. అందువల్ల ఇలాంటి అనేక సమస్యలు బడ్జెట్‌లో ఉన్నాయి అధ్యక్షా. అందుకే ప్రపంచవ్యాప్తంగా బడ్జెటింగ్‌లో కొత్త దృక్పథం ఏమిటంటే ఔట్‌లేస్ కాదు, ఔట్‌కమ్స్ ముఖ్యము. ఎన్ని కేటాయింపులు చేసామన్నది కాదు, ఏం ఫలితం అనుభవించాం అన్నది ముఖ్యం. పెద్ద సమస్య ఏమిటంటే అవినీతి ఒక్కటే కాదు. పబ్లిక్ ఎక్స్‌పెండిచర్‌లో కొలొసల్ వేస్టేజ్ ఉండరాదు. అసలు జవాబుదారీతనమే ఉండటం లేదు. నేను శాసన మండలి నియోజక వర్గం నిధుల కింద కోటి రూపాయలకు పైగా, నా మూడు జిల్లాల పరిధిలో ఉన్న బస్టాండ్‌లలో వాటర్ ప్లాంట్స్ ఏర్పాటుచేయడానికి కేటాయించాను. దురదృష్టం ఏమిటంటే సగం వాటర్ ప్లాంట్స్ పని చేయడం లేదు. కేటాయించి ఒక సంవత్సరం కూడా కాలేదు. నేను బస్టాండుల్లో వాటిని పెట్టించడానికి పెద్ద పోరాటం చేయవలసి వచ్చింది. నిరాహార దీక్ష చేయవలసి వచ్చింది. అప్పుడు హరీష్‌రావు గారొచ్చి, నాకు మద్దతు ప్రకటించారు. అందులో సగం కూడా ఇప్పుడు నడవడం లేదు. అంటే మనం ఎంత ప్రజల సొమ్ము వృథా చేస్తున్నాం?

అందువల్ల ఆర్థికమంత్రిగారికి నా రిక్వెస్టు ఏమిటంటే మీరొక Budget Research & Financial Management Centre ను లేదా ఇన్స్టిట్యూట్‌ను తెలంగాణలో ఓపెన్ చెయ్యండి. ఒక ప్రోగ్రెసివ్ స్టేట్‌గా దేశంలో పేరొస్తుంది. దీనికేమీ ఎక్కువ ఖర్చు కాదు. కాని ప్రభుత్వం పెడుతున్న ప్రతి పైసా వ్యయం పైన కొంత రీసెర్చి చేసి, దీని ఫలితాలు ఏంటి, అనేది తెలుస్తుంది. కాగ్ రిపోర్టు రాష్ట్రాల పనితీరుని విశ్లేషణ చేస్తుంది. దానిని పబ్లిక్ అకౌంట్స్ కమిటీ సమీక్షిస్తుంది. తరువాత సభకు పెడుతున్నారు. తరువాత ఏం జరుగుతుందో ఎవరికి తెలియదు. కాని ఖర్చు చేసిన తరువాతనే కాకుండా, ముందునుంచే కొంత పరిశీలన జరపడానికి కొంత అవకాశమిస్తే అది సమర్థవంతంగా ఉంటుంది. అందువల్ల తెలంగాణలో కూడా ఒక Centre for Policy Researchను, ఒక Budget Financial & Research Management Institute ను పెట్టి, effective public expenditure management కోసం చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. ఉదాహరణకు మీరు వాటర్ గ్రిడ్ పథకం ప్రారంభించారు . అందరూ అభినందించారు. విద్యుత్తు ఉత్పత్తికి భారీ ఎత్తున ప్రణాళికలు వేసారు. కాని వీటి అన్నిట్లో కూడా మీరు గమనిస్తే debt finance కనిపిస్తుంది.

విద్యుత్ రంగం విషయానికి వచ్చినట్లయితే ఆర్ఇసి వారు రూ.24,000కోట్లు ఇస్తామంటున్నారు. వాటర్‌గ్రిడ్ పథకానికి కూడా ఇస్తామంటున్నారు. మరి ఈ debt finance పదివేల కోట్లు, ఇరవై వేల కోట్లు, ముప్పై వేల కోట్లు అప్పులు తీసుకువస్తుంటే, దీని భారం ఎవరిమీద పడుతుంది? ప్రజల మీద పడితే నీళ్ల ఖరీదు పెరిగి, మీరు ప్రతి ఇంటికి నీరు అందిస్తున్నదానికంటే ఎక్కువ అపవాదు వస్తుంది. నీళ్లిచ్చినందుకు కలిగే సంతోషం కన్నా, వారికి ఎక్కువ కోపం తెప్పించిన వారవుతారు. అది మీకే నష్టం. అలా కాకుండా ఈ భారం ప్రభుత్వమే మోస్తుందా? అప్పుడు ఈ debt servicing burden రెండేళ్ల తరువాత, మూడేళ్ల తరువాత, ఐదేళ్ల తరువాత ఏ రకంగా ఈ రాష్ట్ర ఎకానమీ పైన ప్రభావం చూపుతుంది? ఎందుకంటే ఈ వాటర్ గ్రిడ్ మరియు విద్యుత్తుకే మీరు నలభై, యాభై వేల కోట్లు అప్పు చేస్తున్నారు. మరి ఈ debt servicing burden ఎవరు

చెల్లించాలి? cost of public services అన్నా పెరగాలి. లేదా budgetary allocation అయినా కావాలి. మరి budgetary allocations ఈ విధంగా ఉంటే, భవిష్యత్తు ఎలా ఉంటుంది? దీనికి long term fiscal planning ప్రభుత్వానికి ఉంటే దయచేసి చెప్పమని కోరుతున్నాను. అలాగే Sector-wise allocations తీసుకోండి అధ్యక్షా. Economic Survey లో చెప్పారు. వ్యవసాయ రంగంలో నెగెటివ్ గ్రోత్ రేటు 10% ఉంది. ఫలితంగా తెలంగాణలో వృద్ధిరేటు 5.3% ఉంది. అదే ఆంధ్రప్రదేశ్‌లో 7.2% ఉంది. దీనికి కారణం వ్యవసాయ రంగానికి తగు ప్రాధాన్యం కల్పించకపోవడం. అందుకని మనం బడ్జెట్‌లో వ్యవసాయానికి కేటాయింపులు పెంచవలసిన అవసరం ఉన్నది. కాని as a percentage of total budgeted expenditure చూడండి. గతంతో పోలిస్తే తగ్గింది. అంతకుముందు 8% కి పైన ఉంటే, ఇప్పుడు 7% ఉంది. అంటే మీరు Economic Survey లోనేమో, Agriculture crisis లో ఉందని చెప్పి, బడ్జెటుకి వచ్చేసరికి కేటాయింపులు తగ్గిస్తే, మీ fiscal management ని ఎలా అర్థం చేసుకోవాలి? అదేకాదు. గ్రామీణాభివృద్ధి కీలకమైనదని అందరూ ఒప్పుకుంటారు. కాని గ్రామీణాభివృద్ధి రంగానికి గత బడ్జెట్‌తో పోలిస్తే, తగ్గింది. అలాగే విద్యుత్ రంగంలో కూడా Plan Outlay as a percentage of total Plan outlay తగ్గింది. అలాగే గృహ నిర్మాణం మరియు విద్యా రంగాలకు కూడా తగ్గించారు. ఇక్కడ ఇద్దరు ఉపాధ్యాయ శాసన మండలి సభ్యులున్నారు. వారికి కూడా దీని వల్ల ఆవేదన కలిగింది.

ఒక వైపు మనం కెజి టు పిజి ఉచిత విద్య అంటున్నాము. మరొకవైపు టోటల్ ఎక్స్‌పెండిచర్ చూస్తే తగ్గింది. పెరిగిందంటే ఇరిగేషన్ మరియు సంక్షేమ రంగాలలో. మంచి పరిణామమే. దానికి ఆహ్వానం. కాకతీయ మిషనుంది. సంక్షేమం మీ ప్రధాన ఎజెండాగా ఉంది. సంతోషం. మరి ఎందుకు తగ్గుతున్నాయి? ఇవి తగ్గడానికి ఏదన్నా ఒక రీజన్ ఉండాలి. పెరగడానికి ఒక రీజనుండాలి. అంటే there should be some logic. ఆ లాజిక్ ఏమిటన్నది బడ్జెట్‌లో ఎక్కడా రాలేదు. అందువల్ల దీనికి కారణం ఏమిటి అన్నది చెప్పలేదు.

దేశవ్యాప్తంగా బడ్జెటింగ్ అనేది ఒక ఇంక్రిమెంటల్ ఎక్సర్‌సైజ్‌గా మారింది. అంటే గత సంవత్సరం ఎంత కేటాయించారు, ఈ సంవత్సరం ఎంత ఎక్కువ కేటాయించారు. గత సంవత్సరం వెయ్యికోట్లు, ఈ సంవత్సరం పదకొండు వందల కోట్లు. అట్లా ఇచ్చుకుంటూ పోతారు. ఇలాంటి బడ్జెటింగ్ వల్ల తెలంగాణ రాష్ట్రం డెవలప్ కాదు అధ్యక్షా. పెద్దలు ఆర్థిక మంత్రిగారు ఆసక్తి ఉన్న మనిషి, ఒక progressive background నుంచి వచ్చిన మంత్రిగా వారికి నా విన్నపం ఏమిటంటే you re-think about re-inventing Telangana. ఈ బడ్జెటు అయిపోయింది. మనం అప్రాప్రియేషన్ బిల్ పాస్ చేస్తాం. ఏం అభ్యంతరం లేదు. కాని ఇప్పటినుంచైనా let us re-invent budget. అంటే అతి తక్కువ ఖర్చుతో ఎంతగా మనం ప్రయోజనాలు సాధిస్తామనేది ఆలోచించాలి. కొన్నిటికి డబ్బు ఖర్చు కూడా ఉండదు. ఉదాహరణకు మా ఉపాధ్యాయుల ఉమ్మడి సర్వీసు రూల్స్ సవరణ విషయం. దీనికేం పైసా ఖర్చు లేదు. KCR గారు గతంలో అన్నారు దీనికేమున్నదండి, అయిపోతుందన్నారు. మరి ఇప్పటివరకు ఉమ్మడి టీచర్ల సమస్యలు, ఎయిడెడ్ టీచర్ల సమస్యలు కాలేదు. అలాగే పండిట్‌లు, ఫిజికల్ డైరెక్టర్లు వాళ్ల సమస్యలు అలాగే ఉన్నాయి. కొన్నిటికి ఆర్థిక భారం పడుతుంది, కొన్నిటికి ఉండదు. అలాగే గిరిజనుల హక్కుల చట్టం ఉంది. అటవీ హక్కుల చట్టం చాలా చోట్ల అమలవుతోంది. దీనికి ఐదు పైసలు ఖర్చు లేదు. 20, 30 ఏళ్లుగా పొలం వాళ్లే దున్నుకుంటున్నారు. దున్నుకుంటున్న భూమి నీదే అని సర్టిఫికెటు ఇస్తే సరిపోతుంది. వారికి ఆ సర్టిఫికెటు ఇవ్వడం లేదు కాని, అటవీ అధికారులకు మటుకు ఆయుధాలు ఇచ్చాము. వారికి ఆయుధాలిచ్చి, ఎవరిపైకి పంపిస్తున్నాము? గిరిజనుల పైకి ఆయుధాలిచ్చి పంపుతున్నామా? Tribal Sub-Plan కూడా చూడండి అధ్యక్షా. ఇందులో కేటాయింపులు చూస్తే, గతంలో ఏ రకంగా అయితే డైవర్ట్ అయినాయో, ఇప్పుడు కూడా అదే నిధుల మళ్లింపు మనకు కనబడుతుంది. ఇది కావాలని, ఉద్దేశపూర్వకంగా చేసారని నేను విమర్శించడం లేదు. కాని బడ్జెట్ అనేది ఒక కీలకమైన అంశంగా భావించి, దానిని పరిశీలించమని కోరుతున్నాను. బడ్జెట్‌ని ఒక కొత్త దృక్పథంతో ఆలోచించమని, ఆ ప్రయత్నం ఈ అప్రాప్రియేషన్ బిల్లు పాసయిన మరుక్షణం నుంచి మొదలైతే, నేను ఈ హౌస్‌లో ఉండనుగాని, వచ్చే బడ్జెట్‌ని కొత్త దృక్పథంతో తయారుచేసి, తెలంగాణని re-invent చెయ్యాలని కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పొంగులేటి సుధాకర రెడ్డి : అధ్యక్షా, ఈ అప్రాప్రియేషన్ బిల్లు మీద మాట్లాడే అవకాశం కల్పించినందుకు మొట్టమొదట నా ధన్యవాదాలు తెలియచేసుకుంటున్నాను. గౌరవ నాగేశ్వరరావు గారు చెప్పినట్లు బడ్జెట్‌ని నిర్వహించడానికి ఒక వ్యవస్థ అనేది అవసరం. ఒక దిక్సూచి అవసరం. Authority of State of Telangana అనే ఒక ప్రపోజల్ ఉంది. బహుశా అదన్నా ప్రకటించి ఉంటే బాగుండేది. దీనిలో వ్యవసాయ రంగం చూసినట్లయితే, వ్యవసాయానికి ఒక ప్రత్యేకంగా వ్యవసాయ బడ్జెటు పెడతారని ఆశించాం. ఎందుకంటే దరిదాపు 770 మంది రైతులు ఆత్మహత్యలు

చేసుకున్న సంఘటనలు జరిగాయి. ఈ రెండు సభల్లో రైతాంగానికి భరోసా ఇవ్వడంలో ఘోరంగా మనం వైఫల్యం చెందినాము. రూ.4,250 వేల కోట్ల ఋణ మాఫీలో, కేవలం వడ్డీ మాఫీ మాత్రమే జరిగింది మొదటి దశలో. ఇంకా అనేక ఇబ్బందులున్నాయి. వ్యవసాయ రంగం కుదేలయిన సరిస్థితి. ప్రభుత్వం అనేక చర్యలు తీసుకోవలసి ఉంది. నాలుగు వందల మండలాల్లో కరువు విలయతాండవం చేస్తున్నది. ఇంతవరకు అసలు కరువు మండలాల ప్రకటన కూడా జరగలేదు. అలా చేసి ఉంటే కేంద్ర సహాయం అందేది. అది కూడా లేదు. కాబట్టి ఇది వ్యవసాయ రంగం ఎదుర్కొంటున్న ఇబ్బంది. మిషన్ కాకతీయని నేను సమర్థిస్తున్నాను. మా ఊరి చెరువు పునరుద్ధరణకి నేను ఒక నెల నా MLC శాలరీ కూడా ఇవ్వడం జరిగింది. అదేదో నేను గొప్పగా చేసానని కాదు. నా ధర్మంగా, తెలంగాణ అభివృద్ధి కొరకు, శ్రీమతి సోనియా గాంధీ గారి నాయకత్వంలో తెలంగాణ ఇచ్చిన పార్టీ సభ్యుడిగా, నా ధర్మంగా భావించి ఇచ్చాను. కాని నేను మీ ద్వారా కోరుకునేది చెరువు సంరక్షణ సమితులు, ప్రతి గ్రామంలో తప్పనిసరిగా ఏర్పాటు చేసేటట్లు, ఆ రకంగా ఆలోచించవలసిన అవసరం ఉంది.

అలాగే అమరవీరుల విషయంలో కేవలం 481 మందికే మీరు సహాయం చేసినటువంటి పరిస్థితి ఉంది. 1200 మంది చనిపోయినట్లు అఫీషియల్‌గా వారు చెప్పారు. చాలా మందికి జరగలేదు. వాళ్లంతా సహాయం కొరకు ఎదురుచూస్తున్నారు. నిరుద్యోగుల విషయంలో కూడా అదే పరిస్థితి. నేను విమర్శలకు పోవడం లేదు. హైదరాబాదు నియోజక వర్గంలో, అధికార పార్టీ అభ్యర్థి ఓటమి పాలయిన నేపథ్యంలో, బ్యాలెట్ పేపర్ వెనక నిరుద్యోగులు ఏం రాసారో ఒకసారి ఆలోచించండి. నేను పత్రికల్లో వచ్చిన విషయమే చెబుతున్నాను. ఇది కొద్దిగా ఆత్మ పరిశీలన చేసుకోవడానికి అవకాశం. ఇది ఒక రకంగా గవర్నమెంటుకి మంచి జరిగిందేమో ననుకుంటున్నాను. గెలిచి ఉంటే మాకు మంచి ఆయుధాలు దొరికి ఉండేవి. ఇప్పటికన్నా మేల్కొని, నిరుద్యోగులు రోడ్డుమీదకు రాకుండా చూసుకోండి. మీరు నిరుద్యోగ భృతి ఇస్తామన్నారు. ఇవ్వలేదు. లక్షపైన ఉద్యోగాలన్నారు. ఇంకా నోటిఫికేషన్ రాలేదు. వారిలో చాలా అసంతృప్తి ఉందని ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను. అదే విధంగా కేజీ టు పిజి విషయం గురించి చెప్పనే లేదు. "FAST" పథకంలో ఇబ్బందులున్నాయి. సంక్షేమ వ్యవహారానికి వస్తే, మా గౌరవ LOP గారు చెప్పినట్లు బిసి సబ్‌ప్లాన్ గురించి ప్రస్తావనే లేదు.

అలాగే ఎస్‌సీ/ఎస్టీ సబ్-ప్లాన్. గౌరవ ఉపముఖ్యమంత్రి గారు ఇప్పుడు ఇక్కడ లేరు. ఆ సభలో చెప్పారు. చట్టాన్ని మేము తీసుకువస్తే, దాన్ని ఇంకా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్వయించుకోలేదు. ఇక్కడ మా పార్టీ తరఫున ప్రివిలేజ్ మోషన్ కూడా ఇవ్వడం జరిగింది. అది వాస్తవమా, కాదా అని గౌరవ మంత్రివర్యులు తెలియచేయాలి. ఎందుకంటే మీరు ఎస్‌సీ/ఎస్టీ సబ్-ప్లాన్‌లో కేవలం 16% మాత్రమే కేటాయించి, పదమూడు శాతం మాత్రమే ఖర్చు పెట్టారు. అందువల్లనే ప్రతిపాదనలకు, , ఈ బడ్జెట్ కేటాయింపులకు మధ్య తేడా ఉంది. ఆ విధమైన అసమానతలు లేకుండా చూడాలి. జమ, ఖర్చులు అనేది ఒక చిన్న ఇంట్లోనైనా తయారు చేసుకుంటారు. కేంద్ర ప్రభుత్వం అడిగే యుటిలైజేషన్ సర్టిఫికెట్లు ఇవ్వక, వేలాది కోట్ల రూపాయల సహాయం పోగొట్టుకున్నాము. పద్నాలుగు వేల రూపాయలు కేటాయిస్తే, 17% నిధులే వచ్చినట్లు మా దగ్గర లెక్కలున్నాయి అధ్యక్షా. కేంద్ర ప్రభుత్వం అనేక కోతలు చేసింది. మరి దాన్ని ఎట్లా బ్యాలెన్స్ చేసుకుంటారు? ఇప్పుడే నాగేశ్వర రావు గారు చెప్పారు. అప్పులు బ్రహ్మాండంగా చేస్తున్నారు. మంచిది. మరి ఆ భారం ఎవరి మీద? చివరికి విద్యుత్తు చార్జీలు కూడా పెరిగే కార్యక్రమం ఉంది. ఈ హౌస్‌లో, అప్రాప్రియేషన్ బిల్లు ఆమోదం పొందే సందర్భంలో పన్నుపోటు ఉండదు అని ఖచ్చితమైన హామీ ఇస్తే నిజంగా మీది ప్రోగ్రెసివ్ బడ్జెట్ అని ఒప్పుకుంటాను.

2.00 ప.

ఇంకోటి ఆరోగ్య రంగం. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు నిధులు అరకొరగా విడుదలచేస్తున్నారు. అవి సరిపోవు. ఆసుపత్రులలో త్రాగునీటి సౌకర్యంకానీ, పరిశుభ్రత కానీ లేవు. వాటర్‌గ్రిడ్ మంచి కార్యక్రమమే. అయితే వాటర్‌గ్రిడ్ గురించి మేము ప్రతిపక్ష సభ్యులుగా చెప్పడంలేదు. కానీ దానిలోని లొసుగులు అర్థం చేసుకుని enactment చేసేటప్పుడు ఇబ్బందులు జరగకూడదనే ఉద్దేశంతోనే మేం చేశాం తప్పితే మామీద ఆ విధమైన అభాండాలు వేయడం తప్పు. తప్పనిసరిగా విశ్వాసంలోకి వస్తాం. బరాబర్‌గా కార్యక్రమం కలిసి చేద్దామని ఉద్దేశం తప్పితే ఇంకేమీ లేదు. వాటర్‌గ్రిడ్ దూరముంది. మేం పరిగెత్తించి పాలు తాపిస్తామంటున్నారు. ఇప్పుడు నీళ్ళివ్వండి. హైదరాబాద్‌కు రేపు మంచినీటి సమస్య రాబోతోంది. అప్పుడు కంటింజెన్సీ ప్లాన్ ఏంటి? దానికి బడ్జెట్ కేటాయింపులేమిటి? గండిపేట ఎండిపోయింది. రేపు చాలా ఇబ్బందులు వస్తాయి. ఆ మేనేజ్‌మెంట్ ఉండాలి. వాటర్ గ్రిడ్ వస్తుంది. రూ.40,000కోట్లు ఆ ప్రాజెక్టుకే కాదు. తక్షణ అవసరాలకోసం కూడా చర్యలు తీసుకోమని ఈ సందర్భంగా మీకు తెలియజేస్తున్నాను.

ఇక పోడు భూముల విషయం – ఖమ్మం, వరంగల్ జిల్లాలలో అటవీ హక్కుల చట్టం ఉల్లంఘన జరిగింది. ఆయుధాలు పెట్టి

భూములు ఖాళీ చేయిస్తున్నారు. గౌరవ ముఖ్యమంత్రిగారు భద్రాచలం పర్యటనలో ఉంటే రేపు కూడా వినతిపత్రం అందచేస్తాం. అది చాలా అన్యాయం. ఎట్లయితే యుపిఎ ప్రభుత్వం అటవీహక్కుల చట్టం తెచ్చిందో కనీసం వాళ్ళకి ఇకనుంచి మీరు జాగ్రత్తలు తీసుకోండికానీ, వాళ్ళు పోడు వ్యవసాయం చేసుకునే దానికి ఇబ్బందులు కలిగించ వద్దని తెలియజేస్తున్నాను.

ఇకపోతే, 54 గుర్తింపు పొందిన ప్రాంతాలలో ఆకాశహర్మ్యాలకు జిహెచ్ఎంసి అనువంతులు ఇవ్వడంలేదు. అలాంటి కార్యక్రమంగాకుండా ఈ ఆస్తిపన్నులాంటి విషయాలలో హైకోర్టు ఇప్పటికే మొట్టికాయలు వేసింది. ఆస్తి పన్ను చెల్లించని వారి ఇళ్ల ముందు చెత్త కుండీలు పెట్టి మానవతా విలువలు దిగజార్చేటట్లు ఇక్కడ అధికారులు ప్రవర్తించారు. ఇట్లాంటి అన్యాయమైన పనిచేయకుండా చూడాల్సిన అవసరముంది. అదేరకంగా కేంద్ర ప్రభుత్వం ఈరోజు ప్రాణహిత-చేవెళ్ళ ప్రాజెక్టుకి రూపాయి ఇవ్వలేదు. పోలవరానికి రూ.250కోట్లు ఇచ్చారు. మీరు బడ్జెట్‌లో ఏం చెప్పున్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రత్యేకంగా రూ.2950కోట్లు వస్తాయని బడ్జెట్‌లో పెట్టారు గౌరవ ఆర్థికశాఖామంత్రిగారు. మరి మనకి ఆ దృష్టితో కేంద్ర ప్రభుత్వం చూడడంలేదు. I am sorry to say on record కేంద్ర ప్రభుత్వం తెలంగాణమీద వివక్ష చూపిస్తోంది. ఎనిమిది ముఖ్యమైన పథకాలకు, Backward Area Development Fund కు కోత విధించారు. ఇప్పుడు జరుగుతున్న పనులకు సంబంధించిన కేటాయింపులగురించి మీరు ఏం చెప్పున్నారనేది ఇందులో లేదు. BGRF గురించి తేల్చాల్సిన అవసరముందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. ఏదేమైనా ప్రత్యేకంగా ఒక చిన్న రాష్ట్రం వచ్చినప్పుడు నిధులియ్యాల్సిన అవసరంకూడా కేంద్ర ప్రభుత్వానికి ఉంది. పక్క రాష్ట్రానికి ఇచ్చినా మాకేమీ అభ్యంతరంలేదు. వాళ్ళకియ్యండి. తెలంగాణ ఏం పాపం చేసింది? ప్రాణహిత చేవెళ్ళకి ముందుగా జాతీయ ప్రాజెక్టుగా చేసే అవకాశం కనీసం పరిశీలనలో ఉన్నదని కూడా చెప్పడంలేదు. మనకు అనేక రకాలుగా విభజన చట్టంలో పెట్టుకున్నటువంటి అంశాలు పూర్తిచేసే పరిస్థితి లేదు. అన్నింటికీ విజిలెన్స్ చాలా ముఖ్యమైనది. మిషన్ కాకతీయ గురించి బ్రహ్మాండమైన ప్రచారం జరుగుతున్నా దానిమీద ఇంకా విజిలెన్స్ చేయాల్సిన అవసరముంది. అవకతవకలు లేకుండా చూసుకోవాలి. మేమందరమూ భాగస్వాములవుతాం. మంచి కార్యక్రమం. ఊరు బాగుంటేనే దేశం బాగుంటుందనేది ఒక కాన్సెప్ట్‌లో రైతు బిడ్డగా సంతోషపడ్తున్నాం. తప్పనిసరిగా ఆ కార్యక్రమం చేయాల్సిన అవసరముంది.

గౌరవ మంత్రివర్యులు ఇక్కడ ఉన్నారు. ఇరిగేషన్ ప్రాజెక్టులను ప్రాధాన్యతా క్రమంలో తీసుకోండి, ప్రాధాన్యతా క్రమాన్ని నిర్ణయించడానికి అఖిలపక్షాన్ని పిలవండి. ఏ ప్రాజెక్టును ముందు తీసుకోవాలో చర్చిద్దాం . ఎస్కలేషన్ రేట్స్ ప్రకారం జీ.ఓ.13 ప్రకారం రూ.6000కోట్ల బడ్జెట్ పడే పరిస్థితి ఉంది. నేను గౌరవ ఆర్థికశాఖామంత్రికి నేను మనవి చేస్తున్నాను. కొత్త కాంట్రాక్టర్లు ఆ రకంగా మాకు రేట్లు పెరిగినాయి అంటున్నారు. ఇపిసి పద్ధతిలో కేవలం సిమెంటు, డీజిల్ వీటికే వేరియేషన్స్ ఉన్నాయి కానీ లేబర్ కాంపొనెంట్ లేదు. మీరు పిలిస్తే తప్పనిసరిగా ఏ ప్రాధాన్యతా క్రమం తీసుకోండి. దుమ్ముగూడెం, నాగార్జునసాగర్ టేల్‌పాండ్‌కు కూడా ఇచ్చేలా అధికారులు తయారుచేశారనే వార్తలు వస్తున్నాయి. మొబిలైజేషన్ అమౌంట్ రూ.400కోట్లు తినంగా రూ.700కోట్లు ఇవ్వడానికి రంగం సిద్ధమైంది. అది మూసేశారని గౌరవ మంత్రిగారు చెప్పున్నారు. దానిపై వివరణ ఉండాలి. నాగార్జునసాగర్ పనులమీద ఏ కాంట్రాక్టర్లయితే స్పిల్‌వేలో పెనాల్టీ కట్టి బ్లాక్ లిస్టులో ఉన్నారో ఆ కాంట్రాక్టర్లు కూడా కాంట్రాక్టు చేస్తున్నటువంటి పరిస్థితి ఉంది. దయచేసి చూడండి. లూటీ జరిగింది. పక్క రాష్ట్రంలో రూ.20కోట్లకు సంబంధించిన ఒక వర్కుమీద విజిలెన్స్ విచారణ జరిగితే రూ.7.50కోట్లు తిరిగి ఇచ్చినటువంటి పరిస్థితి ఉంది. ఈ రాష్ట్రంలో కూడా స్పిల్‌వే మీద కూడా ఉంది. ఇంజనీర్లు సస్పెండ్ అయ్యారు. కొంతమంది అధికారులు తప్పుడు నివేదికలు ఇచ్చి వాళ్ళను బేలన్స్ చేసి కాంట్రాక్టర్లను రక్షించే కార్యక్రమం జరుగుతోంది. దయచేసి చూడండని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

దుమ్ముగూడెంలోని రాజీవ్ ఇందిరాసాగర్ ప్రాజెక్టుకు అరకొరగా కేటాయింపులు చేశారు. చాలా అన్యాయం. ఇందిరాసాగర్ పక్క రాష్ట్రం మెయింటెనెన్స్‌లో ఉందంటున్నారు. మనం రూ.1000కోట్లు పెట్టాం. దాని భవిష్యత్తు ఏమిటో కూడా మరి మీరు అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేస్తే దానిమీద మాకున్న సమాచారం కూడా చెప్తాం.

ఇక మీకు ఆదాయం వచ్చే అంశాల గురించి చెప్పి ఒకటి, రెండు నిముషాల్లో ముగిస్తాను. ఇప్పుడు నేను చెప్పేది క్రిటిసిజమే కాదు సూచనలు కూడా. ఆన్‌లైన్‌లో జరిగే లావాదేవీలకు సంబంధించి మీరు enactment తెస్తారని మేము ఊహించాం. ఇప్పుడు జమానా మారిపోయింది. ఏ ఒక్క ఐటి ఉద్యోగి సంచులు పట్టుకుని సరుకులు కొనడానికి పోరు. ఫ్లిప్‌కార్ట్, అమెజాన్ లాంటి సంస్థల ద్వారా ఆన్‌లైన్లో బుకింగ్‌లు చేస్తున్నారు. బ్రహ్మాండమైన ఆదాయ వనరు. ఇసుకమాఫియాను కంట్రోల్‌చేయండి. ఆదాయం వస్తుంది.

మా గార్ల దగ్గర అక్రమ మైనింగ్ జరుగుతోంది. కడప జిల్లా నుండి వచ్చి తప్పుకుని పోతున్నారు. మీరు ఆకస్మిక తనిఖీ చేస్తే ఇది ఏజెన్సీ ఏరియా కాదని మైనింగ్ శాఖ వారు సర్టిఫై చేస్తారు, ఇంతకంటే అన్యాయమా? హైకోర్టులో కలెక్టర్ ప్లీడ్ చేయలేదు. ఇలాంటి పరిస్థితుల్లో అక్రమ మైనింగ్ దోపిడి చాలా జరుగుతోంది.

అశోక్‌నగర్ నాలా గురించి గౌరవ ఛైర్మన్‌గారికి కూడా తెలుసు. లెజిస్లేటర్స్ కో- ఆపరేటివ్ సొసైటీలో 4000 గజాలు కబ్జాచేసి రూ.100కోట్లు పైన వర్త్ – అశోక్‌నగర్ నాలా, అరవింద్‌నగర్ కాలనీ పక్కన ఓపెన్‌గా నిర్మాణం చేశారు. ఆ ప్రభుత్వం, అంతకుముందు ప్రభుత్వం అన్నది కాదు. ఓపెన్ నాలా డిజైన్ మార్చి ఆక్రమించారు. మీకు సమాచారం ఇవ్వడానికి కూడా సిద్ధంగా ఉన్నాం. చెరువులను ఆక్రమించుకున్నారు. ఖమ్మం జిల్లాలోని లకారం చెరువుని కబ్జా చేశారు. ఒక్క చెరువు మీద మీరు పెనాల్టీ వేయండి. ఇప్పుడున్నవాళ్ళని క్రమబద్ధీకరిస్తే రూ.100కోట్లు ఎందుకు అవ్వవు. ఒక్క లకారం చెరువు ఇస్తుంది. ఆ రకంగా అనేకరకాలైన కార్యక్రమాలున్నాయి. పార్కులు కబ్జాచేశారు. మల్టీ మార్కెటింగ్ చెప్పాను. అగ్రిగోల్డ్‌లాంటి సంస్థలు పుట్టుకొస్తున్నాయి. వీటన్నింటిమీద ఆదాయ వనరులు తీసుకోండి. బంగారు తెలంగాణ అని చెప్పి మీరు విద్యుత్ ఛార్జీలు పెంచడం, రేపు వాటర్ గ్రిడ్‌మీద వాటర్ సర్‌ఛార్జ్‌లు పెంచే కార్యక్రమం, వీటన్నింటిపైనా చర్చించాలన్న ఉద్దేశంతోనే మీరు పూర్తిగా చర్చించి బిల్లుపెట్టమని చెప్పాము తప్పితే ఈ కార్యక్రమాలను మేము విమర్శించే ఉద్దేశంలేదు. మేమేదో కడుపుమంటతో చేస్తున్నామని కాదు. మేము ఒక సూచన చేసేటప్పుడు చాలా ఆలోచించే సూచనలు చేస్తాం. వీటన్నింటినీ కూడా పరిగణనలోకి తీసుకోండి. అప్రాప్రియేషన్‌బిల్లులో కేటాయింపులకు, అంచనాలకు చాలా తేడా ఉంది. దీనిలో ప్రాక్టికల్‌గా దిగి చూడండి. ఇది హెలికాప్టర్ బడ్జెట్ కాకుండా గ్రౌండ్ అయ్యే బడ్జెట్‌గా ఉంటుందని ఆశిస్తున్నాం. గౌరవ ముఖ్యమంత్రిగారు ఇప్పుడు రోడ్డు మార్గాన భద్రాచలం వెళ్ళారు చాలా సంతోషం. అధికారులందరూ కూడా మొత్తం అవగాహన చేసుకోవడానికి వీలు ఉంటుంది. అది కాన్సెప్ట్. మీరు కొన్ని పెంచారు. అంగన్‌వాడీ కార్యకర్తలకు, ఆయాలకు జీతాలు పెంచారు. అయితే ఖమ్మం నుంచి ఆశావర్కర్లు వస్తే వాళ్ళమీద లాఠీచార్జి ఏంటి ? ఇష్టం వచ్చినట్లు వాళ్ళని కొట్టారు. వాళ్ళని క్రమబద్ధీకరించి కనీస వేతనాలు అడుగుతున్నారు. ఆరకంగా ముఖ్యమైనవి చాలా ఉన్నాయి. కాంట్రాక్టు లేబర్‌ను క్రమబద్ధీకరిస్తామని మీరు చెప్పారు. అదీ చెయ్యలేదు. ఉద్యోగాలు వంటి వన్నీ కూడా పొందుపరిచారు. ఏదేమైనా సమయం తక్కువగా ఉంది కాబట్టి ఎక్కువ సమయం తీసుకోకుండా బడ్జెటరీ అలోకేషన్‌లో గ్రౌండ్ అయ్యేదానికి, తేడాలు లేకుండా చెప్పింది చెప్పినట్లు చేసి, ఈ అక్రమాలు అరికడితే మీకు రిసోర్సెస్ వస్తాయి. ఒక్క ఫిలింనగర్ సొసైటీలో రూ.500కోట్లపైన రికవరీ అయ్యింది. పక్కన సొసైటీలో హౌస్‌కమిటీ ఉంది. అందుకొరకే మేము పోరాటం చేశాం. ఓపెన్ దోపిడీ జరుగుతోంది. మన భూమి, మన నిధులు, మన నీళ్ళు, మన ఉద్యోగాలన్న ట్యాగ్ స్లోగన్‌కి మీరు తప్పనిసరిగా సిన్సియర్‌గా పనిచేస్తే బాగుంటుంది. లాబీయింగ్ ఎప్పుడూ జరుగుతుంది. లాబీయిస్టులు ఉంటూనే ఉంటారు. కానీ ఆ లాబీయిస్టులకు లొంగకుండా ప్రభుత్వ ఎక్స్‌చెకర్‌కి ఆదాయం వచ్చే మార్గాలున్నాయి. దానిని అన్వేషించమని గౌరవ మంత్రిగారికి చెప్తున్నాను. ఆ రకంగా మిషన్ బాగుంటుంది. తెలంగాణ బాగుండి అభివృద్ధి చెందుతుందన్న ఉద్దేశంతోనే ఈ నాలుగు మాటలు చెప్తున్నాను.

వ్యవసాయ రంగం కుదేలై ఇబ్బంది అయ్యింది. దయచేసి అన్నీ చూడండి. విద్యుత్ కష్టాలు కూడా ఉన్నాయి. ఒక్క నిమిషం కూడా కరెంటు పోవట్లేదంటున్నారు. చాలా ఇబ్బందులున్నాయి. అవికూడా చేస్తారని, ఇచ్చిన అవకాశానికి ఛైర్మన్‌గారిమీద ఉన్న మర్యాదతో తప్పనిసరిగా నేను కన్‌ఫైన్ అయ్యి ఇంతవరకే మాట్లాడుతున్నాను. ఇంకా ఏమైనా ఉంటే భవిష్యత్తులో వారికి లిఖితపూర్వకంగా కూడా పంపిస్తానని చెప్పి, ఈ సందర్భంగా భద్రాచల దేవుడ్ని మరొకసారి తలచుకుని కూర్చుంటాం. రేపు శ్రీరాముని కళ్యాణం. ముఖ్యమంత్రిగారు రేపు అక్కడుంటే భద్రాచలానికి నిధులు ఇవ్వమని అడుగుతాం. మీరు అధికారికంగా యాదగిరిగుట్టకి రూ.100కోట్లు ఇచ్చారు సంతోషం. భద్రాచల శ్రీరామచంద్రుడు మనకు అయోధ్య రాముడని భావిస్తాం . అయితే భద్రాచల దేవాలయానికి ఒక్క రూపాయి కూడా ఈ బడ్జెట్‌లో లేదు. మాకైతే ఇబ్బందిగా ఉంది. దయచేసి దీంట్లో అదనంగా ఒక రూ.150కోట్లు అనౌన్స్ చేయండని చెప్తూ ఇచ్చిన అవకాశానికి కృతజ్ఞతలు.

శ్రీ టి.భానుప్రసాదరావు (స్థానికసంస్థలు – కరీంనగర్): ఈ టర్మ్‌లో బహుశా చివరిసారిగా అప్రాప్రియేషన్ బిల్లుపై మాట్లాడడానికి అవకాశమిచ్చినటువంటి మీకు మొట్టమొదటిసారిగా ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. గత ఆరు సంవత్సరాలుగా బడ్జెట్‌పై, అప్రాప్రియేషన్ బిల్లుపై ఎన్నో సందర్భాల్లో చర్చించడం జరిగింది. రకరకాల సందర్భాల్లో ఆనాడు ప్రవేశపెట్టినటువంటి బడ్జెట్‌లో కానీ, ఆనాడు ప్రభుత్వ విధానాలపై కానీ చాలా సందర్భాల్లో మాట్లాడడం జరిగింది. ఆయొక్క ప్రభుత్వ పనితీరుకి ప్రభుత్వ ప్రాధాన్యాలేమిటి? ప్రభుత్వం ఏవైపుకి అడుగులు వేస్తుందనే దానికి అద్దంపడుతుందనేది వాస్తవం. ఈరోజు ఇప్పటికే మా మిత్రులందరూకూడా ప్రభుత్వం తీసుకున్నటువంటి చర్యలను చాలా సబ్జెక్టులన్నింటినీ కూడా

కూలంకషంగా చెప్పడం జరిగింది. ఆవైపుగా చాలా విషయాలు చెప్పడం జరిగింది. కానీ నేను ఒక స్థానిక సంస్థల నుంచి వచ్చినటువంటి ప్రతినిధిగా గత ఐదారు సంవత్సరాలుగా నిరంతరంగా ఇదే సభలో స్థానిక సంస్థలకు రావలసిన వాటాలు పూర్తిస్థాయిలో రావడంలేదనే విషయాన్ని ఎన్నో సందర్భాల్లో చెప్పడం జరిగింది. అయితే ఈసారి మొన్ననే మంత్రిగారు మాట్లాడుతూ స్థానిక సంస్థలకు మైనింగ్ ద్వారా వచ్చేటటువంటి ప్రతి ఒక్క పైసా కూడా ఇకనుంచి గ్రామ పంచాయితీకి కానీ, మండల పరిషత్తుకు కానీ, అదే విధంగా జిల్లా పరిషత్తుకు కానీ వారికి వచ్చేటటువంటి వాటా ఏదైతే ఉంటుందో తప్పకుండా వారికే పే చేయడం జరుగుతుందనే విషయాన్ని ఈసారి స్పష్టంచేయడం జరిగింది. అందుకు ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. గతంలో చాలా పెద్ద ఎత్తున ఆయా ప్రాంతాల్లోకానీ, ఆయా గ్రామాల్లోకానీ మైనింగ్ నడుస్తుందో అక్కడ రహదారులన్నీ దెబ్బతిన్న పరిస్థితి. కానీ వాళ్ళకు ఒక్క రూపాయికూడా వాళ్ళనుంచి రావలసిన సెస్‌కానీ రానటువంటి పరిస్థితి. కానీ మా కరీంనగర్ జిల్లాకే వందలాది కోట్లాది రూపాయలు రావాల్సిన పరిస్థితి ఉండింది. కానీ గత ప్రభుత్వాలు దానిపట్ల పూర్తిగా నిర్లక్ష్యం చేయడంవల్ల రాలేకపోయాయనే విషయం కూడా గుర్తుచేస్తున్నాను. కానీ ఈరోజు ఈ ప్రభుత్వం ముందుకొచ్చి ఇకనుంచి జరిగే ప్రతి కలెక్షన్‌లో సెస్ వారికి వెంటనే చెల్లించడం జరుగుతుందనే హామీ ఇవ్వడమనేది నిజంగా అభినందించ దగినటువంటి విషయం.

అదేవిధంగా గ్రామీణ ప్రాంతాల్లో రహదారులను మెరుగుపరచడానికి ఈ ప్రభుత్వం తీసుకున్నటువంటి కృషిని తప్పకుండా ప్రశంసించాల్సిన విషయం. కేవలం మాటలకే పరిమితం కాకుండా దానికి బడ్జెట్‌లో పెద్ద ఎత్తున నిధులు కేటాయించి ఈరోజు చాలావరకూ వాటికి టెండర్స్ ప్రక్రియకూడా పూర్తయినటువంటి పరిస్థితి. టెక్నికల్ బిడ్స్‌కూడా ఓపెన్ అయిపోయి, ఫైనాన్షియల్ బిడ్స్‌కూడా ఇవాళో, రేపో ఓపెన్ అయిపోయే పరిస్థితిలో ఉంది. గత అయిదు సంవత్సరాలుగా ఇంత పెద్ద ఎత్తున ఎప్పుడూ కూడా గ్రామీణ రహదార్లకి నిధులిచ్చినటు వంటి పరిస్థితి ఈ రాష్ట్రంలో చూడలేదు. ఈరోజు మేమందరమూ కూడా ఒక విధంగా అదృష్టవంతులమే అని చెప్పక తప్పదు. అటు అవిభక్త ఆంధ్రప్రదేశ్ చివరి లెజిస్లేటివ్ కౌన్సిల్‌లో సభ్యులుగా ఉంటూ, ఇటు ఎన్నో సంవత్సరాలుగా కలలు కన్నటువంటి తెలంగాణ రాష్ట్రంలో కూడా మొట్టమొదటి శాసనమండలి సభ్యులుగా మేమందరమూ ఉండడం, ఈ శాసన మండలిలో తెలంగాణ రాష్ట్ర తొలి బడ్జెట్‌కి ఏ విధంగా ఉంటుందనేది చూడడం, అదే విధంగా రెండో బడ్జెట్‌లో కూడా మాకు ఈ అవకాశం రావడమనేది అదృష్టంగా భావిస్తున్నాం.

గతంలో ప్రభుత్వం కొన్ని పథకాలను ప్రవేశపెట్టడం జరిగింది. ఈరోజు మనం ఎట్లయితే ఇండస్ట్రియల్ పాలసీతో వచ్చామో అదే విధంగా గత 14, 15 సంవత్సరాలు చూసినట్లయితే ఆరోజున్న ప్రభుత్వాలు కూడా ఒక ఇండస్ట్రియల్ పాలసీతో రావడం జరిగింది. ఆరోజు వచ్చినటువంటి ఇండస్ట్రియల్‌పాలసీలో వ్యాట్‌కి డిఫర్డ్ పేమెంట్ ఇవ్వడం జరిగింది. అంటే వాళ్ళని ఆరోజు ఇండస్ట్రీస్‌ను ప్రోత్సహించడానికి, ఆరోజు 12, 15 సంవత్సరాలపాటు వ్యాట్‌కు మినహాయింపునిస్తూ 15 సంవత్సరాల తరువాత వాళ్ళు మళ్ళీ అప్పుడు కట్టేటటువంటి వ్యాట్‌తోపాటుగా 15 సంవత్సరాల క్రిందట వాళ్ళు పే చెయ్యనటువంటి వ్యాట్‌కూడా కలిపి కట్టాలనేది ఆనాడున్నటువంటి ప్రతిపాదన. ఆనాడు ఉన్నటువంటి ఇండస్ట్రియల్ పాలసీ అది. కానీ ఈరోజు రాష్ట్ర విభజన జరిగిన తరువాత అది ఎంతవరకూ కలెక్టు చేస్తున్నారు? నాకున్నటువంటి సమాచారం ప్రకారంగా ఆనాడు 15 సంవత్సరాల క్రితం ఏ ఇండస్ట్రీస్ అయితే నిర్మించబడ్డాయో, ఈ బెనిఫిట్స్‌ను పొంది ఆరోజు ఏవైతే వచ్చాయో, ఆ ఇండస్ట్రీస్ ఈరోజు వాళ్ళు పే చేస్తున్నటువంటి వ్యాట్‌తోపాటు 15 సంవత్సరాల క్రితం వాళ్ళు పే చేయాల్సినటువంటి వ్యాట్ కూడా ఆ పాలసీ ప్రకారంగా ఈరోజు పే చేయాల్సిన అవసరముంది. కాబట్టి ఈరోజు ఆ వ్యాట్ మనకు వస్తుందా, రాదా అనేది ఈ ప్రభుత్వం గమనించాల్సిన అవసరముంది. నాకున్న సమాచారం ప్రకారంగా రావడంలేదు. పెద్ద పెద్ద ఇండస్ట్రీస్ ఉన్నాయి. దీనిద్వారా వందలాది కోట్ల రూపాయలు ప్రభుత్వానికి ఆదాయం చేకూరాల్సిన అవసరముందనే విషయాన్ని మీద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తున్నాను. అదేవిధంగా ఇటువంటివి పాత పాలసీలలో ఏవైతే మినహాయింపులు తీసుకున్నారో వాటన్నింటికీ కూడా ఇప్పుడు పే చేసేటటువంటి అవకాశముంది కనుక వాటిపై ప్రత్యేకమైన దృష్టి పెట్టాల్సిన అవసరముంది. ఇప్పుడే సుధాకర్‌రెడ్డిగారు చెప్పారు. ఆన్‌లైన్ వ్యాపారమనేది పెద్ద ఎత్తున జరుగుతున్నటువంటి వ్యాపారం. ఈరోజు హైదరాబాద్ సిటీలోనూ, పల్లెటూర్లలోనూ చూస్తే ఎంతో పెద్ద ఎత్తున ఆన్‌లైన్ వ్యాపారం పెరిగినటువంటి పరిస్థితి. ఆ ఆన్‌లైన్ వ్యాపారంపైన ప్రత్యేకమైన శ్రద్ధను పెట్టి వాటినుంచి ఈ రాష్ట్రానికి కోల్పోతున్నటువంటి వ్యాట్‌ను పెద్ద ఎత్తున దానిమీద దృష్టిపెట్టాల్సిందిగా కోరుతున్నాను.

కొత్తగా వచ్చినటువంటి ఈ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న వాటర్‌గ్రిడ్ గురించి కానీ, అదే విధంగా మిషన్ కాకతీయ వంటి పథకాల గురించి మా మిత్రులందరూ చెప్పారు కాబట్టి నేను దాని జోలికి వెళ్లడం లేదు. బి.సిల గురించి. బి.సిల బడ్జెట్ గురించి మా ప్రతిపక్ష నాయకులు డి.శ్రీనివాస్‌గారు మాట్లాడారు. నాకు ఈ రెండు బడ్జెట్‌లు చూసిన

తరువాత నాకు అనిపించేది ఏమిటంటే ఈ తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి బి.సిలను కూడా మా ప్రతిపక్షనాయకుల స్థాయికి తీసుకురావాలని, అటు ఆర్థికంగాకానీ, ఇటు జ్ఞానంలో కానీ, విజ్ఞతలో కానీ బిసి లను వారి స్థాయికి తీసుకురావాలనేటటువంటిది ప్రభుత్వ లక్ష్యంగా స్పష్టంగా కనబడుతోంది. కొంతమందినైనా ఆ వైపుగా, మా ప్రతిపక్షనాయకుల ఆర్థికస్థాయికి ఈ రాష్ట్రంలోని బి.సి వర్గాల ప్రజలను తీసుకువస్తే తప్పకుండా తెలంగాణ రాష్ట్రం విజయవంతం అవుతుందనే విషయం కూడా తెలియజేస్తున్నాను. ఆ విధంగా అన్ని వర్గాల ప్రజలకు సంబంధించిన అంశాలపట్ల ఈ బడ్జెట్‌లో ప్రత్యేకమైనటువంటి దృష్టి పెట్టినందుకు ఆర్థికమంత్రి గారికి, ముఖ్యమంత్రిగారికి, మంత్రివర్గ సహచరులందరికీ ప్రత్యేకమైనటువంటి కృతజ్ఞతలు తెలియజేస్తూ, ఈ ఆరు సంవత్సరాలపాటు మాకు సభలో పూర్తిస్థాయిలో సహకరించినటువంటి సహచర సభ్యులందరికీ, వివిధ రాజకీయ పక్షాల సభ్యులందరికీ కూడా పేరుపేరునా నా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఆరోజు ఉన్నటువంటి సమైక్య సభలో కొన్ని కొన్ని సందర్భాల్లో కొన్ని ఇష్యూలను లేవనెత్తినప్పుడు అటు ప్రతిపక్షం కానివ్వండి, ఇటు అధికార పక్షం కానివ్వండి అన్ని పక్షాలకు సంబంధించినటువంటి వాళ్ళు కూడా ఆరోజు నాకు మద్దతు తెలిపినటువంటి సందర్భాలున్నాయి. కాబట్టి వారందరికీ పేరు పేరునా కృతజ్ఞతలు తెలియజేస్తూ ఈ అవకాశమిచ్చినటువంటి మీకు మరొక్కసారి ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కొంపల్లి యాదవరెడ్డి(శాసనసభ నియోజకవర్గం) : అధ్యక్షా, అప్రాప్రియేషన్ బిల్లుపైన మాట్లాడడానికి అవకాశమిచ్చి నందుకు మీకు ధన్యవాదాలు తెలియజేస్తూ. ఈ అప్రాప్రియేషన్ అనేది మనందరికీ తెలిసిన విషయమే. దీనిని ఎవరూ కూడా ఇంతవరకూ విభేధించి ఆపిన సందర్భాలు ఈ చట్ట సభల్లో ఎక్కడాలేవు. కాబట్టి దీనిని అందరూ స్వీకరిస్తారు. చేసే సూచనలేవైనా ఉంటే అది ప్రభుత్వం తప్పకుండా స్పందించి వాటికి సమాధానమిస్తారు. అదొక ఆనవాయితీ. కానీ ఇక్కడ మనము ఈ చట్టసభ గురించే చెప్పడంలేదు. మన చాలా రాష్ట్రాల్లోకానీ, పార్లమెంట్‌లో కానీ అనుకోకుండా గత రెండు, మూడు దశాబ్దాలుగా ఒక విచిత్రమైన ధోరణి అందరు సభ్యుల్లో పెరిగింది. నేను దానిని ప్రస్తావించదలచుకోలేదు. ప్రభుత్వం ఏదైనా తప్పులు చేసి ఉంటే ఇక్కడ వాటికి సూచనలు చేయడం సమంజసం. కానీ కేవలం ఒక బడ్జెట్ పేపరు తీసుకుని, బడ్జెట్ బుక్ తీసుకుని దాంట్లో ఏవైతే తక్కువ కేటాయింపులు ఉన్నాయో అవే మాట్లాడడమే కాదు, ఎక్కువ చేసిన వాటి గురించి కూడా కొంత ప్రస్తావించి ప్రభుత్వాన్ని అభినందిస్తే బాగుంటుందని నా ఆలోచన.

మన బడ్జెట్ తయారయ్యేటప్పుడు దాంట్లో పార్టిసిపేట్ చేయడానికి ఒక రెండు, మూడు రోజులు నేను కూర్చుని ఈ 57 సంవత్సరాల ఆంధ్రప్రదేశ్ బడ్జెట్‌ను పరిశీలించడం జరిగింది. అక్కడ 1956-57 సంవత్సరంలో బెజవాడ గోపాలరెడ్డిగారు ప్రవేశపెట్టిన బడ్జెట్ రూ.21.97 కోట్లు మాత్రమే. ఈరోజు విభజించిన ఈ తెలంగాణ 48శాతానికే బడ్జెటు రూ.1,15,000 కోట్లు. అయితే అది నేను చూసిన లెక్కల ప్రకారంగా 12వేల శాతం పెరిగింది. అంటే ఇది జనాభా పెరుగుదల కావచ్చు. అభివృద్ధి కార్యక్రమాలు కావచ్చు. ఇంకా ఇన్‌ఫ్లేషన్ కూడా దానికి తోడు కావచ్చు. మరి ఇంత పెద్ద బడ్జెట్ ప్రవేశపెట్టినప్పుడు దాంట్లో ముఖ్యంగా కొత్తగా ఏర్పాటైన రాష్ట్రం కాబట్టి కొన్ని అవకతవకలు ఉండవచ్చు. ఆర్థికమంత్రిగారు కూడా సభలో చెప్పినట్లున్నారు, ఎందుకంటే ఇది కేవలం expectations మీద ఆధారపడి చేసిన బడ్జెట్ మాత్రమే.

2.20 మ. ఈ బడ్జెట్ అంతా కూడా కేవలం మన అవగాహన కొరకు చేసుకున్నాము. ఇంకా మనకు లెక్కలు తేలలేదు. మనకు భవిష్యత్తులో ఇన్ని నిధులు రావచ్చని, వస్తుందని ఊహించి తయారు చేసిన బడ్జెట్ కాబట్టి అందులో కొన్ని అవకతవకలు ఉండవచ్చు. వాటిని సరిదిద్దుకొనే అవకాశం ప్రభుత్వానికి ఉంది. కాబట్టి, వాటిని సరిదిద్దుకోవాలని సభ్యులు సూచనలు చేయడంలో తప్పేమీలేదు. గౌరవసభ్యులు మాట్లాడుతూ, వ్యవసాయ బడ్జెట్ గురించి మాట్లాడారు. మనకు దురదృష్టం ఏమిటంటే, వ్యవసాయం హెడ్‌పైననే ఇంత బడ్జెట్ కేటాయింపు జరిగిందని చూస్తాము. కానీ, దానిలో కొన్ని allied subjects కూడా ఉంటాయి. వ్యవసాయానికి సంబంధించినవే హార్టీకల్చర్ గానీ, కోఆపరేషన్‌గానీ, మార్కెటింగ్‌గానీ ఉంటాయి. వీటన్నింటినీ చూసినట్లయితే, బడ్జెట్ ఎంత అవుతుందో మనం అంచనా వేసుకోవచ్చు. కాకపోతే, మనం బడ్జెట్‌ను ప్రతిపాదించే దానిలోనే సబ్జెక్టులను విభజించి చేయాలి. కొన్నిసార్లు వ్యవసాయం ప్రధాన హెడ్‌కే తక్కువ కేటాయింపు, దాని క్రింద ఉన్న సబ్జెక్టులకు ఎక్కువ బడ్జెట్‌ను కేటాయించిన సందర్భాలు కూడా మనం చూశాము. కాబట్టి కేటాయింపులు సరిపోని శాఖలకు బడ్జెట్‌ను కొంత పెంచితే బాగుంటుందని నేను తమరిద్వారా ప్రభుత్వానికి మనవిచేస్తున్నాను.

మరొక గౌరవసభ్యుడు మాట్లాడుతూ, విశ్వవిద్యాలయాలకు జరిగిన కేటాయింపుల గురించి అడిగారు. నిజమే, విశ్వవిద్యాలయాలను నడపాలంటే రూ.28కోట్లు సరిపోదు. కానీ, అంతకు ముందు బడ్జెట్‌లో అన్ని విశ్వవిద్యాలయాలకు రూ.2కోట్లు చొప్పున, ఒక్క విశ్వవిద్యాలయానికే రూ.50కోట్లు కేటాయించిన సందర్భాలు మనం చూడడం జరిగింది. కాబట్టి విశ్వవిద్యాలయాలకు

ఈ బడ్జెట్ కేటాయింపులు తక్కువగా ఉన్నాయి. ఆర్థికశాఖా మంత్రిగారు ఈ విషయాన్ని నోట్ చేసుకుని వాటికి నిధుల కేటాయింపు పెంపుదలచేస్తే బాగుంటుందని తమరిద్వారా వారికి మనవిచేస్తున్నాను.

అధ్యక్షా, అసలు బడ్జెట్‌కు కేటాయింపుల్లో అది తప్పా, ఒప్పా అనేది నేను ప్రభుత్వానికే వదలిపెడుతున్నాను కానీ, ఈ ad-hoc allocations లో పంచాయితీ రహదారులకు రూ.4వేల కోట్లు మనం ఇదివరకే కేటాయించడం జరిగింది. ఆ పనులు జరుగుతున్నాయి. ఆ బడ్జెట్ పంచాయితీ శాఖ క్రింద వస్తుందా లేదా ఆ రహదారులకు బడ్జెట్ సెపరేట్‌గా వస్తుందా అనేది సరిగా బడ్జెట్‌లో చూపించడంలేదు. కాబట్టి పంచాయితీరాజ్ శాఖలో కూడా బడ్జెట్ కేటాయింపులు పెరిగాయి. అది ఒక శుభసూచకం. ఎక్కడెక్కడైతే పెరగలేదో వాటి గురించి సభ్యులు చేసిన సూచనలు అన్నింటినీ గుర్తుంచుకుని ప్రభుత్వం స్పందిస్తే చాలా బాగుంటుందని నేను తమరిద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను.

మన ప్రభుత్వం చేసిన కొన్ని Flagship Programmes ఉన్నాయి. ఏ ప్రభుత్వం అయినా కొన్ని ముఖ్యమైన పథకాలను ప్రవేశపెడుతుంది. ఆ పథకాలను ఆ ప్రభుత్వం పూర్తిగా అమలుచేయడానికి ప్రయత్నం చేస్తుంది. వాటిలో వాటర్‌గ్రిడ్ మొదలుకొని విద్యుదుత్పత్తి వరకూ ఉంటుంది. విద్యుదుత్పత్తికి అసలు కేటాయింపు లేదని అంటున్నారు. రూ.7,500కోట్లు బడ్జెట్‌లో చూపించినప్పటికీ ఈమధ్యనే మనం రూ.20వేల కోట్లు Rural Electrical Corporation ద్వారా లోన్ తీసుకుని విద్యుదుత్పత్తి కోసం వినియోగించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నది. దానిని రెగ్యులర్ బడ్జెట్‌లో చూపించకపోయినా నేను చెప్పిన ad-hoc allocations ద్వారా ఇటువంటివన్నీ జరిగాయి. సరిపోలేదని చెప్పడం భావ్యం కాదు. ఈ ఒక్క సంవత్సరమే మనం రూ.20వేల కోట్లు అప్పుతీసుకున్నాము. తరువాత, దీనికొరకు జపాన్ ప్రభుత్వం నుంచి కూడా లోన్ రాబోతుంది. కాబట్టి, విద్యుదుత్పత్తి విషయంలో ఎంత ఖచ్చితంగా అయితే ముఖ్యమంత్రిగారు చర్యతీసుకుని నడిపిస్తున్నారో దాంట్లో ఎవరికీ అనుమానం అవసరంలేదు.

చెరువుల పునరుద్ధరణ కార్యక్రమం గానీ, మిగిలిపోయిన ప్రాజెక్టుల గురించి మిత్రులు చర్యలు తీసుకోవాలని చెప్పారు. అటువంటి కార్యక్రమాలకు కేటాయింపులు సరిపోనట్లయితే వాటిమీద దృష్టిపెట్టవలసిన బాధ్యత ప్రభుత్వంపైన ఉన్నది. తప్పకుండా వీటన్నింటిపై ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటుందని, ఈ అప్రాప్రియేషన్ బిల్లును పూర్తిగా సమర్థిస్తూ, సభలో ఉన్న సీనియర్ మంత్రులకు రెండు, మూడు సూచనలను చేయదలచుకున్నాను. నా మండలంలో సర్వే చేయిస్తే 116 ప్రభుత్వ భవనాలు పూర్తి కాకుండా సగంలో వదిలిపెట్టారు. ఐదారు సంవత్సరాల నుంచి వాటిపైన ప్రభుత్వం కొన్ని వందలకోట్లు వెచ్చించడం జరిగింది. కానీ, ఆ భవనాలు వినియోగానికి రాలేదు. కొంతమంది కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించకపోవడం వల్ల వారు ఆ భవనాలకు తాళం వేసుకుని వెళ్లిపోవడం జరిగింది. వారు ఆ భవనాలను ప్రభుత్వానికి అప్పగించలేదు. కొన్ని భవనాలు తలుపులు లేకుండా ఉన్నాయి. కాబట్టి, నేను ఆర్థికశాఖ మంత్రిగారిని ప్రత్యేకంగా కోరేదేమంటే, నిర్మాణం పూర్తికాని భవనాలు ఎక్కడ ఉన్నాయో వాటన్నింటిపై ప్రత్యేకశ్రద్ధ తీసుకుని వాటికి బడ్జెట్‌ను కేటాయించి వాటిని పూర్తిచేయవలసిందిగా తమరిద్వారా వారిని కోరుతున్నాను.

రెండవ సూచన, చాలా వరకూ మనం అంచనా వేసిన వాటిలో చాలా లోపాలున్నాయి. ఎప్పుడో 20 సంవత్సరాల క్రితం చేసిన అంచనాలు అవే కంటిన్యూ అవుతున్నాయి. దానివల్ల భవనాలకు, సి.సి.రోడ్లకు, ఓవర్ హెడ్ ట్యాంకులకు చేసిన కేటాయింపులు సరిపోక కాంట్రాక్టర్లు ఎవరూ ముందుకురాక చాలా పనులు ఆగిపోతున్నాయి. దీనిపైన ఆర్థికశాఖ మంత్రిగారు ప్రత్యేకంగా ఒకసమావేశాన్ని ఏర్పాటు చేసుకొని అప్పుడు ఆ పనులకు ఎస్టిమేట్ చేసిన రోజు ఇసుక ఎంత ధర ఉంది, సిమెంటు ధర ఎంత ఉంది, కంకర ధర ఎంత ఉంది మొదలైనవన్నీ చూసి తప్పకుండా ఆ ఎస్టిమేట్లను ఈనాటి ధరలను పోల్చి చూసి ఈరోజున్న ధరలను తీసుకుని చేస్తే బాగుంటుందని నా ఆలోచన. ఆ విధంగా తప్పకుండా చేయాలని నేను తమరి ద్వారా ఆర్థికశాఖ మంత్రిగారిని కోరుతున్నాను. మళ్లీ ఏదైనా సూచనలుంటే ఆర్థికశాఖ మంత్రిగారికి లెటర్ రూపంలో అందిస్తాను. ఈ అవకాశం ఇచ్చినందుకు ఛైర్మన్ గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పొట్ల నాగేశ్వర రావు : అధ్యక్షా, ఈ అవకాశం కల్పించినందుకు సంతోషిస్తూ, తమరికి నా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ప్రధానంగా, బడ్జెట్‌పై మాట్లాడినప్పుడు నేను రెండు, మూడు విషయాలు లేవనెత్తడం జరిగింది. ఈ బడ్జెట్‌లో రూ.1.16లక్షల కోట్లు ఎలా మీట్ అవుతారనేది ప్రధానమైన అంశం. ఎందుకంటే, అన్నీ కూడా ప్రాజెక్షన్స్‌లోనే వెళ్లడం జరిగింది. అంచనాలకు మించి ప్రాజెక్షన్స్ వేసుకుని ప్రభుత్వం బడ్జెట్‌ను రూపకల్పన చేయడం జరిగింది. దానిలో ఒకే ఒక క్లారిఫికేషన్ వచ్చింది. వ్యాట్‌కు సంబంధించిన రూ.11వేల కోట్లు ఆదాయం వస్తుందని అంచనా వేసిన దానిలో కోట్ల రూపాయిల్లో పెండింగ్‌లో ఉన్నదనేది మాత్రం

ముఖ్యమంత్రి గారు, ఆర్థికశాఖ మంత్రిగారు కూడా మాట్లాడినట్లు జ్ఞాపకముంది. మిగతా దేనిలో కూడా క్లారిఫికేషన్లు రాలేదు.

మేము ఎందుకు అడుగుతున్నామంటే, తక్కువ కేటాయింపులు చేస్తే కొంతమంది సభ్యులు దానిని ఎత్తిచూపారని, లేకపోతే ప్రతిపక్షసభ్యులుగా బడ్జెట్‌పై విమర్శించాలనే ధోరణి కనిపిస్తుందనే విషయాలను మేము సీరియస్‌గా తీసుకోవడంలేదు. మేము ప్రధానమైన ప్రతిపక్షంగా అడుగుతున్నది ఏమిటంటే, వారు చెప్పినటువంటి హామీలను అమలుచేయడం కోసం వారు కేటాయిస్తున్నటువంటి నిధులు సరిపోవడంలేదనే విషయాన్ని మాత్రం ప్రధానంగా అడుగుతున్నాము. నేను విమర్శించాలని కాదు. మనం నిద్రపోయి లేచేసరికి ఒక్కొక్కసారి కరెంటు పోయి వస్తోంది. ఉదయం 7 గంటల నుంచి 8 గంటల మధ్య కరెంటు పోయి వస్తుంది. మనం కరెంటు ఎప్పుడు పోయిందని చూసుకోవలసిన పరిస్థితి ఉంది. అంటే, కరెంటు పోదని కాదు కానీ, పోతుంది. కరెంటు పోకుండా చూడాలని కూడా మేము కోరుకోవడంలేదు. కానీ, మాటల విషయానికి వచ్చేటప్పటికి గత తొమ్మిది, పది నెలల్లో చాలా చేశామని చెబుతున్నారు. ఇంకా ఇది ఎందుకు కాలేదని గట్టిగా అడుగుతుంటే, మేము అధికారంలోకి వచ్చి తొమ్మిది నెలలే కదా అయిందని అంటున్నారు. తొమ్మిది నెలల్లో ఇన్ని సాధించామని ఉపన్యాసాలు చెబుతున్నారు. ఇవి ఎందుకు కాలేదని అడిగితే, మేము వచ్చి తొమ్మిది నెలలేకదా అయింది, మేము ఇంకా నడక నేర్చుకుంటున్నామనే పద్ధతిలో రెండు విధాలుగా మాట్లాడుతున్నారు. I appreciate the Government is working.

అధ్యక్షా, నేడు మేము అడుగుతున్నది ఏమిటంటే, సభ్యులు శ్రీ నాగేశ్వర్‌గారు కూడా చెప్పారు, వ్యవసాయం చాలా పెద్ద సంక్షోభంలోకి పోతోంది. ఈ ప్రభుత్వం దానిని సీరియస్‌గా తీసుకోలేదు. ఎందుకంటే, జి.ఎస్.డి.పి. వాటా 24 శాతం నుంచి 10.22 శాతానికి వచ్చింది. దాని గురించి నేను చెప్పాను. అంటే, ఎంత పెద్ద ప్రమాదంలోకి పోతున్నామంటే, 75 శాతం మంది గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయంపై ఆధారపడి ఉన్నారు. వ్యవసాయరంగం సంక్షోభానికి గురైతే బంగారు తెలంగాణలోని గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న రైతాంగాన్ని ప్రభుత్వం ఏవిధంగా ఆదుకోబోతుంది? ఈ వ్యవసాయం అనేది రైతులకు గిట్టుబాటు అయ్యే విధంగా ఏమి చేయబోతున్నారని మేము అడిగితే, వారు ఏమి చెప్పారంటే, " రూ.150 కోట్లు ఫార్మ్ మెకనైజేషన్‌కు ఇచ్చామని" చెబుతున్నారు. ఎప్పుడూ ఆ మొత్తాన్ని ఇస్తూనే ఉన్నారు. కానీ, పోయినసారి రూ.150 కోట్లు కేటాయిస్తే, అందులో కేవలం రూ.70 కోట్లు మాత్రమే ఖర్చు చేశారు. ఇప్పుడు కూడా ఆ మొత్తం ఇస్తున్నట్లుగా ప్రాజెక్షన్స్‌లో ఉంటుంది. కానీ, ఆ మొత్తాన్ని ఖర్చుచేసేటటువంటి పరిస్థితి లేదనేది బడ్జెట్‌లో సంఖ్యలు చెబుతున్నాయి. ఎందుకంటే, రూ.11వేల కోట్లు వ్యాట్ అదనంగా వస్తుంది. రూ.35వేల కోట్ల నుండి రూ.46వేల కోట్లకు వ్యాట్ వసూళ్లు పెరుగుతాయని చెప్పి వారు చూపించుకున్నారు.

అలాగే రూ.17వేల కోట్లు deficit ఉంది. ఎక్సైజ్‌లో రూ.3500 కోట్లు ప్రొజెక్షన్ చూపించారు. ఇవన్నీ వస్తే, ఈ బడ్జెట్ అంచనాలు కరెక్టవుతాయి. అవి రావు కాబట్టి ఇవి కూడా కావు. అవి రావని నేను శాపనార్థంగా అనడంలేదు. ప్రొజెక్షన్స్ నూరుశాతం వారు సాధించలేకపోవచ్చు. అంచనాలు పెట్టుకోవడంలో తప్పులేదు. కానీ, అంచనాలను చూపించి కేటాయింపులు చేశాము కాబట్టి ఈనాడు సంతోషంగా ఉన్నారని చెప్పడమనేది భావ్యంగా లేదు. అంచనాల ద్వారా వస్తాయనుకున్నటువంటి ఆదాయాలను దృష్టిలో పెట్టుకుని ఆర్థికమంత్రి గారు చేసినటువంటి కేటాయింపులు as it is గా జరిగితే కేటాయింపులు ఆనందంగా జరిగాయి, ఖర్చు కూడా ఆనందంగా జరిగింది, ఫలితం కూడా వచ్చిందని చెప్పవచ్చు.

ఒక చిన్న ఉదాహరణ చెబుతాను. ప్రభుత్వం ఎస్.సి., ఎస్.టి. సబ్‌ప్లాన్‌ను ప్రవేశపెట్టి ఎస్.సి.లకు రూ.8,800 కోట్లు కేటాయించింది. కానీ, అవిభాజ్యంగా రూ.970 కోట్లు మాత్రమే మిగిలింది. మిగిలిన నిధులంతా divisible share క్రింద capital expenditure లోకి పోయింది. అంటే, రూ.800 కోట్లు తప్ప మిగతా రూ.8వేల కోట్లు కూడా డివిజబుల్ షేర్‌లోకి పోయింది. మనం రూ.8,800 కోట్లు చూసి మురిసిపోవాలా? రూ.970 కోట్లు చూసి మురిసిపోవాలా? ప్రతిపక్ష సభ్యులుగా ఈ మాత్రం కూడా మాట్లాడడానికి మాకు అర్హత లేదని కొంతమంది సభ్యులు అనడం మాకు బాధనిపించింది.

నేడు ప్రభుత్వం పరిష్కరించవలసిన ప్రధానమైన సమస్యల్లో వ్యవసాయం ముందుందనే విషయాన్ని ప్రభుత్వం గుర్తించాలని నేను తమరిద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. 82శాతం మందికి 2 ఎకరాలలోపు కమతాలు ఉన్నాయి. దానివల్ల పంట మార్పిడికి అవకాశం లేదు. ఫార్మ్ మెకనైజేషన్‌కు అవకాశం లేదు. వ్యవసాయం చేసే రైతుకు గిట్టుబాటు ధర కూడా లేదు. ఈ విషయంపై ప్రభుత్వం సీరియస్‌గా ఆలోచించాలి. లేనట్లయితే, తెలంగాణ రాష్ట్రంలో వ్యవసాయం సంక్షోభంలో కూరుకుపోయేటటువంటి ప్రమాదం ఇంకా ఎక్కువగా కనిపిస్తోంది. సభ్యులు శ్రీ నాగేశ్వర్‌గారు మాట్లాడుతూ, జి.ఎస్.డి.పి. వాటా ఇక్కడ 5 శాతం, అక్కడ 7 శాతం వచ్చిందని ఇంతకుముందే చెప్పారు. అక్కడ నీటిపారుదల ఎక్కువగా ఉండడం కావచ్చు, ఏరకంగా చూసినా వారికి 7 శాతం వచ్చిందంటే, అన్నిరకాలుగా వ్యవసాయం వారికి కొంత గిట్టుబాటు అయినట్లుగా తెలుస్తోంది.

ఈప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండవ అకడమిక్ సంవత్సరం ప్రారంభం కాబోతుంది. కె.జి. నుంచి పి.జి. వరకూ ఉచిత విద్య పథకం అని చెప్పారు. కానీ, అసలు దానికోసం ప్రణాళికే లేదు. ఆ పథకాన్ని ఎప్పటినుంచి అమలుచేయబోతున్నాము, దానికోసం ఈ ప్రణాళిక సిద్ధంచేశామని చెప్పమని ఒక రోడ్మ్యాప్‌ను అడిగాము. ఈ ప్రభుత్వం మీనమేషాలు లెక్కవేస్తుంది తప్ప ఏమీ చెప్పడం లేదు. అది చేస్తారని నమ్మకం, విశ్వాసం కూడా మాకు కలగడంలేదు.

మరొక విషయం, నేడు దాదాపు 2.96లక్షల భూమిలేని ఎస్.సి. కుటుంబాలున్నాయి. ప్రభుత్వం వారికి 3 ఎకరాల చొప్పున భూమిని కేటాయిస్తే, మొత్తం 9 లక్షల ఎకరాలు కావాలి. ప్రభుత్వం 270 ఎకరాలు పంచినట్లు నిన్ననో, మొన్ననో నేను దినపత్రికలో చూశాను. ఎక్కడ 270 ఎకరాలు? ఎక్కడ 9 లక్షల ఎకరాలు? ఎన్ని కుటుంబాలకు వారు భూమిని ఇస్తున్నారు? మీరు ఇచ్చినటువంటి హామీలను ఎప్పటిలోగా నెరవేరుస్తారు? భూమిలేనటువంటి నిరుపేద ఎస్.సి., ఎస్.టి. కుటుంబాలకు భూమిని ఇస్తామని అన్నారు కాబట్టి మేము ప్రభుత్వాన్ని అడుగుతున్నాము.

అధ్యక్షా, ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్‌ను ప్రోత్సహించడం కోసం ఇండ్రస్టియల్ పాలసీ ద్వారా వర్కింగ్ క్యాపిటల్ ఇస్తామని చెప్పారు. బ్యాంకుల నుంచి ఎటువంటి collateral securities లేకుండా వారికి ఋణాలను ఇప్పిస్తామని చెప్పారు. కానీ, ఎంతమందికి ఇప్పించగలిగారు? నేడు 51 శాతం వెనుకబడిన తరగతుల జనాభా ఉంది. వారికోసం రూ.1900కోట్లు కేటాయించారు. మొత్తం కేటాయింపులన్నీ చూస్తే, ఒక్క మైనారిటీలకు చేసిన కేటాయింపులే సంతృప్తికరంగా కనిపిస్తున్నాయి. 12 శాతంగా ఉన్న జనాభాకు, రూ.1000కోట్లకు పైగా కేటాయించినటువంటి ఘనత ఈ ప్రభుత్వానిది. కానీ, మొత్తం జనాభాలో 51 శాతంగా ఉన్న వెనుకబడిన తరగతుల సంక్షేమానికి రూ.1900కోట్లు కేటాయిస్తే ఎలా? ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇది రెండవ బడ్జెట్.

ప్రభుత్వం ప్రజలకోసం రెండు పడకల గదుల ఇళ్లను ఎప్పుడు ప్రారంభిస్తుంది? ఇంటింటికి సర్వేను నిర్వహించారు. ఆ సర్వే ద్వారా ఎంతమందికి ఇళ్లు లేవని తేల్చారు? వాటి కోసం బడ్జెట్ కేటాయింపులు ఎంత? ఖర్చు చేసిన మొత్తం ఎంత? ఏ సంవత్సరం ఎన్ని ఇళ్లను నిర్మిస్తే అవి పూర్తవుతాయనే అవగాహన ఇప్పటికే ప్రభుత్వానికి ఉండి ఉండాలి. కానీ, ప్రభుత్వం వద్ద అటువంటి ప్రణాళిక లేదు. ఈప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఎన్నో హామీలను ఇచ్చింది. వాటిలో ఇప్పటివరకూ పెన్షన్లు అమలు చేశారు. ఆ పెన్షన్ల పథకం 95 శాతం వరకూ విజయవంతంగా చేశారని మాత్రం నేను తమరిద్వారా ప్రభుత్వ దృష్టికి తేగలుగుతున్నాను.

రేషన్ బియ్యం పథకం ద్వారా సన్నబియ్యాన్ని పాఠశాల విద్యార్థులకు ఇస్తున్నారు. వాటిని పేదలకు కూడా ఇవ్వాలి. ఎందుకంటే, నేడు రేషన్‌షాపులో ఫిజికల్‌గా జరుగుతున్నటువంటివి రెండు, మూడు విషయాలను తమరి దృష్టికి తీసుకువస్తాను. వీళ్లకు రావలసిన బియ్యం డీలర్‌కే ఒక కిలోగ్రాము రూ.10 ల చొప్పున అమ్ముకుని వెళ్లిపోతారు. ఆ రూ.10 లకు సరిపడగా, అదనంగా పంచదార లేదా ఏదైనా వారికి కావలసినవి ఉంటే డీలర్ వారికి ఇస్తున్నారు. ఆ బియ్యం తినడానికి ఉపయోగకరంగా లేవని చెప్పి చాలామంది వాటిని అమ్ముకుని పోతుంటే అవి మిల్లులకు వెళ్లి సన్నబియ్యంలో కల్తీ చేయడానికి ఉపయోగపడుతున్నాయి. డీలర్ల వద్ద నుంచి వచ్చే బియ్యం మిల్లర్ల వద్దకు తీసుకువెళ్లి సన్నబియ్యంలో కలిపి మళ్లీ అమ్ముకునే పరిస్థితి ఉంది. అందుకని, నేను ఈ ప్రభుత్వాన్ని ఒకటే కోరుకుంటున్నాను. ఈ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న పథకాలు రెండే కనబడుతున్నాయి. అవి వాటర్ గ్రిడ్ మరియు కాకతీయ మిషన్.

**2.40 ప.** మిగతా వాటిలో ఆశించిన మేరకు కేటాయింపులు లేక, ప్రభుత్వం ఖర్చు చేయవలసిన స్థాయిలో ఖర్చు చేయలేకపోతుంది కాబట్టి, వాటికి సవరింపులు చేసుకుని, ఈ BC Welfare గాని, SC,ST Sub-Plan గాని ఇవన్నీ కూడా ఒక కొలిక్కి వచ్చేటటువంటి విధంగా ప్రభుత్వం ఏదన్నా జాగ్రత్తలు తీసుకుంటుందని చెప్పి ఆశిస్తూ, సెలవు తీసుకుంటున్నాను.

మిస్టర్ ఛైర్మెన్: సభ్యులకు సూచన. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విభజన జరిగిన తరువాత ఏర్పడినటువంటి ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు నుంచి మన సోదరి అయినటువంటి శ్రీమతి నన్నపనేని రాజకుమారి గారు, అదేవిధంగా అక్క శ్రీమతి శమంతకమణిగారు ఇద్దరూ కూడా మన ప్రొసీడింగ్స్ చూడడానికి వచ్చారు. వారు సోదరీ భావంతో వచ్చారు కాబట్టి, ఈ సభ మొత్తం వారికి ఆహ్వానం పలుకుతూ, మనస్ఫూర్తిగా మా సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నాము.

శ్రీ బోడకుంటి వెంకటేశ్వర్లు (శాసనసభ నియోజకవర్గం): అధ్యక్షా, ఈ Appropriation Bill పైన నాకు మాట్లాడే అవకాశం కల్పించినందుకు మొదటగా ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. ఇది ఈ సెషన్‌కి చివరి వర్కింగ్ డే. అలాగే మాకు కూడా ఇది లాస్ట్ వర్కింగ్ డే. ఎందుకంటే 29వ తేదీన రిటైర్ అవుతున్నాము. ప్రధానంగా ఆంధ్రప్రదేశ్ సమైక్యంగా ఉన్నప్పుడు మేము మెంబర్‌గా అయినాము. ఆ తరువాత అప్పుడు ప్రమాణ స్వీకారం చేసాము, కొత్తగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత కూడా ఈ జూబ్లీహాల్‌లో మళ్లీ కూడా ప్రమాణస్వీకారం చేసే అవకాశం దక్కిందని ఈ

సందర్భంగా తెలియచేస్తున్నాను. తెలంగాణ 29వ రాష్ట్రంగా ఏర్పడినందువల్ల, మాకు రెండుసార్లు ప్రమాణస్వీకారం చేసే భాగ్యం కలిగిందని కూడా ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను. ఏ విధంగానైతే ఈ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయిందో, అదే విధంగా గతంలో ఈ తెలంగాణ ప్రాంతం వివక్షకి గురయిందో, ఆ దరిమిలా తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత పెట్టిన గత బడ్జెటు కాని, ఈ బడ్జెటుగాని చూస్తే, చాలా బాగుంది. ఇది పేద ప్రజల సంక్షేమం కొరకు తయారు చేసిన బడ్జెటు. ప్రధానంగా ముఖ్యమంత్రిగారు ఈ సభలో చెప్పారు ఈ తెలంగాణ రాష్ట్రంలో 85% మంది బడుగు, బలహీన వర్గాల వారే ఉన్నారు. SC,ST,BC, Minorities తెలంగాణ ప్రాంతంలో ఉన్నారు. వారు ఈ రాష్ట్రంలో అతి దుర్భర జీవితం అనుభవిస్తున్నారు కాబట్టే, ఈ సంక్షేమ శాఖలన్నీ నా దగ్గరే పెట్టుకున్నానని ముఖ్యమంత్రిగారు మొదటి బడ్జెటు సమావేశాల సందర్భంగా చెప్పారు.

గతంలో పెన్షను రెండువందల రూపాయలు ఉండేది. ఈ రోజు వెయ్యి రూపాయల పెన్షను ఇవ్వడం జరుగుతా ఉంది. ఈ పెన్షను వల్ల పేద,బడుగు, బలహీన వర్గాల వారు లబ్ది పొందుతున్నారు. నూటికి నూరు శాతం ఈ వర్గాలవారే లబ్ది పొందుతున్నారు. అదే విధంగా వికలాంగులకి వెయ్యినుంచి పదిహేను వందల రూపాయల వరకు పెన్షను పొందుతున్నారు. అలాగే బీడి కార్మికులకి కూడా వెయ్యి రూపాయల పెన్షను ఇవ్వడం జరుగుతున్నది. గీత పనివారికి, చేనేత కార్మికులకి, మరియు ఎయిడ్స్ బాధితులకి కూడా ఈ రకమైన పెన్షన్లు ఇవ్వడం జరుగుతున్నది. ఇదేం ఆషామాషీవ్యవహారం కాదు. ఎందుకంటే ఆసరా అనంగానే ఏదో ఆషామాషీగా కాకుండా, గత ప్రభుత్వం రూ.800 కోట్లు కేటాయిస్తే, ఈ ప్రభుత్వం రూ. 4,000 కోట్లు ఈ ఆసరా పింఛన్ల పైన కేటాయించడం జరిగింది. ఇప్పటికి కూడా ఎవరైనా లబ్ధిదారులు మిగిలిపోతే వారికి కూడా ఇవ్వడానికి ఈ ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలియచేసుకుంటున్నాను. ఒక cut off date అంటూ ఏమీ పెట్టకుండా, ఈ ప్రభుత్వం ముందుకు వెళుతున్నది. ఆ రకంగా మేము ఈ పింఛన్ల పంపిణీ కార్యక్రమానికి వెళ్లినప్పుడు చూస్తే, వృద్ధుల కళ్లలో ఆనందం. వారి కొడుకులు, కూతుళ్లు కూడా వారిని గౌరవించే సాంప్రదాయం ఈ ఆసరా పింఛన్ల పథకం కలుగచేసింది. వారి మనుమలు, మనుమరాళ్లు కూడా వారిని మంచిగా చూసుకుంటున్నారని వృద్ధులు సంతోషంగా చెబుతున్నారు. ఈ ప్రభుత్వం పేదల సంక్షేమానికి కట్టుబడి ఉంది. ఎంత ఖర్చయినా ఫరవాలేదని ఈ కార్యక్రమాలు చక్కగా నిర్వర్తిస్తున్నదనడానికి ఇదే నిదర్శనం. తెలంగాణ వస్తే ఏమొస్తుందంటే, తెలంగాణ వస్తే, పేద, బడుగు, బలహీన వర్గాలకు లాభం జరిగిందని తెలియచేస్తున్నాను.

మన ఆర్థిక మంత్రిగారు గతంలో బడ్జెటు పెట్టారు, ఇప్పుడు కూడా పెట్టారు. చాలా చక్కగా, అందరికీ అనువైన రీతిలో, పేదల సంక్షేమం కొరకు పాటుపడే విధంగా బడ్జెటు పెట్టారు. అలాగే పవర్ విషయానికి వస్తే, రాష్ట్ర విభజన జరిగినప్పుడు, వీళ్లకి విద్యుత్తు సమస్యలు బాగా ఉంటాయి, పంటలు పండవు, ఇళ్లలో కరెంటు రాదు, అని దుష్ప్రచారాలు చేసారు. అది వాస్తవం. ఎందుకంటే తెలంగాణ రాష్ట్రంలో విద్యుత్తు లేదు, ఆంధ్రలో మిగులు ఉన్నది. ఇక్కడ మనకి లోటు ఉన్నది. అందుకే కేంద్ర ప్రభుత్వం ఆలోచించి, 53.89% కరెంటు తెలంగాణ రాష్ట్రానికి ఇవ్వాలని చెప్పినా కూడా, అక్కడి ప్రభుత్వం మనకు విద్యుత్తు కేటాయించలేదు. కేటాయించకున్నా కూడా ముఖ్యమంత్రిగారు అహర్నిశలు ఈ రాష్ట్రాన్ని ఏ రకంగానైనా ఒక మిగులు రాష్ట్రంగా తీసుకురావాలనే ఉద్దేశంతో గత తొమ్మిది మాసాలుగా విపరీతమైన ప్రణాళికలు రచిస్తూ, కొత్త, కొత్త ప్రాజెక్టులు తీసుకువస్తూ, రెప్పపాటు కూడా కరెంటు పోని విధంగా తయారుచేసారు. మిత్రులు పోట్ల నాగేశ్వర రావుగారు చెప్పారు ఎప్పుడు కరెంటు వస్తుందో, ఎప్పుడు పోతుందో, అది పాతకాలం ముచ్చట. ఇప్పుడు కరెంటు అనేదే పోవడం లేదు. అధికారిక కోతలు లేవు. ఆ రకంగా ఈ ప్రభుత్వం కరెంటు ఇస్తా ఉంది. ఎన్ని ఇబ్బందులున్నా, ఎంత ఖర్చయినా భరించి, రైతులకి గాని, పరిశ్రమలకి గాని, సక్రమంగా కరెంటు ఇస్తున్నది. గతంలో చూస్తే ఇందిరా పార్కు దగ్గర నిత్యం ధర్నాలు జరిగేవి. చిన్న పరిశ్రమల వాళ్లుగాని, పారిశ్రామికవేత్తలు గాని, సాధారణ ప్రజలుగాని, పెద్ద ఎత్తున విద్యుత్తు కోసం ధర్నాలు చేసేవారు. గ్రామాలలో సబ్‌స్టేషన్ల దగ్గర చేసేవారు. విద్యుత్తు అధికారులను నిర్బంధించేవారు. కాని ఇప్పుడు ఆ పరిస్థితి ఎక్కడా లేదు. అంటే విద్యుత్తు పైన మనం ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకోవడం వల్లనే ఈ అభివృద్ధి జరిగింది.

హాస్టళ్లలో గతంలో ముతకబియ్యం, దొడ్డు బియ్యం ఇచ్చే వారు. మన గౌరవ ఆర్థికశాఖామాత్యుల వారు విద్యార్థిగా ఉన్నప్పుడు హాస్టల్ జీవితం గడిపినటువంటి వారు. హాస్టల్ పిల్లల బాధలు తెలిసిన వారు కావడం వల్ల, వారు ఎవ్వరూ అడగకపోయినా, ప్రతిపక్షాలు కోరకపోయినా, హాస్టళ్లకి సన్నబియ్యం ఇచ్చారు. ఈ రోజు పిల్లలు ఒక బుక్కెడు బువ్వ ఎక్కువ తినగలుగుతున్నారు, ఎందుకంటే సన్నబియ్యం కాబట్టి, సాఫీగా గొంతులోకి పోతుంది. అలాగే మిషన్ కాకతీయ. ఈ రోజు ఎక్కడ చూసినా చెరువుల గురించి మాట్లాడుకుంటున్నారు. నిన్ననే అసెంబ్లీ అయిపోయింది. ప్రజాప్రతినిధులు అంతా ఇవ్వాళ చెరువుల బాట పట్టారు. గతంలో ముఖ్యమంత్రిగారు నిజామాబాద్‌లో ప్రారంభించిన నాటినుంచే ఈ యొక్క కార్యక్రమం ఉవ్వెత్తున జరుగుతా ఉంది. రాష్ట్రంలో ఉన్న

చెరువులన్నిటినీ టేకప్ చేసి, వాటికి మరమ్మతులు చేయడం వలన, అక్కడ చేపలు పట్టే బెస్త వారు, అలాగే ఈత కల్లు తీసే గౌడాస్, చాకలి వారు చాకిరేవు పెట్టుకుని జీవనోపాధిని సమకూర్చుకుంటున్నారు. రైతులు చెరువు మట్టి తీసుకుపోయి, పొలానికి వేస్తే, పంట కూడా బాగా పండుతుంది. చెరువు ఊరుకి తల్లిలాంటిది. అలాంటి మంచి కార్యక్రమం ఈ మిషన్ కాకతీయ.

అలాగే వాటర్ గ్రిడ్ పథకం. కలుషితమైన నీరు తాగడం వలన ఎంతోమంది జబ్బులకి గురవుతున్నారు. ప్రధానంగా బడుగు,బలహీన వర్గాలవారు, SC,ST, దళితులు, ఇటువంటి వారే ఎక్కువ అనారోగ్యానికి గురై, అవస్థలు పడుతున్నారు. ఉన్నత వర్గాలవారు మినరల్‌వాటర్ బాటిల్స్ కొనుక్కొని తాగుతా ఉంటారు. కాని పేద ప్రజానీకం ఆ ఖర్చుని భరించలేరు. కాబట్టి ఇంటింటికి, గుడిసె గుడిసెకు నల్లా ద్వారా సురక్షితమైన నీరు అందించే కార్యక్రమం ఈ ప్రభుత్వం చేపట్టడం జరిగింది. గౌరవ ముఖ్యమంత్రిగారు చెప్పారు నాలుగు సంవత్సరాలలోపల నీరు అందించలేకపోతే, వచ్చే ఎన్నికల్లో ఓట్లు అడగమని చెప్పిన ధైర్యం ఉన్న ముఖ్యమంత్రి అని నేను ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను.

ప్రధానంగా పారిశ్రామిక విధానం. నేడు ఉద్యోగాల ఆవశ్యకత ఎక్కువగా ఉంది. ముఖ్యమంత్రిగారు best industrial policy ని తీసుకువచ్చి, పరిశ్రమలని అభివృద్ధి చేసే కార్యక్రమాన్ని చేపట్టారు. ఆ రకంగా ఇవ్వాళ హైదరాబాదు నుంచి వరంగల్‌వరకు Industrial corridor గా ప్రకటించడం జరిగింది. అలాగే హైదరాబాద్‌ని ఒక విశ్వ నగరంగా తీర్చిదిద్దాలని, ఇక్కడ శాంతి భద్రతలు పటిష్టంగా ఉండాలని పోలీసు శాఖకి అధునాతన వాహనాలు ఏర్పాటు చేసారు. ఏదన్నా సంఘటన జరిగితే, ఫోన్ చేసిన ఐదు నిముషాల్లో పోలీసులు చేరుకోగలుగుతున్నారు. అదే విధంగా మా వరంగల్ ప్రాంతంలో పెద్ద textile park. ఇవ్వాళ textile రంగంలో చాలా ఉపాధి అవకాశాలు ఉన్నాయి. చేనేత కార్మికులు గతంలో వలసలు వెళ్లేవారు. కానీ మన చేనేత కార్మికులు మన తెలంగాణలోనే, మన వరంగల్‌లోనే బతకాలని పెద్ద ఎత్తున textile park ని వరంగల్‌కి తీసుకువచ్చిన ఘనత ఈ ప్రభుత్వానిది అని ఈ సందర్భంగా తెలియచేసుకుంటున్నాను. అలాగే వ్యవసాయంలో కూడా ఈ రోజు poly houses ని పెట్టడం వలన రైతులకి ఎక్కువగా లాభం చేకూరే అవకాశం ఉంది. వంద రూపాయలు వచ్చేది, వెయ్యి రూపాయలు, ఎక్కువ ఉత్పత్తి జరగడం వలన వారు ఎక్కువ లబ్ధి పొందే అవకాశం కలిగింది. ఇలాంటి చక్కటి కార్యక్రమాలు చేస్తున్నందుకు ప్రభుత్వాన్ని, చాలా చక్కటి బడ్జెటుని ప్రవేశపెట్టినందుకు ఆర్థికశాఖ మంత్రిగారికి నా ధన్యవాదాలు తెలియచేస్తూ, సెలవు తీసుకుంటున్నాను. జై తెలంగాణ.

శ్రీ కపిలవాయి దిలీప్‌కుమార్ : Sir, thanks for the opportunity. చివరిసారిగా నాకు ఈ గొప్ప సభలో మాట్లాడే అవకాశం ఇచ్చినందుకు మీకు నా ధన్యవాదాలు తెలియచేస్తా ఉన్నాను సార్. ఆర్థిక మంత్రిగారికి కొన్ని సూచనలు సార్. మనం కేంద్రం నుంచి చాలా స్కీమ్స్‌ల్లో బడ్జెటు తక్కువగా వస్తుందని అనుకుంటాము. కాని 30-40% natural గా వస్తుంది. గతంలో కొన్ని సందర్భాల్లో తక్కువ కేటాయింపులు ఉండొచ్చు. కాని నా రిక్వెస్టు ఏమిటంటే సార్ unutilised funds అనేవి మనకు ఇచ్చిన వాటిలో చాలా ఉన్నాయి. అది ఆరోగ్య రంగం కావచ్చు, పోలీసు ఆధునీకరణ కావచ్చు, లేదా స్మార్ట్ సిటీస్ కావచ్చు, ఇట్లాంటి రంగాల్లో రాష్ట్రప్రభుత్వాలు ఎంత వాడుకుంటే అంత ఇచ్చేటటువంటి అవకాశమున్నా కూడా, నిర్ణీత వ్యవధిలో Utilisation Certificates ఇవ్వకపోవడం వల్ల, కొన్ని సందర్భాలలో అసలు ఇవ్వకపోవడం వల్ల, ఆ నిధులు అక్కడే బ్లాక్ అవుతున్నాయి. అందుకని ప్రభుత్వం ఈ విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుని, మన అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేసి, ఆ నిధులను రాబట్టుకునే ప్రయత్నం చేయవలసిందిగా కోరుతున్నాను.

ముఖ్యంగా నేను మీ ద్వారా ఈ సభలో ఉన్నటువంటి నా మిత్రులకు నా ధన్యవాదాలు చెబుతూనే, నా రిక్వెస్టు ఏమిటంటే కేంద్ర ప్రభుత్వం ఈ మధ్యకాలంలో Unorganized Sector లో బీడీ కార్మికులకు, construction workersకు, వీళ్లందరికి కూడా ESI, EPF వంటి కార్డ్స్ ఇచ్చేటటువంటి విధానం పెట్టారు. గతంలో Organized Sector కి మాత్రమే ఇచ్చేవారు. దానిని ఇప్పుడు అందరికీ విస్తరించారు. ఆ అవకాశాన్ని మన మెంబర్స్ ఆ ప్రాంతంలో ఉన్న construction workersకి గాని, అంగన్‌వాడి వర్కర్స్‌కి గాని, ఇలా any worker, అట్లాంటి వారందరికి కూడా మనం ఆ పథకంలో సభ్యత్వం ఇప్పిస్తే, వారికి ESI సౌకర్యంతో పాటు, పెన్షన్ కూడా లభిస్తుంది. రాష్ట్ర ప్రభుత్వం కూడా ఇదొక డ్రైవ్ క్రింద తీసుకుంటే మంచి ప్రయోజనం కలుగుతుంది. దానికొక లిమిట్ లేదు. ఎంతమంది ఉంటే అంతమందికి కార్డ్స్ ఇస్తారు. వారికి వైద్యసేవలు కూడా అందుతాయి. ఒక్కొక్క ఫ్యామిలీకి ముప్పై వేల రూపాయల వరకు వైద్యసేవలు అందుతాయి. కాబట్టి Unorganized Sector లో పనిచేసే వారందరికి ఈ విధమైన ESI, EPF Cards ఇప్పించమని మీ ద్వారా నేను ప్రభుత్వానికి, అదే విధంగా సభ్యులకి విజ్ఞప్తిచేస్తున్నాను. అదే విధంగా రెవెన్యూ

పెంచుకోవడానికి ఒక అవకాశం ఉంది. "No receipt, No sale" అనే విధానం ప్రవేశపెట్టాలి. Electronic transactions ని కనుక మనం అమలు చేయగలిగితే, ప్రభుత్వ ఆదాయం పెరగుతుంది. మనం ఒక మాల్‌కి వెళ్లి, నాలుగు టమాటాలు కొన్నా కూడా దానికి ఒక బిల్లు ఇస్తారు. అదే పద్ధతిలో గ్రామ స్థాయిలో, చిన్నచిన్న టౌన్స్‌లో జరిగే విక్రయాలని కూడా electronic transactions విధానంలో జరిగేలా encourage చేయగలిగితే ఆదాయం రెట్టింపు అవుతుంది.

ఇంకొక విషయం Solar motor fans ని రైతులకు ఉచితంగా ఇవ్వాలి. అదే విధంగా domestic consumerకి కూడా 10% అతను వాటా కట్టుకునే పద్ధతిలో ఇవ్వాలి. ముఖ్యంగా అపార్టుమెంటువారికి దీనిని కంపల్సరీ చెయ్యొచ్చు. అపార్టుమెంటు నిర్మాణానికి అనుమతి ఇచ్చేముందు, వారిని Solar fans పెట్టమని చెప్పాలి. పరిశ్రమలు పెట్టడానికి ముందుకి వచ్చేవారికి కూడా Solar fans compulsory పెట్టొచ్చు. రెండు,మూడు సంవత్సరాల లోపు విద్యుత్తు రంగంలో స్వయం సమృద్ధిని సాధించలేమని మనమే చెప్పుకున్నాము కాబట్టి, ఈ రోజు అదనపు నిధులు వెచ్చించి, ఎక్కడెక్కడినుంచో కరెంటు తెచ్చుకుని, నిరంతరాయంగా విద్యుత్తును ఇస్తున్నందుకు సంతోషం. అందుకు ప్రభుత్వాన్ని అభినందించాలి. కానీ, ఆ దిశగా కూడా చర్యలు తీసుకున్నట్లయితే, స్వయం సమృద్ధిని సాధించడంలో మనం అనుకున్న దానికంటే కూడా వేగంగా సాధించగలుగుతామని నా విజ్ఞప్తి.

అలాగే Skill development. దీని కోసం మన పక్క రాష్ట్రం రూ.360కోట్ల రూపాయలు కేటాయిస్తే, మన దగ్గర అసలు కేటాయింపే లేదు. కనుక ప్రభుత్వం Skill development మీద ప్రత్యేకమైన దృష్టి పెట్టి, దానినొక బృహత్తర ప్రాజెక్టుగా డెవలప్ చెయ్యాలని నా విజ్ఞప్తి. Skill Development Corporation సృష్టిస్తే తప్ప, ప్రమాణాలు మెరుగుపడవు. ఉద్యమంలో పాల్గొన్న కాలంలో పిల్లలు నైపుణ్యాలు కోల్పోయారు. మన పిల్లలు స్కిల్ లేకపోవడం వలన, పోటీ పడలేని స్థితిలో ఉన్నారు. కేంద్ర ప్రభుత్వంలో 8% Skill development కోసం నిధులు ఉన్నాయి సార్. దానికి కూడా లిమిట్ లేదు. దీని కొరకు ఒకప్రత్యేకమైన శాఖను ఏర్పాటు చేసి, నిధులు తెచ్చుకోగలిగితే మన పిల్లలకు లాభం జరుగుతుంది, ఉద్యోగాలు దొరుకుతాయి. అలాగే మనం ఎక్సైజ్ రెవెన్యూ మీద ఎక్కువగా ఆధారపడుతున్నాం. ప్రతి ప్రభుత్వంలో కూడా ఇది సహజమే. కాని, దాదాపు రూ.1720 కోట్లు ఎట్లా వస్తుంది సార్? ప్రజల యొక్క అనారోగ్యం మనకి ఆదాయం. సంక్షేమ రాష్ట్రం యొక్క ధ్యేయం ప్రజల యొక్క అనారోగ్యం కానే కాదు. కాబట్టి రాబోయే రోజులలో ఆ రెవెన్యూని తగ్గించుకునే దిశగా మనం ఆలోచన చేస్తే తప్ప, ప్రజల యొక్క ఆరోగ్యం బాగుపడదు. ఇక్కడ వచ్చే ఆదాయం అక్కడ వైద్య రంగంలో పెట్టుబడి పెట్టవలసి వస్తుంది. అదే విధంగా సింగరేణిలో opencast employees ఉన్నారు. వారు ఒకప్పుడు లక్షమంది ఉండేవారు. నేడు 20,000 మంది మాత్రమే పనిచేస్తున్నారు. మీరు opencast ని అదే విధంగా ప్రోత్సహిస్తే, చివరికి 5,000 మంది కంటే ఎక్కువ మిగలరు. బుల్‌డోజర్లు వంటి మిషన్లకి డ్రైవర్లు తప్ప, కార్మికుల అవసరం ఉండదు. కాబట్టి underground mines ను, open cast mines ను balance చేసుకుంటూ పోతే తప్ప, ఉద్యోగావకాశాలు పెరగవు. ఉపాధిని ఎక్కువగా జనరేట్ చేయవలసిన అవసరం ఉంది. అదే విధంగా వరంగల్‌ని కేంద్ర ప్రభుత్వం హెరిటేజ్ సిటీగా ప్రకటించింది. ఈ సందర్భంగా నేను రాష్ట్రప్రభుత్వాన్ని కోరేది ఏమిటంటే మీరు కూడా భద్రాచలం, కొలనుపాక, కోటిలింగాల వంటి పుణ్యక్షేత్రాలను కూడా Heritage cities గా ప్రకటించి, వాటికి ప్రత్యేక నిధులు కేటాయించండి.

3.00 మ. క్రాప్ ఇన్సూరెన్స్ గురించి నేను అడిగితే గతంలో మంత్రిగారు చెప్పారు, తప్పకుండా మనం అభినందించాలి. రైతును ఫోకస్ చేసుకుని ఒక రిజల్యూషన్ పాస్ చేసి కేంద్రానికి పంపాం. రైతుని ఒక యూనిట్‌గా గుర్తించమని అడిగాము. ప్రక్క రాష్ట్రం క్రాప్ ఇన్సూరెన్స్ కోసం రూ.360కోట్లు పెట్టడం జరిగింది. కానీ మన దగ్గర, సబ్జెక్ట్ టు కరెక్షన్, రూ.105కోట్లు మాత్రమే పెట్టారు. రాష్ట్రం చొరవ తీసుకుని మన తరఫున ఒకవెయ్యి రూపాయలు పెడితే, తర్వాత కేంద్రాన్ని అడగవచ్చు. అందులో తప్పులేదు. సరైన పద్ధతుల్లో కేటాయింపులు ఉండాలని అడుగుతున్నాను.

తెలంగాణాకి ఒక అకాడమీ ఆఫ్ సివిల్ సర్వెంట్స్ ఏర్పాటు చేయాలి. కనీసం సంవత్సరానికి మన పిల్లల్లో పది మందికి కోచింగ్ ఇచ్చి తయారుచేస్తే ఐదేళ్ల కాలంలో ఒక యాభై మంది నిపుణులైన సివిల్‌సర్వెంట్స్‌ని మనం రిక్రూట్ చేసుకోవచ్చు.

సార్, నేనొక former forest officer గా ఒక విషయాన్ని చెప్పదలుచుకున్నాను. నిర్మాణ రంగంలో టింబర్ వినియోగాన్ని ఆపాలి. వాస్తవానికి రాష్ట్ర విస్తీర్ణంలో అడవులు 33శాతం ఉండాలి, అధికారిక లెక్కల ప్రకారం అది 21 శాతం ఉందని చెబుతున్నారు. కానీ శాటిలైట్ ఇమేజెస్ తీసుకుంటే ఫారెస్ట్ కవర్ 11శాతం కూడా లేదు. ఉన్న సిబ్బందితో అడవులను కాపాడలేరు, స్మగ్లింగ్‌ని ఆపలేరు. సిబ్బందిని నాలుగు రెట్లు చేసినా ఆపలేరు. ప్రైవేటులో ఐదు నుంచి

పది శాతం మాత్రమే ఈరోజు కలపని కొని ఇళ్లు కట్టుకుంటున్నారు. వాళ్ల కోసం మన అడవులను ఎందుకు పోగొట్టుకోవాలి సార్? ఇది ఫ్యూచర్ జనరేషన్‌కి అందాలి, టింబర్ ఒక హెరిటేజ్ సార్. టింబర్ వినియోగాన్ని పూర్తిగా నిషేధించాలి. ఆల్‌రెడీ అల్యూమినియం ఫ్రేములు వాడుకుంటున్నాం. అటూ, ఇటూ రెండు రంగాలలో నిషేధిస్తే కలపను ప్రొటెక్ట్ చేయవచ్చు. ఉన్న ఫారెస్టుని విలేజ్ కమ్యూనిటీస్‌కి అప్పజెప్పాలి. మీ ఏరియాలో ప్లాంటేషన్ పెట్టుకోండి, sustained yield పొందండని చెబితే, నాలుగైదు సంవత్సరాలలో డీగ్రేడెడ్ ఏరియాలలో ఫారెస్ట్ కవర్ వచ్చి, దాన్ని వాళ్లు వాడుకునే పరిస్థితి ఉంటే వాళ్లు ప్రొటెక్ట్ చేస్తారు తప్ప మనం ఏదో స్కీములు పెడితే కుదరదు.

ఇంతకు ముందు నాగేశ్వరరావు గారు చెప్పారు. ఆ కమిటీలలో నేను కూడా సభ్యునిగా ఉన్నాను. వాళ్లకి లేటుగా ఫండ్స్ ఇస్తారు, లేటుగా ప్లాంటేషన్ చేస్తారు. అవి సక్సెస్ కావు. ప్రతి సంవత్సరమూ మీరు కోటి మొక్కలు పంచినా చూద్దామంటే తర్వాత అవి ఎక్కడా కనబడవు. కాబట్టి ప్రభుత్వం ఒక విధానపరమైన నిర్ణయం తీసుకోవాలి. టింబర్ వినియోగం నిషేధించాలి. డీగ్రేడెడ్ ఫారెస్టుని విలేజ్ కమ్యూనిటీస్‌కి అప్పజెప్పాలి. అప్పుడు ఫారెస్టు కవర్ పెరుగుతుంది. ఈవిధంగా చేస్తే తెలంగాణ దేశవ్యాప్తంగా ఒక మోడల్‌గా నిలుస్తుందని మనవి చేస్తున్నాను. సార్, నాకు ఈ అద్భుత అవకాశం ఇచ్చిన మీకు, అదే విధంగా ఇక్కడ ఉండే ప్రతి సభ్యునికీ ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. మీ అందరి ద్వారా స్ఫూర్తి పొందాను. ఈ సభలో మాట్లాడడమంటే ఒక గౌరవమని నేను భావించాను. ఎందరో మహానుభావులు అందరికీ వందనాలు. థ్యాంక్యూ, జైహింద్, జై తెలంగాణ

SRI SYED ALTAF HYDER RAZVI(Assembly Constituency): Chairman Sir, thank you for the opportunity given to speak on Appropriation Bill. Sir, this is the 2nd Appropriation Bill of the Telangana Government. While speaking on this Bill, I would like to bring few things to the notice of the Government, through you. Sir, the CAG Report has been tabled today consisting of certain findings. It has referred to certain points and the crucial part, I would like to bring to the notice of the House. As regards the Management and Budgetary control, the findings of CAG are thus – "The Budgetary demands were unrealistic. Expenditure monitoring and control mechanism was weak during the year." As regards the entire supplementary provisions, the report says, it proved unnecessary as actual expenditure incurred was less than the original budget provision and the overall savings stood at 20% of the budget for the 4th consecutive year. So, this is the finding of the previous Kiran Kumar Reddy's Government, where, the CAG has pointed about unrealistic budget etc.

صاحب! ہم نہیں چاہتے ہیں کہ یہ حکومت بھی اسی جگہ پر ٹھہرے جہاں پر پچھلی حکومتیں ٹھہریں، اس لئے ہم کو چاہئے کہ اس سے کچھ سیکھیں۔ میں more realistic budget اور اس کے تمام pending چیزوں کو آپ کی notice میں لانا چاہ رہا ہوں صاحب۔ صاحب یہ دوسرا بجٹ ہے، ٹی آر ایس حکومت نے 1,00,000 کروڑ سے زیادہ کا present کیا ہے، میں Finance Minister کو congratulate کرتا ہوں۔ ساتھ میں Financial year کے جو receipts ہیں صاحب، ہم کو یہ پتہ چلا ہے کہ it is not going to cross 50,000 this year. We can understand about the spending how it will be, but coming to the core issue Sir جہاں تک کہ پچھلے بجٹ کا سوال ہے تو اس بجٹ کو ختم کرنے میں دو دن بچے ہوئے ہیں realistically there are two working days تو پتہ نہیں اس میں کتنا خرچ ہوگا، ہم اس میں کیا کرسکتے ہیں، یہ تو 31st March کے بعد سارے figures ہمارے سامنے آجائیں گے لیکن اس بار ایک لاکھ پانچ ہزار کروڑ کا جو بجٹ پیش کیا گیا ہے، اس میں صاحب، جو پرانے allocations ہیں، جیسا کہ اقلیتوں کا جو allocation تھا، ایک ہزار تینتیس کروڑ، تو اس بار اس کو تھوڑا سا 22 کروڑ بڑھا کر اس کو 1100 کروڑ کیا گیا ہے جبکہ اگر پچھلے سال کی spending دیکھی جائے، گورنمنٹ نے جو release amounts کئے ہیں، ان amounts کو اگر دیکھا جائے تو less than 50% budget was released and utilized. اس میں میں نے اپنی بجٹ کی تقریر میں خاص طور پر یہ بات فینانس منسٹر صاحب کی notice میں لایا تھا کہ اقلیتوں کے لئے آپ نے بہت اچھا دیا، ہم نے پہلے بھی آپ کو مبارکباد دی اور ابھی بھی دے رہے ہیں کہ آپ نے پوری اقلیتوں کا اچھا خیال رکھا، لیکن صاحب اس میں جو spending ہے، اس کے utilization کا اور implementation کا mechanism نہیں ہے صاحب، آپ نے اچھی اسکیم دی ہے، آپ نے substantial allocation دیا ہے لیکن اس کے implementation کا mechanism نہیں ہے تو ظاہر ہے کہ یہ بجٹ utilize ہونے والا نہیں ہے۔ پچھلی بار کی طرح پچھلے سال بھی یہی ہوا، اگر فینانس منسٹر صاحب اس بار محکمہ اقلیتی بہبود میں recruitment کرتے ہیں، جبکہ مجھے بتایا گیا ہے کہ محکمہ اقلیتی بہبود میں سارا اسٹاف deputation پر کام کرتا ہے۔ Deputation پر کام کرنے والا اسٹاف اور پھر اس کے ساتھ میں outsourcing اور consolidation پر اور جو contract پر کام کرنے والے ہوتے ہیں، اس قسم کے temporary arrangement کے ساتھ کام کیا جارہا ہے، ہم یہ چاہتے ہیں کہ Finance Minister صاحب اس پر initiative لیں اور cadre strength منظور کریں۔ جیسا کہ Minorities Commissionerate ہے، وقف بورڈ ہے، اردو اکاڈمی ہے، Minorities Finance Corporation ہے، وقف کا سروے کمشنر ہے تو یہ تمام محکمے، یہاں پر کوئی بھی permanent staff نہیں ہے حتیٰ کہ وقف بورڈ کا cadre strength ہی نہیں ہے۔ میں چاہوں گا فینانس منسٹر صاحب ان تمام چیزوں کو green signal دیں اور ان فائلس کو clear کریں تا کہ محکمہ اقلیتی بہبود میں recruitment ہو صاحب۔ Recruitment اس لئے ضروری ہے کہ ساری اسکیمس کا implementation آج کل outsource ہوا کرتا ہے

یا تو وہ منڈل ریونیو آفیسرس کے through یا Collectors کے through جو تمام اسکیمس ہیں، اس کے verifications ہیں، income certificates ہیں، مختلف چیزیں ہیں، یہ تمام ریونیو کے through ہوتا ہے صاحب۔ تو problem یہ آرہا ہے کہ آج اگر آپ یہ ,Collectorate میں حیدرآباد کا example لیتا ہوں، Minority concentrated districts جہاں پر آپ کو ہر منڈل پر لائین اور قطار لگی نظر آئے گی جہاں پر لوگ income certificate لینے کے لئے پریشان ہیں، ان کو وہاں پر harrassment کیا جا رہا ہے، نہ صرف ان سے income certificate دینے کے لئے پیسے لئے جا رہے ہیں، بلکہ گھنٹوں ان کو دھوپ میں کھڑا کیا جا رہا ہے، تو آپ ان چیزوں کا immediately نوٹ لیں، میں چاہتا ہوں کہ اس حکومت کو اچھا نام آئے، آپ نے اچھا بجٹ دیا، کافی اچھا بجٹ دیا اور اس کو spend کرنے کی آپ کی اور چیف منسٹر صاحب کی نیت ہے، آپ نے بار بار کہا ہے کہ ہم اچھی نیت سے کام کر رہے ہیں تو میں چاہتا ہوں کہ ان areas کو address کیا جائے۔ اور صاحب، جہاں پر Prime Minister's 15 Point Programme کی بات ہے، ہم نے پچھلے بجٹ میں بھی کہا تھا اور اس بار بھی کہہ رہے ہیں کہ IAS Officer کو ایک Nodal Agency بناتے ہوئے 15 Point Programme جو مرکزی حکومت کا ہے، اس کو implement کرنے کے لئے ایک focussed طریقہ سے ایک آفیسر کو رکھا جائے گا تو he will monitor all these various schemes. یہاں پر مرکزی حکومت کی دس ایسی اسکیمس ہیں جن میں 15% physical targets, financial allocations ان تمام چیزوں کو meet کرنے کے لئے وہاں پر اقلیتوں کے لئے بجٹ earmark کیا گیا ہے۔ تو ان چیزوں کو دیکھنے کے لئے، ان چیزوں کو implement کرنے کے لئے اگر یہاں پر کوئی mechanism ہی نہیں ہوگا، تو پھر یہ 15 Point Programme کاغذ پر ہی رہ جائے گا۔ پچھلی حکومت کو بھی ہم نے یہ بار بار کہا تھا کہ IAS Officer کا تقرر کیا جائے اور ان کے ذریعہ ان تمام چیزوں کو monitor کیا جائے۔ میں خاص طور پر Finance Minister صاحب سے کہتا ہوں کہ صاحب، برائے مہربانی آپ اس میں ایک IAS Officer کو 15 Point Programme کو monitor کرنے کے لئے اور دوسری اسکیمس کو monitor کرنے کے لئے جہاں جہاں problems آتے ہیں، appoint کریں، اور ساتھ میں city کا سوال ہے صاحب، GHMC limits کا، یہاں پر آج کل مسلسل جو tax collection کا شہر میں ایک drive چل رہا ہے، میں اس کے تعلق سے آپ کو specifically کہنا چاہتا ہوں کہ GHMC میں تمام کام رکے ہوئے ہیں، جتنے محکمے ہیں، چاہے وہ Engineering Wing ہو، Town Planning Section ہو، چاہے دوسرے سیکشن ہوں، یہ تمام اسٹاف کو tax collection میں لگا دیا گیا ہے اور وہ بھی اس طریقہ سے کہ abnormal increase کرکے taxes کے Demand Notices بھیجے جا رہے ہیں، اور سختی سے کاروباروں کو بند کرکے، سیل کرکے دوکانوں سے ٹیکس وصول کیا جا رہا ہے، میں اس کی شدید مذمت کرتا ہوں صاحب۔ میں اپنی پارٹی کی طرف سے اس قسم کا ٹیکس کلکشن، جس کا 1,000 ٹیکس تھا، اس کو بڑھا کر اس سے 15,000-20,000 لیا جا رہا ہے صاحب۔ یہ کون سے assessment کے تحت کیا جا رہا ہے، میں یہ پوچھنا چاہتا ہوں۔

(At that point of time, Sri K.R. Amos, the Panel Chairman chaired the House.)

کہا کہ Respondents shall not evict the Petitioners from any portion of the land allotted to them through specific orders. یہ ہائی کورٹ کا آرڈر ہے صاحب، اس کے خلاف وہاں کے Collector, Joint Collector, Tahsildar and Municipal Commissioner اور پھر Superintendent of Police, ان تمام لوگوں کو رات کے اندھیرے میں bulldoze کرکے ان کو بے گھر کر دیا، میں حکومت سے مطالبہ کرتا ہوں کہ specific orders کا violation کرنے کی بناء پر کمشنر بلدیہ کے خلاف ایکشن لینا چاہئے اور ان غریب لوگوں کو جن کا روزگار چھین لیا گیا ہے، ان کو فوراً restore کرنا چاہئے، یہ وقف کی جائیداد ہے صاحب، یہ کوئی private property نہیں ہے صاحب۔ یہاں پر specific orders رہنے کے بعد اس طریقہ کا کام کیا گیا، میں اس کی شدید مذمت کرتا ہوں اور احتجاج کرتا ہوں اور ساتھ میں ہم کو جو grant in aid میں جو amount دیا گیا ہے، اور پھر مختلف provisions بنائے گئے ہیں جیسے شادی مبارک اسکیم، آپ نے اس میں ہمارے مطالبہ پر کچھ conditions کو relax کیا ہے صاحب۔ جہاں تک Birth Certificate کی بات تھی، تو Birth Certificate میں relax کرکے دوسرے means جو آئی ڈی کارڈ ہوتا ہے، آدھار کارڈ ہوتا ہے، ووٹر آئی ڈی، ان تمام چیزوں کو date of birth کے لئے اس میں include کیا گیا، ہم اس کا شکریہ ادا کرتے ہیں۔ ساتھ میں bankable schemes میں پچھلی بار 95 کروڑ روپے آپ نے بجٹ میں allocate کیا تھا، لیکن اس میں فارمس نہ آنے کی وجہ سے ہم نے مطالبہ کیا تھا تو بتایا گیا کہ اس میں 15 دن بڑھائے گئے ہیں، ہم اس کے لئے بھی حکومت کے شکر گزار ہیں اور پھر اسی طریقہ سے شادی مبارک اسکیم میں بھی کافی scope ہے، کئی غریب لوگ بھی اس میں apply کرنا چاہتے ہیں تو اس کے rules کو خاص طور پر کلکٹرس کے ذریعہ MROs کو instructions دئے جائیں کہ income certificates کے لئے اتنے applications ہیں، ان کو جلد سے جلد clear کیا جائے، اور یہ دو دن جو بچے ہوئے ہیں، اس میں maximum صاحب جتنے کر سکتے ہیں، جتنے apply کئے ہیں، ان تمام کو income certificate دیتے ہوئے اس اسکیم میں شامل کریں۔ اسی طریقہ سے پنشن میں کئی جگہوں پر کئی applications pending ہیں صاحب۔ خاص طور پر جو شہر کے منڈل آفیسس ہیں، ان تمام کو میں کہتا ہوں کہ clearance کریں اور اسی سال کے پنشن میں شامل کریں۔ اور آپ نے جو مجھے موقع دیا کہ میں Appropriation Bill پر بات کروں، میں اپنی پارٹی کی طرف سے اس بل کو support کرتا ہوں، حکومت کے اس بل کو support کرتے ہوئے رخصت ہوتا ہوں۔ شکریہ۔

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి: (మైకు లేకుండా) ఆమోస్‌గారూ, తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత మిమ్మల్ని అక్కడ చూడడం చాలా సంతోషంగా ఉంది. మీరు కాంగ్రెస్ పార్టీకి చెందిన వారైనా, టెక్నికల్‌గా ఏదైనా కూడా మిమ్మల్ని ఆ స్థానంలో చూడడం చాలా ఆనందంగా ఉంది.

(At that point of time, the Hon'ble Chairman resumed the Chair)

3.20 మ. శ్రీ నాగపురి రాజలింగం: అధ్యక్షా, ప్రాంతీయ దురభిమాన శక్తులతో పోరాటం చేసి ప్రత్యేక రాష్ట్రం తీసుకువచ్చేందుకు ప్రయత్నం చేసిన గొప్ప వ్యక్తుల నేతత్వంలో రెండవ అప్రాప్రియేషన్ బిల్లు మీద నేను మాట్లాడవలసిన పరిస్థితి కల్పించినందుకు చాలా సంతోషిస్తున్నాను.

అధ్యక్షా, మన భారతదేశాని కన్నా మూడు వంతుల పెద్దదేశమైన చైనా దేశాన్ని మావో గారు లాంగ్ మార్చ్ ద్వారా విముక్తి చేసిన పద్ధతిలో మన పది జిల్లాలు గల తెలంగాణా ప్రాంతం దోపిడీ అభివృద్ధి నిరోధక ప్రాంతీయ దురభిమాన శక్తుల నుండి విముక్తి చేయడానికి మన నవ తెలంగాణా నిర్మాత శ్రీ కె.చంద్రశేఖర్ రావు గారు అపర చాణక్యుడు మరియు స్థితప్రజ్ఞుడు.

2001వ సంవత్సరంలో "తెలంగాణ రాష్ట్ర సమితి" స్థాపించి దాదాపు 14 సంవత్సరాల పాటు ఎన్నో అవమానాలు భరించి కఠోర దీక్షతో తెలంగాణ ప్రాంతమంతా అన్ని మూలలా చిన్నపాటి లాంగ్ మార్చ్‌గా పర్యటించి ఈ 10 జిల్లాల యొక్క భూ భౌగోళిక పరిస్థితులను అవగాహన చేసుకున్నారు.

విముక్తి కలుగజేసిన నవ తెలంగాణా నిర్మాత శ్రీ కె.చంద్రశేఖర్ రావు గారి క్యాబినెట్ సహచరుడైనటువంటి శ్రీ ఈటల రాజేందర్ గారు ఈ ప్రాంతంలో ఉండే సకల జనులకు అన్ని విధాలా సమతుల్యం కలుగజేసే ఆలోచన కలిగి ఉండి, శ్రీ కె.సి.ఆర్ గారి ఆలోచనలకు అనుగుణంగా, దోపిడీకి గురయిన తెలంగాణా అభివృద్ధిని కాంక్షించి నవ తెలంగాణ నిర్మాణాన్ని దృష్టిలో పెట్టుకుని లక్షా పదిహేను వేల కోట్ల రూపాయలతో ఈ బడ్జెట్‌ను తయారు చేయడం మనకెంతో ముదావహం.

ఈ ప్రభుత్వ కార్యక్రమాలలో భాగంగా మొదటిసారిగా సమగ్ర సర్వే చేపట్టారు. సమగ్ర సర్వే తరువాత ఒక నిర్ణయానికి వచ్చి, అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను అమలు చేసి మన తెలంగాణా ప్రాంతాన్ని సమ సమాజ తెలంగాణాగా మార్చుకోవడానికి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. మొదటి విడతగా "ఆసరా" కార్యక్రమం చేపట్టారు. ఈ ఆసరా కార్యక్రమంలో పేద వర్గాలకు చెందిన వృద్ధులకు పింఛను రూ.200/- నుండి రూ.1000/-కి పెంచారు. అదే విధంగా వికలాంగులకు రూ.500/- నుండి రూ.1500/-లకు పెంచారు. బీడీ కార్మికులకు, చేనేత కార్మికులకు, గీత కార్మికులకు రూ.1000/-ల చొప్పున ఇస్తున్నందుకు చాలా సంతోషం. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ముదిరాజులు, కుమ్మరులు వృత్తిని కోల్పోయి వెనుకబడి ఉన్నారు. ఇటువంటి వృత్తులు వారిని కూడా కొంచెం దృష్టిలో పెట్టుకుని ఈ సమ సమాజ నిర్మాణంలో వారిని భాగస్వాములను చేయడానికి ఆలోచించాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

తరువాత ఆహార భద్రతా కార్యక్రమం. గతంలో ఒక రూపాయికి ఒక కిలో చొప్పున ఒక్కొక్కరికి నాలుగు కిలోల చొప్పున 20 కిలోల పరిమితం ఉండేది. కాని అది తొలగించి ఒక్కొక్కరికి 6 కిలోల చొప్పున 20 కిలోల సీలింగ్ తీసివేసి కుటుంబంలో ఎంతమంది సభ్యులు ఉంటే అంతమందికి వర్తింప చేసే పద్ధతి ప్రవేశపెట్టారు. అది కూడా ఈ సమాజానికి మేలు చేసే విధంగా ఉంది.

అధ్యక్షా, "మిషన్ కాకతీయ" అనే పథకం ద్వారా తెలంగాణాలోని అన్ని ప్రాంతాల్ని అభివృద్ధి చేయాలని చూస్తున్నారు. కాకతీయులు ఆ కాలంలో మన ప్రాంతంలో గొలుసు కట్టు విధానాల ద్వారా నీటి పరిస్థితిని మెరుగు పర్చుటకు చాలా కార్యక్రమాలు చేశారు. కాబట్టి వారి పేరుమీదగానే "మిషన్ కాకతీయ" పథకాన్ని చేపట్టారు. దానికి పెద్దలు శ్రీ తన్నీరు హరీశ్‌రావు గారి పేరులోనే వ్యవసాయ పరమైన ఆలోచన ఉంది. మనం వ్యవసాయంలో వరి చేనుకు నారు పోస్తాము. నారు పోసిన తరువాత తన్నీరు పెట్టడం అని ఉంటుంది. అలాగే వ్యవసాయ పరమైన కుటుంబం నుండి వచ్చిన వ్యక్తి కాబట్టి ఆయనకు భారీ నీటి పారుదల శాఖను కేటాయించారు. దాంతో వారికి ఈ కార్యక్రమం అప్పగించడం జరిగింది. ఈ కార్యక్రమం నిర్విఘ్నంగా కొనసాగేట్లు చూస్తున్నారు. 230 టిఎంసీల నీటిని నిల్వచేయడానికి నాటి కాకతీయులు ఏర్పాటు చేసిన చెరువులను పునరుద్ధరించడానికి ఈ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమం సంపూర్ణంగా విజయవంతం కావడానికి వర్షాలు పడడానికి కూడా మన గౌరవ ముఖ్యమంత్రి గారు ఒక ఆలోచన చేశారు.

వన సంరక్షణ కార్యక్రమంలో భాగంగా ప్రతీ నియోజక వర్గానికి, ప్రతీ గ్రామానికి సుమారు 120కోట్ల వృక్ష సంపదను పెంచి తద్వారా వనాలు ఉన్న చోటే వర్షాలు ఉంటాయి కాబట్టి వన సంపదను పెంచే కార్యక్రమం చేపట్టారు. దాని ద్వారా వర్షాలు అధికంగా పడి కాకతీయుల నాటి చెరువులు మిషన్ కాకతీయ ద్వారా

పునరుద్ధరించిన చెరువులు నిండుతాయి. భవిష్యత్తులో తెలంగాణా సస్యశ్యామలం, సుసంపన్నం కావడానికి ఈ కార్యక్రమం దోహద పడుతుందని ఆశిస్తూ, అలాగే చాలా కార్యక్రమాలు తలపెట్టిన సంగతి తెలుసు.

అలాగే తెలంగాణా ప్రాంతం ఎత్తైన దక్కన్ పీఠభూమిలో ఉంది. భూగర్భ జలం చాలా లోతుకు పోయిన కారణంగా ఫ్లోరైడ్ జలంతో ఇబ్బంది పడే పరిస్థితి ఉంది. నల్గొండ, వరంగల్ ప్రాంతాలలోని పిల్లల్లో అంగవైకల్య పరిస్థితులు ఏర్పడుతున్నాయి. దీనిని దృష్టిలో పెట్టుకుని సుమారు 15 సంవత్సరాలు క్రితం మన నవ తెలంగాణా నిర్మాత శ్రీ కె.చంద్రశేఖర్ రావు గారు సిద్ధిపేటలో ఎక్స్‌పర్‌మెంటల్‌గా ఆ నియోజకవర్గానికి ఫ్లోరైడ్ రహిత మంచినీటిని అందించే కార్యక్రమం చేపట్టారు. దానిని దృష్టిలో పెట్టుకుని ఇప్పుడు వాటర్ గ్రిడ్ ప్రోగ్రాంను శ్రీ కె.తారక రామారావు గారి ఆధ్వర్యంలో మొదలు పెట్టారు. ఈ పథకం ద్వారా ప్రజలకు ఫ్లోరైడ్ లేని మంచినీటిని అందించ తలపెట్టారు. నాలుగు సంవత్సరాలలో దీనిని అభివృద్ధి చేస్తానని చెప్పారు. ఎన్ని కోట్లు ఖర్చయినప్పటికీ ఒక్కసారిగా తెచ్చేది కాదు. సిద్దిపేట నియోజకవర్గంలో ఎక్కడికి వెళ్లినా కుంటి, గ్రుడ్డి, అవిటివారు లేనే లేరు. ఎందుకంటే గత 15 సంవత్సరాల నుండి ఫ్లోరైడ్ రహిత మంచినీటిని త్రాగుతున్నారు కాబట్టి అంగవైకల్య పరిస్థితిలేని సమాజం అక్కడ ఏర్పడింది.

అలాగే ఈ వాటర్ గ్రిడ్ ద్వారా తెలంగాణాలో ఫ్లోరైడ్ లేని నీటి ద్వారా ఆరోగ్యకరమైన తెలంగాణా నిర్మించేందుకు పథకం వేశారు. చాలా అదృష్టం. నల్గొండ లాంటి ప్రాంతాలలో ఉన్న పరిస్థితిని మార్చేందుకు 30 సంవత్సరాల నుండి పోరాటం చేస్తున్నాను. ఏమీ సాధించలేదు. అయితే రామాయణం అంత చరిత్ర ఉన్న ఈ బడ్జెట్ పుస్తకాల గురించి 10నిమిషాలలో ముగించాలంటే ఇబ్బందిగా ఉంటుంది. లోతుగా ఏమీ చర్చించడం లేదు. ఈ వాటర్ గ్రిడ్ పథకం కూడా చాలా మహత్తరమైనది.

ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలనే కాకుండా కాలమాన పరిస్థితులకు అనుకూలంగా ఇక్కడి పరిస్థితులకు అనుకూలంగా జనాలను ఏవిధంగా అభివృద్ధి పథంలో నడిపించాలనే ఆలోచనలతో కార్యక్రమాలు చేపట్టారు. అదేవిధంగా "కళ్యాణ లక్ష్మీ"పథకం ద్వారా హరిజన, గిరిజన పిల్లలకు వివాహం చేసేటప్పుడు ఇబ్బందులు రాకుండా చేయడం జరిగింది. మైనారిటిలకు కూడా షాదీ ముబారక్ కార్యక్రమం చేపట్టడం జరిగింది. వెనుక బడిన తరగతుల వారు మహానికృష్ట పరిస్థితులను అనుభవిస్తున్నారు. వారికి కూడా ఈ కళ్యాణలక్ష్మీ పథకం వర్తింప చేసి మంచి సమాజం ఏర్పడే విధంగా తోడ్పడాలని గౌరవ ఆర్థిక మంత్రి వర్యులకు తెలియజేసుకుంటున్నాను.

అదేవిధంగా, తెలంగాణాను సమ సమాజ తెలంగాణాగా మార్చడానికి గౌరవ ముఖ్యమంత్రి గారు అన్ని విధాలా రాజకీయ రాగద్వేషాలకు అతీతంగా పార్టీలన్నింటినీ కలుపుకుని గొప్ప తెలంగాణాన్ని నిర్మించుకుంటున్నాము. కఠోర దీక్షతో తెలంగాణాను ఇచ్చిన సోనియాగాంధీ గారిని కూడా ప్రసంగంలో ఒకసారి గుర్తు చేసుకోవడం చాలా మంచిగా అనిపించింది. పార్టీలకు అతీతంగా అందరం కూడా తెలంగాణ నిర్మాణంలో పనిచేయాలని మనవి చేస్తున్నాను.

మన మిత్రులు కొంతమంది ఉన్నారు. విషకౌగిలి, కడుపులో కత్తెర్లు, నోట్లో బెల్లాలతో శాంపిల్ కార్యక్రమాల బాపతి వారున్నారు. ఆ శాంపిల్ కార్యక్రమాల బాపతి వారు లేకుండా కూడా అవుతుంది. కానీ, అటువంటి వారు పద్ధతి మార్చుకోవాలి. ఈ నవ తెలంగాణా నిర్మాణంలో అందరూ కలిసిరావాలని ఆశిస్తున్నాను. మార్చి 29వ తేదీకి నా పదవీకాలం ముగుస్తోంది. నేను కూడా one of the Telengana sufferers. నేను 2000వ సంవత్సరంలో 40మంది తెలంగాణా కాంగ్రెస్ ఎమ్మెల్యేలతో సంతకాలు పెట్టించి తెలంగాణా మూవ్‌మెంట్ మొదలు పెట్టాను. ఆ తెలంగాణ కంపు, కంపని నన్ను అన్నివిధాలా ఇబ్బంది పెట్టారు. 2004లో నా సిట్టింగ్ ఎమ్మెల్యే టికెట్‌ని అమ్ముకున్న పరిస్థితి ఉంది. అప్పుడు పాలకపక్షంలో ఉండి కూడా ప్రతిపక్షంగా ఇబ్బందులు పడ్డ పరిస్థితులున్నాయి. కాబట్టి చెప్పవలసిన పరిస్థితి ఏర్పడింది. ఏదేమైనా శ్రీ కె.చంద్రశేఖర్ రావు గారి నాయకత్వంలో ఈ తెలంగాణా అభివృద్ధి పథంలో నడుస్తోంది. నవతెలంగాణా ఏర్పడుతుందని ఆశిస్తూ, ఈ అవకాశం కల్పించిన మీకు కృతజ్ఞతలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి (మైకు లేకుండా) : అధ్యక్షా, టికెట్ అమ్ముకున్నారనే పదం రికార్డులోంచి తొలగించాలని కోరుతున్నాను. పెద్దాయన ఏదో ఆవేశంలో మాట్లాడారు. అది మంచిది కాదు. వారికి మంచి జరగాలి, అనుభవజ్ఞులు, తెలంగాణాలో ఎప్పుడూ కూడా ప్రోత్సాహం అందించాము. కానీ, వారి పదవీకాలం రెండు రోజులతో ముగుస్తుండంతో కొద్దిగా ఆవేశపడ్డారు. రాబోయే రోజులలో వారికి మంచి జరగాలి. దయచేసి ఆ పదం తీసేయాల్సిందిగా కోరుతున్నాను.

جناب پیر شبیر احمد(Janab Peer Shabbir Ahmed): جناب چیرمین صاحب! آپ نے مجھے بات کرنے کے لئے وقت دیا۔صاحب اقلیتوں کے لئے جو بجٹ دیا گیا ہے، میں اس کا خیر مقدم کرتا ہوں۔ہمارے ساتھی نا گیشور صاحب اور الطاف صاحب نے جو کہا ہے، میں اس کی تائید کرتا ہوں کہ آپ نے ایک ہزار کروڑ دیا،لیکن میں یہ کہنا چاہتا ہوں کہ آپ نے اس کو last moment پر دیا۔میرا ایک مطالبہ ہے کہ تین تین مہینوں میں تین سو، تین سو کروڑ دے کر اس کو بارہ مہینوں میں تکمیل کیا جائے۔اقلیتوں کو جو پیسہ وصول ہو سکتا ہے، یہ نہیں کہ last moment پر دیا جائے جس سے پتہ بھی نہیں چلتا کہ کیا ہے،اور دوسری بات یہ ہے کہ ہمارے سی ایم صاحب نے اسمبلی میں بھی کہا کہ ہم 12% تحفظات دیں گے۔ہمیں امید ہے کہ مسلمانوں کو 12% تحفظات ملیں گے۔ہو سکتا ہے کہ ہم اس میں ہمارے لوگوں کو time bound کریں ،ٹائم کے تحت جو بھی کمیشن رکھا گیا ہے ،اس کمیشن کو ٹائم کے حساب سے

[illegible]

ہزار تو ایسے تھے جو کئی سال سے جیل میں تھے جن کو نہیں چھڑایا جا رہا تھا۔حکومت ان کے سلسلہ میں نظر ثانی کرے اور ان کی طرف دیکھے۔اور آخری بات یہ ہے کہ ہم نے ظیفہ کے لئے کہا تھا، وظیفے دئے جا رہے ہیں، بہت اچھی بات ہے، آپ نے ہزار، ڈیڑھ ہزار کیا، سب کچھ کیا وظیفوں میں، اور بیڑی ورکروں کے لئے بھی کیا۔میں نے اس سے پہلے بھی کہا کہ حمال بھی ہیں، حمالوں کو بھی وظیفہ دیا جائے، حمال بھی کافی محنت کرتے ہیں، لیکن ان کو وظیفہ نہیں دیا جاتا ۔ان کو بھی دیا جائے۔آپ نے مجھے وقت دیا صاحب، بہت بہت شکریہ۔

శ్రీ కర్నె ప్రభాకర్‌: అధ్యక్షా, మీరు ఇచ్చిన సమయంను వినియోగించుకుని పరిమితంగా మాట్లాడుతాను. ద్రవ్యవినిమయ బిల్లు మీద మాట్లాడడానికి అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు. సరిగ్గా 12 రోజుల క్రితం శ్రీ ఈటెల రాజేందర్ గారి ఆధ్వర్యంలో ఈ బిల్లు ప్రవేశపెట్టడం జరిగింది. మాకు ఆ రోజు ధన్యవాదాలు తెలిపేందుకు అవకాశం వచ్చింది. మాట్లాడాము. మాట్లాడిన తరువాత టిఆర్ఎస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, ప్రజాప్రతినిధులకు ఒక లక్ష్యం ఉంది. చేస్తున్న పని సరైనదా కాదా అని గ్రామీణ ప్రాంతాలకు వెళ్లి చూస్తాము. ఈ మధ్య అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్నప్పుడు శాసన పరిషత్తుకు నాలుగు రోజులు సెలవు ప్రకటించారు. ఈ సెలవుల కాలంలో మేము గ్రామీణ ప్రాంతాలలో పర్యటించినప్పుడు తెలంగాణా ప్రజానీకం మొత్తం బడ్జెట్ పైన సర్వత్రా హర్షం వ్యక్తం చేశారు.

ఇది మా పేదల బడ్జెట్, గతంలో పాలించిన ఏ ప్రభుత్వం కూడా ఇటువంటి బడ్జెట్‌ను ప్రవేశపెట్టలేదు అంటున్నారు. ఎప్పుడైనా సరే యాచించే పరిస్థితే ఉండేది. ఎప్పుడైనా సరే ప్రాజెక్టులకు సంబంధించిన విషయం వస్తే అడుక్కునే పరిస్థితి ఉండేది తప్ప ఆత్మగౌరవంతో మా ప్రాంతం అభివృద్ధి జరగాలి అని బడ్జెట్ ప్రవేశ పెట్టిన ప్రభుత్వాలు లేవు అనే మాట సర్వత్రా అన్ని వర్గాల నుండి వినిపించింది. రాజకీయ పరంగా సభలో ఉన్న ఒకరిద్దరు మిత్రులు వ్యతిరేకించి, ప్రభుత్వాన్ని ఇరకాటంలో పెట్టాలని పెట్టి ఉంటే ఉండచ్చు. కానీ, ప్రజలు మాత్రం చాలా సంతోషంగా ఉన్నారు.

ఈ 58 సంవత్సరాల కాలంలో ఏ ఒక్కరోజు కూడా 18వేల కోట్లకు మించి బడ్జెట్ ఉండేది కాదు. కానీ పేదింటి పెద్దబిడ్డ శ్రీ ఈటల రాజేందర్ గారు ప్రవేశపెట్టిన బడ్జెట్ గతంలో లక్షకోట్లకు పైగా ఉంటే ఇప్పుడు లక్షా పదిహేను వేల కోట్ల బడ్జెట్ ప్రవేశపెట్టారు. ఎక్కడికి వెళ్లినా అభినందనలు, ఆశీర్వాదాలు లభిస్తున్నాయి. అటువంటి బడ్జెట్ ప్రవేశపెట్టిన రాజేందర్ గారికి మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

3.40 ప. అధ్యక్షా, అవకాశం వచ్చినప్పుడు కూడా ఎన్నడూ నల్గొండ జిల్లా ప్రజల ఆకాంక్షలు నెరవేర్చని ప్రభుత్వాలు గతంలో ఉండేవి. మరి మన ముఖ్యమంత్రిగారు గతంలో ఒక ఉద్యమకారుడిగా, ఒక సామాజిక కార్యకర్తగా ఉన్నటువంటి సందర్భంలో వారు ప్రజలు పడుతున్న కష్టాన్ని స్వయంగా చూసినటువంటి అనేక సందర్భాలలో, బహిరంగ సభలలో, చలించిపోయి, కన్నీళ్లు పెట్టుకున్న సందర్భాలున్నాయి అధ్యక్షా. వారు ఏడ్చినటువంటి సందర్భాలు మేము స్వయంగా చూశాము. దానిని దృష్టిలో పెట్టుకునే ఈ రోజు SLBCలో భాగమయినటువంటి సొరంగ మార్గం ద్వారా నాలుగువేల క్యూసెక్కుల నీళ్లు వచ్చే అవకాశముంటే, మూడువేల క్యూసెక్కులు జూరాల,పాకాల కావచ్చు, నక్కల గండి కావచ్చు. మొన్న ఉగాది రోజున ముఖ్యమంత్రిగారు నక్కలగండికి శంఖుస్థాపన చేసినప్పుడు మా నల్గొండ జిల్లా ప్రజలందరూ కూడా మా జీవితాల్లో వెలుగు నిండుతుందని, నిర్వేదంగా సాగుతున్న వారి బ్రతుకులు మారిపోతాయనేటటువంటి సంతోషకరమైనటువంటి పరిస్థితి అక్కడ కనిపించింది. అదేకాదు. పదిహేడు లక్షలమంది వలసలకి కారణమైనటువంటి మహబూబ్‌నగర్ కరువు. ఇవ్వాళ జూరాలపాకాల ప్రాజెక్టు ద్వారా అక్కడ కూడా లాభం జరిగే అవకాశం కలిగింది.

అధ్యక్షా, ఇక్కడున్న పెద్దలందరికీ తెలుసు. ఏ ఒక్కరోజయినా తెలంగాణ గుళ్లని గుళ్ల పద్ధతిలో చూడలేదు. ముఖ్యమంత్రిగారు చాలా సందర్భాలలో ప్రాజెక్టుల గురించి చెబుతూ, మాట్లాడుతుంటారు వైష్ణవ ఆలయాలు, శివాలయాలు అని. తెలంగాణలో ఉన్నటువంటి ఆలయాలన్నీ శివాలయాలుగా మారిపోయాయి. వాటిని ఏ ఒక్కరోజు పట్టించుకోలేదు. యాదగిరిగుట్ట దేవుడు ధర్మంతోటి పెరిగినట్లు ఉందే తప్ప, ఆ ధర్మంతోనే నడిచింది తప్ప, ఏ ఒక్కరూ అభివృద్ధి చేసిన పాపాన పోలేదు. అక్కడ వచ్చిన హుండీ డబ్బులతోనే నిర్మాణాలు జరిగాయి తప్ప, ఏ ఒక్క ప్రభుత్వం కూడా పట్టించుకోలేదు. మరి ఇవ్వాళ తెలంగాణలో కూడా ధర్మసంస్థాపన జరగాలని, అభివృద్ధి జరగాలని, వందకోట్ల రూపాయలు కేటాయించడమంటే యావత్ తెలంగాణ ప్రజలు, భక్తులందరూ కూడా ఆర్థికమంత్రిగారికి, ముఖ్యమంత్రిగారికి మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియచేస్తా ఉన్నారు. అదే కాకుండా నల్గొండ జిల్లాలో నిమ్స్ హాస్పిటల్ పెట్టాలని రెండు దశాబ్దాల పోరాటం ఉంది అధ్యక్షా. ఎందుకంటే నల్గొండ జిల్లాలో అనేక రకమయినటువంటి అనారోగ్య పరిస్థితులు ఉన్నాయి. అప్పుడు ముఖ్యమంత్రిగారు పెద్దమనసుతో నిమ్స్ కాదు, విభజనలో భాగంగా మన రాష్ట్రానికి వచ్చినటువంటి AIMSనే నల్గొండలో పెడతామని ప్రకటించినందుకు మా జిల్లా ప్రజల తరఫున ధన్యవాదాలు తెలియచేసుకుంటున్నాను. అలాగే సినిమాటొగ్రఫీ మంత్రిగారు శ్రీ తలసాని శ్రీనివాస యాదవ్‌గారు మా రాచకొండ ప్రాంతాన్ని పర్యాటకకేంద్రంగా తీర్చిదిద్ది, అభివృద్ధి చేస్తామని చెప్పారు. సంస్థాన్ నారాయణ్‌పూర్ నల్గొండ జిల్లాలో ఉంది. అక్కడ ఫిల్మ్ సిటీని డెవలప్ చేస్తామని చెప్పారు. నిజానికి ఇది చారిత్రక నేపథ్యం ఉన్నటువంటి ప్రాంతం. సింగభూపాలుడు ఏలినటువంటి మా ప్రాంతాన్ని ఫిల్మ్ సిటీగా చేస్తామని మంత్రిగారు చెప్పడం, అంతకంటే ముందు ముఖ్యమంత్రిగారు కూడా రాచకొండ ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తామని చెప్పారు. ఈ సందర్భంలో కేసిఆర్ గారికి, మంత్రిగారికి, భవిష్యత్ బడ్జెట్‌లో రాచకొండకి నిధులు కేటాయించే విధంగా చర్యలు తీసుకోవలసిందిగా ఆర్థికమంత్రిగారికి మనస్ఫూర్తిగా విజ్ఞప్తి చేస్తున్నాను. చివరిగా అధ్యక్షా, మా మిత్రుల దగ్గరనుంచి ఈ వేళ అనేక ఆదర్శాలు నేర్చుకున్నాము. అనేక మంచి విషయాలు తెలుసుకున్నాం. వారిని చూస్తుంటే ఎంతో గొప్పగా, గౌరవంగా ఉంటుంది. ఎంతో హుందాగా ఈ సభలో కనిపించిన పదిమంది మిత్రులు ఈ రోజు రిటైర్ అవుతున్నందుకు బాధగా ఉంది. అవకాశం కలిగితే వారు మళ్లీ ఈ సభకు రావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. ఇంత గొప్ప బడ్జెటు ప్రవేశపెట్టినటువంటి ఆర్థిక మంత్రిగారికి, ముఖ్యమంత్రిగారికి ప్రత్యేక ధన్యవాదాలు నల్గొండ జిల్లా ప్రజల పక్షాన తెలియచేసుకుంటూ, సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ సభావత్ రాములు నాయక్ (నామినేటెడ్): అధ్యక్షా, ఈ బడ్జెటు పై ప్రసంగించే అవకాశం కల్పించినందుకు నా ధన్యవాదాలు తెలియచేసుకుంటున్నాను. ఇది ఎప్పుడూ చూడని బడ్జెటు. అరవై సంవత్సరాలలో , సమైక్య రాష్ట్రంలో, సమైక్య పాలకుల తోటి, అనేక బడ్జెట్‌ల గురించి పేపర్లలో చదివాను. కాని ఇటువంటి బడ్జెటు ఎప్పుడన్నా వస్తదా అని కలలు కూడా కనలేదు. ఈటల రాజేందరన్న మాట్లాడుతూ ఉంటే మా జ్యోతీరావు పూలే, ఇక్కడ మాట్లాడు తున్నంత ఫీలింగ్ కలిగింది. మొదట నేను భయపడ్డాను అధ్యక్షా. 29వ రాష్ట్రం. కొత్త బడ్జెటు, మరియు అన్న ఆర్థిక మంత్రి కొత్తగా ఉన్నారు. మరి ఏం బడ్జెటు ప్రవేశపెడతారో, ఏమిటో అనుకున్నాను. కాని ఈటల రాజేందరన్న ఫస్టు బడ్జెటు ఇక్కడ చదువుతూ ఉంటే, ఇంత బ్రహ్మాండమైన బడ్జెటు ఎక్కడా చూడలేదనే భావన కలిగింది. తరువాత మొన్న మా కడియం శ్రీహరిగారు ఇక్కడ బడ్జెటు చదువుతూ ఉంటే, ఒక దళిత బిడ్డ, మేము ఎప్పుడూ ఎదురుచూడని అవకాశం అరవై సంవత్సరాల తరువాత ఇప్పుడు వచ్చింది. శ్రీ కడియం శ్రీహరి గారు బడ్జెటు చదువుతూ ఉంటే బాబూ జగ్‌జీవన్‌రాం, బాబాసాహెబ్ అంబేద్కర్ లాగా కనిపించింది.

ఈ బడ్జెటు చూస్తూ ఉంటే ఎంత బ్రహ్మాండమయిన బడ్జెటు అనిపించింది. ఇది ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీల బడ్జెట్. అగ్రవర్ణాల వారిలో "బిలో పావర్టీ లైనుకి" చెందిన వారి బడ్జెటు. అలాగే మిషన్ కాకతీయ. ఈ రోజు ఉదయమే చర్చలు జరిగాయి. నీటి దప్పిక, ఆకలి మంటలు తెలిసిన వారికే అర్థమవుతాయి ఆ బాధలేమిటో. గిరిజనులు ఏమి అడుగుతున్నారు అధ్యక్షా ? మాకు నడవడానికి రోడ్డు ఇవ్వండి, తాగడానికి మంచినీరివ్వండి, చదువుకోవడానికి వెలుతురివ్వండి అని ఈ అరవై సంవత్సరాలనుంచి మేము అడుగుతున్నాము. సమైక్య పాలనలో ఎవరైనా పెద్దమనుష్యులు వస్తే, ప్రపంచ బ్యాంకు ఛైర్మెన్ వస్తే, బిల్ క్లింటన్ వస్తే, మా గిరిజనుల నృత్యాలు అవసరమైనాయి కాని, వారి అభివృద్ధి జరగలేదు. ఈ రోజు ఎంత మంచి బడ్జెటు అంటే చాలామంది చెప్పారు. SC,ST, దళితులకి మూడు ఎకరాల భూమి, కళ్యాణ లక్ష్మి పథకం గురించి అసలు ఎప్పుడన్నా ఆలోచించారా? యాభై ఒక్కవేల రూపాయలు ఇవ్వాళ SC,ST, మైనారిటీల పిల్లల పెళ్లిళ్లకు వస్తుందంటే అది గొప్ప వరం. పనిచేసే ముఖ్యమంత్రి, పనిచేసే ప్రభుత్వం, పనిచేసే మంత్రులు మా టీంలో ఉన్నారు. అది చూసి, మరి ఈరోజు జరుగుతున్న అనేక అభివృద్ధి కార్యక్రమాల గురించి ఎంత చెప్పినా తక్కువే. ఈ రోజు తాండాలను గ్రామపంచాయతీలుగా చేస్తారని ఎప్పుడన్నా అనుకున్నామా? ఏప్పుడన్నా ఎన్నికలొస్తే, సమైక్య పాలకులు ఎన్నికల ముందు తాండాలకి పెళ్లి, ఆ తాండాలో ఒక పెద్ద మనిషిని నాయకుడిని చేసి, భుజం మీద చేయివేసి, నాయక్ సాబ్ నువ్వు ఎట్లా ఉన్నావు? అంటే సార్ మాకు తాగడానికి నీళ్లు ఇవ్వమంటారే తప్ప, మాకు వంద కోట్లు లోన్ ఇప్పించుమని అడగలేదు. కాని తాగడానికి నీళ్లు, నడవడానికి బాట, అని కోరితే, నాయక్ సాబ్ ఈ ఎన్నికల్లో మాకు గెలిపియ్యండి, తరువాత చూస్తామని ఓట్లు దండుకున్నారు తప్ప, ఎక్కడా అభివృద్ధి జరగలేదు.

ఈ రోజు అధ్యక్షా, సేవాలాల్ మహారాజ్ ఎవరికన్నా తెలుసా? సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలు జరుపుమంటే ఈ సేవాలాల్ ఎవరనే పద్ధతిలో మాట్లాడారు. అరవై సంవత్సరాల కాలంలో నలభై సంవత్సరాలు కాంగ్రెసు, ఇరవై సంవత్సరాలు తెలుగుదేశంకి ఓట్లు వేసాము. కాని ఈ రోజు సేవాలాల్ మహారాజ్ జయంతికి ఒక కోటి రూపాయలు కేటాయించిన ఘనత ఈ ప్రభుత్వానిదే అని మనవి చేసుకుంటున్నాను. బంజారాహిల్స్‌లో ఒకరెండువందల గజాల జాగా ఇవ్వండి, మేము బంజారా భవన్ కట్టుకుంటామంటే, అడగడానికే వీలు లేదన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో ముఖ్యమంత్రిగారు మేముగనుక ఎన్నికల్లోగెలిస్తే ఒక ఎకరా భూమి ఇస్తామని చెప్పడం జరిగింది. అలా చెప్పిన ప్రకారమే మాకు ఎకరా భూమి ఇవ్వడం జరిగింది అధ్యక్షా. నేను మీ ద్వారా ప్రభుత్వానికి ఒక సూచన చేయదలచుకున్నాను. Tanda Development Corporatrion అని ఒకటి ఏర్పాటు చేయండి. మన పక్కనున్న కర్నాటక రాష్ట్రంలో ఇదే విధంగా Tanda Development Corporation ని పెట్టడమే కాకుండా, ఒక కోటి రూపాయలు కేటాయించడం జరిగింది. ఆ ప్రకారమే మన దగ్గర కూడా అలాంటి కార్పొరేషన్ పెట్టాలి. అలాగే సేవాలాల్ మహారాజ్ జయంతిని సెలవు దినంగా ప్రకటించాలని చాలా మంది గిరిజనులు డిమాండ్ చేస్తున్నారు.

అలాగే మిషన్ కాకతీయ. మీకు తెలుసు అధ్యక్షా. ఎక్కడ చెరువులు కనిపిస్తే అక్కడ కబ్జా. ఎక్కడ చెరువులు కనిపిస్తే అక్కడ బిల్డింగులు, కాంప్లెక్సులు. ఈ విధంగా మిషన్‌కాకతీయ వచ్చినప్పటి నుండి ఎవరూ చెరువుల జోలికి పోవడం లేదు. మంచి బడ్జెటును ప్రవేశపెట్టారు. ఇందులో మంచి అధికారుల టీం కూడా ఉంది. నాగిరెడ్డిగారు , రామకృష్ణగారు, మరియు శివశంకర్ వంటి సీనియర్ అధికారులు ఈ బడ్జెటు కొరకు రాత్రింబవళ్లు కష్టపడి, అన్నకు అండదండగా ఉండి, ఈ బడ్జెటును తయారుచేసారు. అలాగే చివరగా సినిమాటోగ్రఫీ మంత్రిగారితో కలిసి ఈ మధ్య ఒక ఫంక్షనుకు పోతే నేను చూడడం జరిగింది. తెలంగాణకు చెందిన కళాకారులు చాలా దుఃఖంతో ఉన్నారు. ఒక సినిమా తయారుకావాలంటే లైట్‌మెన్, మేకప్‌మెన్, ఫైటర్ ఇలా అందరూ కలిసి పని చేస్తేనే సినిమా తయారవుతుంది. అటువంటి సినిమారంగంలో కూడా ఎస్‌టి లకు 12% రిజర్వేషన్ కల్పించవలిసిందిగా విజ్ఞప్తి చేస్తూ, ఈ అవకాశం ఇచ్చిన మీకు, గౌరవ సభ్యులు అందరికీ కృతజ్ఞతలు తెలుపుతూ, ముగిస్తున్నాను.

శ్రీ డి. రాజేశ్వర రావు (నామినేటెడ్): అధ్యక్షా, మొట్ట మొదటిసారి అప్రాప్రియేషన్ బిల్లు పైన మాట్లాడే అవకాశ మిచ్చినందుకు కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను. మాకు రాకరాక అవకాశమొచ్చింది. అందరికేమో ఎక్కువ టైమిస్తారు. మా దగ్గరకు వచ్చేసరికి ఐదునిముషాల్లో ముగించమంటారు. మాట్లాడవలసిన శక్తి అంతా పొద్దున్నే పోయింది. ఇంతకుముందు మాట్లాడిన సోదరుడు చాలా క్లుప్తంగా మాట్లాడినాడు. ఇద్దరం ఒకే సామాజిక వర్గానికి చెందినవారము. ఈ సభలో దళిత నాయకుడు, ఉపముఖ్యమంత్రిగారు బడ్జెటును ప్రవేశపెట్టడం, చాలా సంతోషం. ఎందుకంటే ఒక దళిత బిడ్డ ఇన్ని సంవత్సరాల చరిత్రలో బడ్జెటును ప్రవేశపెట్టడం SC వాళ్లు చాలా సంతోషపడ్డారు. దానికి రూపుదిద్దిన వారు ఆర్థికమంత్రిగారు. ముఖ్యమంత్రిగారి ఆదేశానుసారంగా ఈ రోజు బడ్జెటును పెట్టడం జరిగింది. ఈ రోజు బడ్జెటు లక్షా, పదిహేను వేల కోట్లు. ఎన్నడూ ఊహించలేదు. కనీవినీ ఎరగని

బడ్జెటు ఇది. ఇక్కడ బడ్జెటు ప్రవేశపెట్టినప్పుడు, గ్రామాలలోగాని, పట్టణాలలో గాని, ప్రతివాళ్లు టి.వి.లకు అంటుకొని పోయారు. పేపర్లో ప్రతి అంశాన్ని చదువుతూ వారు ఎంత సంతోషపడుతున్నారంటే నేను ఎన్నడూ కూడా ఇటువంటి బడ్జెటుని చూసి ఎరుగను. ముఖ్యమంత్రిగారు బీదవారి సంక్షేమం కోసం ఆదుర్దా పడే వ్యక్తి. చెప్పడమే కాదు, ఆచరణలో పెట్టిన ముఖ్యమంత్రి మన కేసీఆర్ గారు అని మనవి చేస్తున్నాను.

ఈ రోజు ఎస్‌సిలకు వెయ్యి కోట్ల రూపాయలతో మూడు ఎకరాల భూమి, ఇది ఎవ్వరూ కూడా ఊహించి ఉండరు. ఆ భూమిని వారు సాగుచేసుకోడానికి కరెంటు, బోరు వంటి అన్ని రకాల వసతులు కల్పించారు. ఎస్.సి. ఎస్.టి. జనాభాలో ఎక్కువ మంది పదవ తరగతి చదువు వరకే పరిమితమవుతున్నారు. వారికి చదువుకునే పరిస్థితి చాలా కష్టంగా ఉంటుంది. ఈ రోజు బడ్జెటులో ఎస్.సి. ఎస్.టిలకు మేలు జరిగే పథకాలు అనేకం పొందుపరచడం జరిగిందని మనవి చేస్తున్నాను. అదేరీతిగా ఈ రోజు ఎవరూ ఊహించలేదు. కొండలు, గుట్టలలో గిరిజను లుంటారు. అక్కడ నారాయణ్‌ఖేడ్ లోగాని, మా దగ్గర జుక్కల్‌లో గాని. వాళ్లు ఈ రోజుకి కూడా కొన్ని కిలోమీటర్లు గాడిదల మీద వెళ్లి, నీళ్లు తెచ్చుకునే పరిస్థితి ఉంది. చాలా అధ్వాన్న పరిస్థితి ఉంది. అక్కడ బిందె కాకుండా, టోకరా అని ఒక రకమైన పాత్ర ఉంటుంది. వారు అందులో కూర్చునే స్నానమూ, బట్టలు పిండుకుంటారు. అటువంటి దయనీయ పరిస్థితి. తాగడానికి నీళ్లు లేని పరిస్థితి. ఈ రోజు ప్రతి గ్రామానికి, ప్రతి ఇంటికి నల్లా కనెక్షను ఇచ్చే ప్రోగ్రాం పెట్టారంటే ఇది ప్రపంచంలో ఎవరూ ఊహించనటువంటి గొప్ప కార్యక్రమం. ప్రతి ఒక్కరూ సంతోషపడే స్థితిలో ప్రభుత్వం పనిచేస్తున్నది. ఇందుకు కారణం మన గౌరవ ముఖ్యమంత్రిగారి దృఢ సంకల్పం.

**4.00 సా.** మిషన్ కాకతీయ క్రింద గ్రామాలలో చెరువుల పునరుద్ధరణ పనులు జరుగుతుంటే చూసి ప్రజలు ఎంతో ఆనందపడుతున్నారు. ఒక చెరువులో నీళ్లు చూసినపుడు బ్యాంకుల్లో పెద్ద మొత్తాలలో డిపాజిట్లు ఉన్నట్లుగా ప్రజలు భావిస్తున్నారు. గ్రామం పచ్చగా ఉంటే, గ్రామం పటిష్టంగా ఉంటే ఆ ప్రజల కంటె ఎక్కువ సంతోషపడేవాళ్లు ఎవ్వరూ ఉండరు. అంత మంచి కార్యక్రమాన్ని మిషన్ కాకతీయ ద్వారా ప్రభుత్వం ఈనాడు ప్రవేశపెట్టడం చాలా సంతోషదాయకమని తమరి ద్వారా నేను మనవిచేస్తున్నాను.

ఏ గ్రామానికి వెళ్లినా, అక్కడున్న రహదారులపై జీపులు తప్ప మరొకవాహనం వెళ్లే పరిస్థితి లేదు. ఆ రహదారులు గుంటలతోనూ, మొరంతోనూ, మెటల్‌తోనూ ఉంటాయి. మండల ప్రధానకేంద్రాల్లో ఉన్న రహదారులు కూడా సరిగాలేవు. బిచ్‌కుంద మండలంలో ఒక మహిళను ఆసుపత్రికి తీసుకెళ్తుంటే ఆటోలోనే ఆమె ప్రసవించడం జరిగింది. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ప్రతి మండలంలో ఒకమండలం నుంచి ఇతర మండలానికి మరియు జిల్లా ప్రధాన కేంద్రానికి రెండు లేన్ల రహదారులను నిర్మించే కార్యక్రమాన్ని కనీవినీ ఎరుగని రీతిలో యుద్ధప్రాతిపదికన ఈ రాష్ట్రప్రభుత్వం చేపట్టడం చాలా సంతోషకరమని తమరిద్వారా నేను మనవిచేస్తున్నాను. రోడ్లు మరియు భవనాల శాఖ ద్వారా కూడా బ్రిడ్జిలను నిర్మించడం, రహదారులను నిర్మించడం కూడా చాలా గొప్ప కార్యక్రమమని తమరిద్వారా నేను తెలియజేస్తున్నాను.

ఈరోజు మైనారిటీలకు రూ.1000కోట్లకు పైగా బడ్జెట్‌ను ఈరాష్ట్రప్రభుత్వం కేటాయించడం జరిగింది. ఇది ఎన్నడైనా చూశారా అని నేను అడుగుతున్నాను. మైనారిటీలకు చేస్తామని చెప్పడమేగానీ ఎవరూ ఇంతవరకూ చేయలేదు. సోదర సభ్యులు చెప్పినట్లు, ఈనాడు ప్రతి కమ్యూనిటీకి హైదరాబాదులో కమ్యూనిటీ హాళ్లు మరియు ఫంక్షన్ హాళ్లు ఉన్నాయి. కానీ, ఎస్.సి.లు, ఎస్.టి.లు, క్రైస్తవులు మరియు మైనారిటీలకు భవనాలు హైదరాబాదులో నగరంలో నేడు లేవు. ఎస్.సి.లకు భవనం, ఎస్.టి.లకు భవనం, క్రైస్తవులకు భవనం ఇచ్చి, నేడు వారిని ఆదుకున్న పెద్దన్న ఎవరంటే మన గౌరవ ముఖ్యమంత్రి శ్రీ కెసిఆర్ అని అంటారు. వాటికి అనుగుణంగా మన ఆర్థిక శాఖామంత్రిగారు తగిన బడ్జెట్‌ను పొందుపర్చడం చాలా సంతోషం. నేను ఒకసారి మన ఆర్థికశాఖామంత్రిగారి వద్దకు వెళ్లి, "అన్నా, మన క్రైస్తవులకు కొంచెం సహాయం చేయాలని" కోరగా, "తమ్ముడూ, నువ్వు భయపడనవసరం లేదు, ఎవరూ ఉత్తరాలు ఇవ్వవలసిన అవసరం లేదు, క్రైస్తవులు ఎవరైతే నేడు బాధపడుతున్నారో వారికి ఖచ్చితంగా ఈప్రభుత్వం సహాయమందిస్తుందని" ఆయన నాతో చెప్పి క్రైస్తవులకు ప్రత్యేకంగా బడ్జెట్‌ను కేటాయించడం చాలా సంతోషకరమని నేను తమరిద్వారా మనవిచేస్తున్నాను. నేడు చర్చిల నిర్మాణ విషయంలోగానీ, ఇజ్రాయిల్ వెళ్లి రావడానికి రూ.2కోట్లు కేటాయించడం చాలా సంతోషకరం. ఎన్నో సంక్షేమ పథకాలు, కార్యక్రమాలను ఈరాష్ట్రప్రభుత్వం ప్రతిపాదించడం, ఈ ఆర్థిక సంవత్సరం మొత్తానికి కావలసిన బడ్జెట్ రూ.1.15లక్షల కోట్లు కేటాయించడం జరిగింది. నేడు గ్రామాలలో ఉన్న రైతులు, యువకులు, కార్మికులు ప్రతి ఒక్కరూ సంతోషపడుతున్నారు. వారితోపాటు శాసనసభ్యులు, శాసనపరిషత్ సభ్యులు కూడా సంతోషపడుతున్నారు. ఎందుకంటే, గతంలో ఉన్న నియోజకవర్గ అభివృద్ధి నిధిని రూ.1కోటి నుంచి రూ.1.50 కోట్లు చేసిన ఘనత

మన గౌరవ ముఖ్యమంత్రిగారికి దక్కుతుందని నేను తమరిద్వారా మనవిచేస్తున్నాను. నేడు కొంతమంది శాసనపరిషత్ సభ్యుల పదవీ విరమణ కాదుగానీ, వారు మరలా తిరిగి వస్తారు. కాబట్టివారందరికీ పేరుపేరునా శుభాకాంక్షలు చెబుతూ, పూర్తివిశ్వాసంతో వారు మళ్లీ ఈ సభకు రావాలని నేను కోరుకుంటున్నాను. గత సమావేశాల్లో గౌరవ ముఖ్యమంత్రిగారు ఈసభకు వచ్చి మాట్లాడినపుడు, పెద్దలు శ్రీ డి.శ్రీనివాస్‌గారు సభలో ఉండగా "ఇది పెద్దలసభ, మేము ఎవరికీ వ్యతిరేకం కాదు, అందరి సలహాలను తీసుకుని ముందుకు వెళతామని" ఆయన చెప్పారు. ప్రతిపక్షసభ్యులు మరియు ప్రతీ సభ్యుని యొక్క సలహాలను కూడా తీసుకుని, గ్రామాలలో నివసిస్తున్న రైతులు, పేదవారికి ఇన్ని రకాలుగా సేవచేస్తూ, మంచి హృదయం ఉన్న ముఖ్యమంత్రిగారు మంచి ఆరోగ్యంతో ఉండాలని, ఈరాష్ట్రాన్ని మరింత ముందుకు తీసుకెళ్లడం కోసం భగవంతుడు వారికి మంచి ఆరోగ్యాన్ని మంచి జ్ఞానాన్ని ప్రసాదించాలని కోరుతున్నాను. వారితోపాటు మన ఆర్థికశాఖామంత్రి గారు కూడా ఈరాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్లడానికి మంచి పట్టుదలతో ఉన్నారు. బడ్జెట్‌లో అన్ని వర్గాలను సంతృప్తిపరుస్తూ, అందరినీ సంతోషపరిచే స్థితిలో ముందుకు తీసుకెళ్తున్న గౌరవ ఆర్థికశాఖామంత్రిగారికి కూడా నా ధన్యవాదాలు తెలుపుతూ, ఈ అవకాశం ఇచ్చిన తమరికి నా ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ బి.వెంకటరావు (నామినేటెడ్) : అధ్యక్షా, అప్రాప్రియేషన్ బిల్లుపై నాకు మాట్లాడే అవకాశాన్ని కల్పించినందుకు ముందుగా తమరికినా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. 60 సంవత్సరాల సుదీర్ఘ పోరాటం తరువాత మన ప్రియతమ నాయకుడు, గౌరవ ముఖ్యమంత్రి శ్రీ కేసీఆర్‌గారి నాయకత్వంలో దేశంలో 29వ రాష్ట్రంగా మన తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నాము. ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ ప్రాంతం అన్ని రంగాల్లో వెనుకబడి వుంది. అన్యాయానికి గురైంది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత మన తెలంగాణ ప్రాంతాన్ని అన్ని రంగాల్లో కూడా అభివృద్ధి చేయవలసిన బాధ్యత ఈరాష్ట్రప్రభుత్వంపై ఉంది. గౌరవ ఆర్థికశాఖామంత్రి శ్రీ ఈటెల రాజేందర్ గారు రూ.1.15లక్షల కోట్లతో బడ్జెట్‌ను ప్రవేశపెట్టడం, దానిలో అన్ని రంగాలకు సముచితమైన రీతిలో నిధులను కేటాయించడం జరిగింది. వ్యవసాయరంగం, నీటిపారుదల రంగం, పారిశ్రామిక రంగం, విద్యా, వైద్యరంగం మొదలైన ఏ రంగానికి చూసినా సముచితంగా నిధులు కేటాయించడం జరిగింది. రాష్ట్ర అభివృద్ధిని అదేవిధంగా సంక్షేమాన్ని కూడా దృష్టిలో పెట్టుకుని వారు ఈ బడ్జెట్‌ను సిస్టమేటిక్‌గా తయారుచేయడం జరిగింది. ఈ సందర్భంగా నేను తమరి ద్వారా వారిని అభినందిస్తున్నాను.

అధ్యక్షా, తెలంగాణ ప్రాంతంలో వ్యవసాయం బాగా వెనుకబడి ఉంది కాబట్టి వ్యవసాయ రంగానికి నిధులను మంచిగా కేటాయించారు. అదే విధంగా, మిషన్ కాకతీయ పేరుతో ప్రతి సంవత్సరం 9 వేల చెరువులను పునర్నిర్మాణం చేయాలనే ఉద్దేశ్యంతో వాటికి భారీగా నిధులను కేటాయించడం జరిగింది. అంతేకాకుండా, పారిశ్రామిక రంగానికి కూడా మంచిగా నిధులను కేటాయించారు. సంక్షేమ రంగాన్ని చూసినట్లయితే, గతంలో కేవలం నెలకు రూ.200 లు ఉన్న వృద్ధాప్యపు పెన్షన్, వితంతువుల పెన్షన్ మరియు ఇతరులకు సంబంధించిన పెన్షన్‌ను రూ.1000 లకు పెంచడం, రూ.500 లుగా ఉన్నటువంటి వికలాంగుల పెన్షన్‌ను రూ.1500 లకు పెంచడం కూడా చాలా సమంజసంగా ఉంది. నిర్లక్ష్యానికి గురైనవారు స్వంతంగా, మంచిగా బ్రతకడానికి ఈరాష్ట్రప్రభుత్వం ద్వారా అవకాశం కల్పించబడింది.

భూమిలేని ప్రతి ఒక నిరుపేద దళిత కుటుంబాలకు 3 ఎకరాల చొప్పున భూమిని కేటాయించడం కోసం నిర్ణయం తీసుకోవడం, ఆ కార్యక్రమాన్ని ఈ రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించడం కూడా చాలా సంతోషంగా ఉంది. ఇంతకుముందు మాదిరిగాకాక, నివాసయోగ్యమైన రెండు పడక గదులు కలిగిన ఇళ్లను కూడా నిర్మించడానికి నిర్ణయం తీసుకోవడం, ఆ పథకానికి కూడా తగినన్ని నిధులను కేటాయించడం చాలా సంతోషంగా ఉంది.

గతంలో రూపాయికే కిలోబియ్యం పథకం ద్వారా ఒకవ్యక్తికి కేవలం నాలుగు కిలోల బియ్యాన్నే ఇస్తే, ఆ పరిమితిని ఇప్పుడు ఆరు కిలోలకు పెంచడం, సీలింగ్‌ను కూడా తీసివేయడం జరిగింది. దానివల్ల పేదప్రజలు, మధ్యతరగతి ప్రజలు, దారిద్ర్యరేఖకు దిగువున ఉన్న ప్రజలు కూడా రెండుపూటలా తిండి తినడానికి అవకాశం వచ్చింది. అంతేగాక, ఇతర రంగాలకు కూడా బడ్జెట్ కేటాయింపులు మంచిగానే ఉన్నాయి.

ముఖ్యంగా, కార్మిక రంగానికి సంబంధించి, కాంట్రాక్టు పద్ధతిలో పనిచేసే సిబ్బందిని క్రమబద్ధీకరిస్తామని ఇచ్చిన వాగ్దానం మేరకు ఆ ఆలోచనతో ఈ రాష్ట్రప్రభుత్వం ముందుకు వెళ్లడం చాలా సంతోషం. త్వరలోనే ఈ కాంట్రాక్టు సిబ్బందిని కూడా క్రమబద్ధీకరిస్తారని ఆశిస్తున్నాము. దక్షిణ భారతదేశంలో ఉన్న ఏకైక బొగ్గు సంస్థ సింగరేణి కాలరీస్ సంస్థ మన తెలంగాణ రాష్ట్రంలో ఉంది. నాలుగు జిల్లాలలో విస్తరించిన ఈసంస్థలో కొన్నివేలమంది పనిచేస్తున్నారు. ఇంకా కొత్త బావులు తీసుకురావలసిన అవసరం ఎంతైనా ఉంది. ఈనాడు రాష్ట్రంలో విద్యుత్ కొరత ఉంది. ముఖ్యమంత్రిగారు ప్రకటించినట్లు ఈ సంవత్సరాంతానికి విద్యుత్‌కొరత సమస్య పరిష్కారమవుతుంది.

రాబోయే 3 సంవత్సరాలలో విద్యుత్ రంగంలో తెలంగాణ రాష్ట్రాన్ని మిగులు రాష్ట్రంగా తీర్చిదిద్దుతామని చెబుతున్నారు. దానికోసం సింగరేణి కాలరీస్ సంస్థ ఇప్పటికే 1200 మెగావాట్లకు సంబంధించి విద్యుత్ ప్లాంట్లను ప్రారంభించడం జరిగింది. ఉత్పత్తి కూడా ఈ నెలాఖరులో ప్రారంభమవుతుంది. మరొక 600 మెగావాట్ల విద్యుత్‌కోసం ఈమధ్యనే ముఖ్యమంత్రిగారు శంకుస్థాపన చేయడం జరిగింది. ఏదిఏమైనా మన రాష్ట్రానికి, దక్షిణ భారతదేశంలో ఇతర ప్రాంతాలకు కూడా కావలసిన బొగ్గును సింగరేణి కాలరీస్ సంస్థ ఉత్పత్తి చేస్తుంది కాబట్టి సింగరేణి కాలరీస్ సంస్థలో కొత్తబావులు రావడానికి అన్ని చర్యలు రాష్ట్రప్రభుత్వం తీసుకోవాలి. ముఖ్యమంత్రిగారు చొరవ తీసుకుని ఒరిస్సా రాష్ట్రం మరియు జార్ఖండ్ రాష్ట్రంలో కూడా మంచి నాణ్యత ఉన్నటువంటి బొగ్గుగనులు ఉన్నాయి. వాటిని సింగరేణి కాలరీస్‌కు కేటాయించే విషయంలో కేంద్రప్రభుత్వంతో మాట్లాడి సింగరేణి కాలరీస్ అభివృద్ధికి వారు మరింత కృషిచేయాలని నేను తమరిద్వారా వారిని కోరుతున్నాను.

ఈ నాలుగు జిల్లాల్లో కూడా కాంట్రాక్టు సిబ్బంది నేడు పెద్ద సంఖ్యలో పనిచేస్తున్నారు. ఈ రాష్ట్రప్రభుత్వం ఏర్పడి కేవలం 9 నెలలు మాత్రమే అయింది. ఒకదాని తరువాత ఒకటి, ఒక పద్ధతి ప్రకారం మంచి పథకాలను అమలుచేయాలని ఈరాష్ట్రప్రభుత్వం కృషిచేస్తుంటే, కొన్నిపార్టీలు మరియు కొన్ని కార్మికసంఘాలు "ఈ కాంట్రాక్టు సిబ్బంది ఏవిధంగా అయినా పర్మనెంట్ ఉద్యోగులుగా అవుతారని" ఆ క్రెడిట్‌ను వారే తీసుకోవాలనే ఉద్దేశ్యంతో వారిని అనేకరకాలుగా రెచ్చగొట్టడం జరుగుతోంది. ఆరకంగా ఇతరులకు అవకాశమివ్వకుండా, ఈరాష్ట్రప్రభుత్వం ఏవిధంగా అయినా వారిని క్రమబద్ధీకరించడానికి నిర్ణయించుకుంది కాబట్టి ఈ కాంట్రాక్టు సిబ్బందిని త్వరలోనే క్రమబద్ధీకరించడానికి అన్ని చర్యలను రాష్ట్రప్రభుత్వం తీసుకోవాలని కోరుతూ, ఇంత మంచి బడ్జెట్‌ను ప్రవేశపెట్టినందుకు ఆర్థికశాఖామాత్యులు శ్రీ ఈటల రాజేందర్ గారిని, ఈసభలో బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన శ్రీ కడియం శ్రీహరిగారిని, ఇంత మంచి బడ్జెట్‌ను రూపకల్పన చేయడానికి నేతృత్వం వహించిన రాష్ట్రముఖ్యమంత్రి శ్రీ కే.సి.ఆర్. గారిని ఈసందర్భంగా అభినందిస్తూ, నాకీ అవకాశం కల్పించినందుకు తమరికి మరొకసారి నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

మిస్టర్ ఛైర్మన్: అప్రాప్రియేషన్ బిల్లు నెం.1 మరియు 2 పైన శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ గారు మాట్లాడుతూ చర్చను ముగించవలసిందిగా నేను వారిని కోరుతున్నాను.

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ : అధ్యక్షా, 2015-16 సంవత్సరానికి సంబంధించిన అప్రాప్రియేషన్ బిల్లుపై మాట్లాడే అవకాశమిచ్చినందుకు తమరికి నా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఈ సందర్భంగా నేను ఉపన్యాసం ఇవ్వకుండా ఆర్థికశాఖామంత్రిగారికి కొన్ని సూచనలు చేయదలచుకుంటున్నాను. 201415 సంవత్సరంలో ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో రూ.1.03 లక్షకోట్లు అని చెప్పారుకానీ, అది వాస్తవ బడ్జెట్ కాదని మేము ఆనాడు కూడా చెప్పాము. అది వాస్తవానికి చాలా దూరంగా ఉందని కూడా మేము ఆనాడు చెప్పడం జరిగింది. "నూతన రాష్ట్రం ఏర్పడింది, మాకు అవకాశమివ్వండి, మేము చేసి చూపిస్తామని అనడం జరిగింది." ఇచ్చిన స్టేట్‌మెంట్లలో కూడా చాలా వేరియేషన్ ఉంది. గౌరవ ముఖ్యమంత్రిగారు మాట్లాడుతూ, "70 వేలకోట్ల వరకూ రెవెన్యూ ఉంటుందని" ఆర్థికశాఖామంత్రిగారు శాసనసభలో మాట్లాడుతూ, "65 వేలకోట్ల వరకూ రెవెన్యూ ఉందని" చెప్పారు. నూతన రాష్ట్రంలో అంచనాలు తారుమారు కావచ్చు. కానీ, నూతన రాష్ట్రంలో ఎంతవరకూ ఖర్చయింది, ఎంతవరకూ రెవెన్యూ వసూలు ఉందో తెలియజేయవలసిందిగా నేను తమరిద్వారా ఆర్థికశాఖామంత్రిగారిని కోరుతున్నాను. ఆ మొత్తం నుంచి కొన్ని నిధులు విడుదలచేస్తే ఉపయోగపడతాయని తమరిద్వారా వారికి నేను మనవిచేస్తున్నాను.

తేదీః 11.04.2015 నాడు ప్రభుత్వం బడ్జెట్‌ను ప్రవేశపెట్టడం జరిగింది. చాలా విలువైన సలహాలను మేము ప్రభుత్వానికి ఇవ్వడం జరిగింది. కానీ, అప్రాప్రియేషన్ బిల్లులో ఆ సలహాలకు సంబంధించి ఎలాంటి మార్పులేదు. బడ్జెట్‌ను ఏ విధంగా ప్రవేశపెట్టారో అదేవిధంగా ఉంచారు. రూ.1.15లక్షల కోట్లలో గతంలో ఏమి చెప్పారో అదే విధంగా చెబుతూ వచ్చారు. ఈ రెవెన్యూ ఏ విధంగా తెస్తారని అంటే, రూ.20 వేలకోట్లు పన్నుల ద్వారా అని చెప్పారు. ఆ మొత్తానికి బ్రేకప్ ఇవ్వమని అడిగితే, "రూ.3 వేలకోట్లు పాతబాకీలున్నాయి, ప్రయివేటు అడ్వకేటును నియమించి సుప్రీంకోర్టు వరకూ వెళ్లి ఆ మొత్తాన్ని తీసుకువస్తామని" వాణిజ్యపన్నుల శాఖ మంత్రిగారు చెప్పారు. చాలా సంతోషం. సుప్రీంకోర్టులో వెంటనే తీర్పు వస్తే మంచిదే! సుప్రీంకోర్టు వరకూ వెళ్లి ఆ డబ్బును తీసుకురావడం కోసం ప్రయత్నం చేయడం తప్పేమీ కాదు. రూ.17వేలకోట్లు అదనంగా ప్రజలపై భారం పడుతున్నది, ఆ భారాన్ని ఏవిధంగా ప్రజలపై వేయబోతున్నారనే విషయాన్ని వారు ఇంతవరకూ చెప్పలేదు. ఈ విషయాన్ని వారి మీదనే వదలివేస్తున్నాము. ఎందుకంటే, అప్రాప్రియేషన్ బిల్లు పాస్ కావాలి కాబట్టి మేము దానిలోకి పోవడంలేదు.

వ్యవసాయ రంగానికివస్తే, వ్యవసాయరంగ వృద్ధిరేటు పడిపోయింది. ఆహార దినుసుల వృద్ధిరేటు 19శాతానికి పడి పోయింది. రైతులు ఎదురుచూస్తూనే ఉన్నారు. మొన్ననే మహబూబ్‌నగర్‌లో ఒక చెరువువద్ద ఒంటిపై పెట్రోలు పోసుకుని ఒక రైతు కాల్చుకోవడం

జరిగింది. 3 రోజులక్రితం దోమకొండ మండలం మల్కాపూర్ అనే గ్రామంలో ఒకరైతు ఒంటిపై పెట్రోలు పోసుకోవడం జరిగింది. అదృష్టవశాత్తూ, పోలీసులు మరియు ఇతరులు వచ్చి ఆయనను కాపాడడం జరిగింది. వ్యవసాయ రంగం విషయంలో నేను ప్రభుత్వానికి ఒక సలహాను ఇవ్వదలచుకున్నాను. రుణమాఫీ విషయంలో ప్రభుత్వం రూ.4,250 కోట్లు కేటాయించి వాయిదాల పద్ధతిలో 25 శాతం చొప్పున ఇవ్వడం జరుగుతోంది. రూ.15 వేల నుంచి రూ.40 వేల వరకూ రుణాలు తీసుకున్న రైతులు చాలామంది రైతులున్నారు. పెద్ద రైతులకు చాలా తక్కువ ఇబ్బందులున్నాయి. రూ.25 వేల రుణం తీసుకున్న చిన్నరైతులు నాలుగుసార్లు బ్యాంకుకు వెళ్లాలి. వారికి కాగితాలు నింపడం లాంటి అనేక ఇబ్బందులున్నాయి. 25 శాతానికి బదులు ప్రభుత్వం రూ.25 వేలను ఒకేసారి ఇస్తే బాగుంటుంది. దీనివల్ల ప్రభుత్వంపై చాలావరకూ భారం తగ్గుతుంది. చాలామంది రైతులు రుణవిముక్తి చెందుతారు. దానితో ఈ ఆత్మహత్యలు కూడా తగ్గిపోతాయి. ప్రభుత్వం వారికి మంచి సహాయం చేసినట్లవుతుంది. సుమారు 30 శాతం రైతులు one time settlement ద్వారా వెళ్లిపోతారు. దయచేసి దీనిని ఒక సానుకూలమైన సలహాగా తీసుకోవాలని తమరిద్వారా నేను ప్రభుత్వానికి విజ్ఞప్తిచేస్తున్నాను.

02.06.2014 నుంచి తేది.30.10.2014 వరకూ ఎంతమంది రైతులు చనిపోయారని కాంగ్రెస్‌పార్టీ అడిగిన ప్రశ్నకు 97 మంది అని రెవెన్యూశాఖ మంత్రిగారు ఇంతకుముందే సమాధానమిచ్చారు. తేది.01.11.2014 నుంచి తేది.25.03.2015 వరకూ ఎంతమంది చనిపోయారో చెప్పలేదు. కానీ, ఒక పత్రికలో ప్రచురితమైన ఆ వివరాలు మావద్ద కూడా ఉన్నాయి. మన సుధాకర్‌రెడ్డిగారు కూడా మాట్లాడుతూ, ఒక ఏజెన్సీ 593 మంది అని చెప్పినట్లు చూపించారు. వాటిలో ఎక్కువగా మెదక్ జిల్లాలో 116 మంది, కరీంనగర్ జిల్లాలో 94 మంది, మహబూబ్‌నగర్ జిల్లాలో 78 మంది, నల్గొండ జిల్లాలో 77 మంది, వరంగల్ జిల్లాలో 52 మంది, ఆదిలాబాద్ జిల్లాలో 71 మంది, నిజామాబాద్ జిల్లాలో 43 మంది, రంగారెడ్డి జిల్లాలో 42 మంది, ఖమ్మం జిల్లాలో 20 మంది, ఈ విధంగా 593 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. వీటన్నింటినీ తగ్గించాలంటే, 25 శాతం చొప్పున కాకుండా రూ.25 వేలతో రైతులకు one time settlement చేస్తే బాగుంటుందని తమరిద్వారా నేను ప్రభుత్వానికి సూచిస్తున్నాను.

ఎనర్జీ విషయంలో 4 వేల మెగావాట్ల విద్యుత్ ఇప్పుడు ఉంది. ఇంకా, 19 వేల మెగావాట్లు పెంచుతామని చెబుతున్నారు. చాలా సంతోషం. ఆర్.ఈ.సి. 25 వేల కోట్లు, పి.ఎఫ్.సి. 15 వేల కోట్లు అంటే రూ.40 వేల కోట్ల వరకూ రుణం రూపంలో చేస్తున్నట్లుగా ఎం.ఓ.యు. చూడడానికి బాగుంది కానీ, వారు పెట్టిన కొన్ని షరతులున్నాయి. వడ్డీరేటు కూడా 11.5 శాతం ఉంది. మేము గతంలో క్రిష్ణపట్నం ప్రాజెక్టుకోసం జర్మన్ లోన్ తీసుకోవడం జరిగింది. పొరుగు రాష్ట్రం కూడా జపాన్ మరియు జర్మనీతో చేసినపుడు సుమారు 3 నుంచి 4 శాతం వడ్డీ ఉన్నది. విదేశాల్లో వడ్డీరేటు తక్కువగా ఉంటుంది. ఆర్థికశాఖామంత్రిగారు ఈవిషయంలో ఒకసారి ఆలోచన చేయవలసిందిగా నేను తమరిద్వారా వారిని కోరుతున్నాను. ఇప్పుడు కేంద్రప్రభుత్వం కూడా రూ.1000 కోట్ల వరకూ ఇస్తున్నది. 12 శాతం లేదా 11.5 శాతం వడ్డీరేటు బదులు తక్కువ వడ్డీ రేటుతో నిధులను తీసుకువస్తే బాగుంటుంది.

సభ్యులు శ్రీ వెంకట్రావు గారు చెప్పినట్లు ఇప్పుడు సింగరేణి కాలరీస్ సంస్థకి 52 లక్షల మెట్రిక్ టన్నుల కెపాసిటీ ఉంది.

4.20 సా. అధ్యక్షా, మనకున్నటువంటి 19 వేల గ్యాప్‌కి అదనంగా 70లక్షల మెట్రిక్ టన్నులు కావాలి. సింగరేణి కాలరీస్ మొదలైనప్పటి నుండి ఇప్పటి వరకు మనకు 52లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే ఉంది. కానీ, మనకు కావాల్సినటువంటి 70లక్షల మెట్రిక్ టన్నులు ఎక్కడి నుండి తీసుకువస్తారు. ఇతర రాష్ట్రంలో ఉన్నటువంటి ఓపెన్ మైన్స్ నుండి తీసుకురావాలి. కాబట్టి ప్రభుత్వం చెప్పినట్లుగా అంత సులభంగా అయ్యేటువంటి పరిస్థితి లేదు. దానిమీద కూడా ప్రభుత్వం కొద్దిగా ఆలోచన చేయాలి.

సంక్షేమ రంగాన్ని చూస్తే, గత బడ్జెట్‌లోని నిధులు కేవలం 54శాతం మాత్రమే ఖర్చు చేయడం జరిగింది. ఆ విషయాన్ని ప్రభుత్వానికి గుర్తు చేస్తే, నూతనంగా రాష్ట్రం ఏర్పడింది కాబట్టి అధికారులు కూడా లేకపోవడంతో ఎస్సీ/ఎస్టీ ఉప ప్రణాళికా నిధులు గానీ, మైనారిటీల నిధులు గానీ మిగిలిపోతే carry forward చేస్తామని నవంబరు 29వ తేదీ నాడు ఇదే సభలో గౌరవ ముఖ్యమంత్రి గారు తెలియజేయడం జరిగింది.

గౌరవ ముఖ్యమంత్రి గారు హామీ ఇచ్చారు. కాబట్టి దానిని పూర్తి చేస్తారని నేను ఆశించాను. కానీ, ఆ ఆశ నిరాశ అయిపోయింది.

حج ہاؤز کے بارے میں ہمارے ڈپٹی چیف منسٹر صاحب، ہمارے ریونیو منسٹر صاحب نے جواب دیا تھا کہ حج ہاؤز کے بازو میں جو عمارت ہے، اس کا جو ٹیکس ہے، 4 کروڑ، 67 لاکھ روپے ڈالے گئے ہیں، اس کو waive کرنے کا چیف منسٹر صاحب نے حج کے delegation میں وعدہ کیا تھا۔ اب تک ساڑھے چھ مہینے ہوگئے، اس پر عمل نہیں ہوا، یہاں ہاؤز میں کہا گیا تھا کہ بہت جلدی کر دیں گے۔ میں چاہتا ہوں کہ اسی بجٹ میں وہ 4 کروڑ، 67 لاکھ روپے کا کام کر دیں۔ میں گزارش کروں گا ہمارے فینانس منسٹر صاحب اور ہمارے ریونیو منسٹر صاحب جلدی تشریف لائیں۔ تو وہ 4 کروڑ، 67 لاکھ روپے، آپ اس کو جلد سے جلد ادا کریں، کیونکہ سی ایم صاحب وعدہ کرتے ہیں، لیکن اس کے بعد concerned Departments کے آفیسرس کا کام ہے اور منسٹرس کا کام ہے کہ وہ پھر کر کروا کر لائیں، یہ ہر جگہ ہوتا ہے، سی ایم صاحب کو بہت سارے کام ہیں، کئی محکمے دیکھنا پڑتا ہے، وہ بھول جاتے یا آفیسرس فائلس circulate نہیں کرتے۔ اس سلسلہ میں آپ لوگوں کا کام ہے کہ متعلقہ آفیسرس یا آپ لوگ ذمہ داری کو لیں، کیونکہ سی ایم صاحب کا نام خراب ہوتا۔ یہ کہتے ہیں کہ چیف منسٹر صاحب کا وعدہ خود حاجیوں کے ساتھ حج کے موقع پر بھی نہ ہو تو پھر کب ہوگا؟ اس لئے میں چاہتا ہوں کہ اس پر بھی آپ لوگ فوری عمل کریں۔ اور رہا وقف بورڈ، اس کے بارے میں تفصیل سے بحث کریں گے، اور یہاں پر ریونیو منسٹر صاحب اور ڈپٹی چیف منسٹر صاحب بھی ہیں، ایک مسلم کو چیف منسٹر صاحب نے ریونیو کا محکمہ دیا ہے۔ مجھے یہ بولنا تھا کہ آپ Revenue Minister ہیں، لڑائی پوری ریونیو اور اوقاف کی ہے، 72% دونوں محکموں کے بیچ میں ہے۔ یہ میری، یہ تیری، اس کے اندر پوری ریاست برباد ہو جارہی ہے۔ اب آپ ہیں، آپ کہو کہ 1 Survey کا کیا ہے، 2nd Survey کیا ہے، اس کو آپ کیسا سروے کریں گے، کیسا consider کریں گے آپ؟ دونوں محکموں کے بیچ Co-ordination Meeting بلایئے، ریونیو والوں کو اور اقلیتی بہبود والوں کو بلایئے، اوقاف والوں کو بلایئے، معاملہ آپ کے ہاتھ میں ہے۔ اس کو کرنے اور lengthy جانے کے بجائے اب عدالتوں میں ہے، آپ دونوں محکموں سے consultation کرکے دونوں محکموں کا ہائی کورٹ میں memorandum ڈالو، معاملے پورے ختم ہو جائیں گے، جیسا کہ ہم نے اسحق مدنیؒ کی درگاہ کے سلسلہ میں 5,337 ایکڑ زمین کا 1911 سے جھگڑا تھا، 1911 کے جھگڑے کو ختم کرکے ساری زمین وقف بورڈ کے حوالے کرکے سپریم کورٹ میں، ہائی کورٹ میں اور وشاکھاپٹنم کے کورٹ میں ریونیو کلکٹر، چار جگہ سے ہم نے کیسوں کو withdraw کروا کر hand over کر دیا۔ صرف دس بارہ دن میں آپ چاہیں تو، ریونیو منسٹر آپ ہی ہیں، آپ اس کو کروایئے۔ اس کے ساتھ ساتھ اردو اکاڈمی کے بارے میں میری فینانس منسٹر صاحب سے گزارش ہے کہ اردو اکاڈمی کے کمپیوٹرس پرانے ہوگئے، دس سال ہوگئے، اب ان کمپیوٹرس کے لئے fund ہے، اور اب اس کو extra fund دیجئے، فوری اس library کو نئے کمپیوٹرس کے ساتھ، نئے computers میں نئے windows میں کیا کیا نئی technology آگئی ہے، آج کے دور میں بچے پرانے استعمال نہ کئے ویسا ہو تو میں آپ سے گزارش کرتا ہوں، مجھے امید ہے کہ آپ اس کو کریں گے، زیادہ فنڈ بھی ضروری نہیں ہے، جو library computer ہے، اس کو upgrade کریں۔ وہاں سے پرانے computers نکالئے، نئے computers دینے کا کام کیجئے۔ اب رہی 12% تحفظات کی بات، میں دو تین منٹ زیادہ لے رہا ہوں۔ ابھی الطاف صاحب نے 12% تحفظات کے بارے میں کہا، اور ہمارے پیر شبیر صاحب نے judicial powers کے بارے میں کہا۔ یہ power ہے Supreme Court of India نے کہا سنٹرل کے OBCs ہوں، یا State کا [illegible] Judicial Commission of Backward Class [illegible] Backward Class [illegible]

[illegible] کا اختیار ہے۔ لیکن ہم نے سمجھا تھا کہ آپ لوگ بی سی کمیشن ڈالیں گے، لیکن آپ نے انکوائری کمیشن بنائے اور اس میں سے [illegible] کوئی اختیارات نہیں ہیں، کیونکہ وہ صرف ایک رپورٹ دے سکتا ہے، اس پر کون عمل کریں؟ technically [illegible] امید کرتے ہے کہ 12% تحفظات کے لئے آپ Judicial Commission ڈالیں گے، اور ان کو اس [illegible] بات پیر شبیر صاحب نے جو کہا کہ 4% تحفظات میں تلنگانہ اور آندھرا bifurcate ہوگیا، ہماری طرف سے [illegible] appear نہیں ہوئی، وہ بہت ضروری ہے، ابھی bank constitutional ہو رہا ہے تو ہماری حکومت [illegible] کو پارٹی بنایا گیا ہے، پہلے تو 4% کے لئے لڑیں گے، پھر 12% کا جو بھی کمیشن کے ساتھ ہوگا، آندھرا پردیش [illegible] ہے، لیکن حکومت تلنگانہ کی طرف سے بھی آپ اپنا on record سرکاری ایڈوکیٹ کو لگائے۔ اس کے ساتھ [illegible] بارے میں کہوں گا کہ اتنی زیادہ publicity کی جارہی ہے، حالانکہ یہ کوئی نئی بات نہیں ہے، تالابیں تو ہم بچپن [illegible]

[illegible]

మిషన్ కాకతీయ పనులు ఇంకా వేగవంతంగా జరగడం లేదు. ఆ పనులు కొద్దిగా ప్రభుత్వం వేగవంతం చేయాలి. కొన్నిచోట్ల చెరువుల పనులు ఇంకా మొదలు కాలేదు. అక్కడ అధికారులను పెట్టి వేగవంతం చేయండి. ఎందుకంటే, ఒకవేళ వర్షాలు ముందుగా మొదలైతే ప్రభుత్వం యొక్క మిషన్ కాకతీయ పథకం ఫెయిల్ అవుతుంది. దాంతో కాంట్రాక్టర్లు ఎక్కడికి అక్కడ లూటీ చేస్తారు.

میں دس فٹ اندر کھودا، پانی آجائے تو کون اندر جا کر ناپتا ہے؟ روڈ ہے، بلڈنگ ہے۔ کانٹراکٹروں کی عید ہو رہی ہے۔ پھر بولتے کہ میں نے اتنا کیا۔

వారు పది ఫీట్లు త్రవ్వానని అంటారు. అక్కడికి వెళ్లి ఎలా కొలుస్తారు. రోడ్లు, భవనాలు అయితే ఎప్పుడైనా వెళ్లి కొలవవచ్చు. కానీ, చెరువులు మునిగిపోతాయి. దాంతో కాంట్రాక్టర్లు లాభ పడుతారు. చెరువుల దగ్గర కెమెరాలు ఏర్పాటు చేస్తామని చెప్పింది ప్రభుత్వం, సభా సమావేశాలు పూర్తయిన తరువాత గౌరవ ముఖ్యమంత్రి గారు చెరువుల దగ్గర పడుకోమన్నారని తెలిపారని చెప్పారు.

**URDU MATTER HERE**

చాలా మంచిది అక్కడనే పడుకోండి. చెరువులకి టెండర్లు ముందు పిలిచారు. గైడ్‌లైన్స్ ఇప్పుడిప్పుడు వస్తున్నాయి.

శ్రీరాం సాగర్ ప్రాజెక్టు క్రింద ఉన్నటువంటి జలాల్‌పూర్‌లో dead storage ఉంది. అక్కడి నుండి ఆర్మూర్, బాల్కొండకు ఒక లైను, కామారెడ్డికి ఒక లైను తీసుకు వచ్చాము. ప్రభుత్వం చెప్పినట్లుగా రెండు సంవత్సరాలు వర్షాలు రాకపోయినా dead storage రూపంలో 17టిఎంసిల నీరు ఉంటుంది కాబట్టి అక్కడినుండి తీసుకురావచ్చని ప్రభుత్వం అంటుంది. అలానే ప్రభుత్వం find out చేయాలి. నాగార్జున సాగర్ ప్రాజెక్టు dead storage ఉన్నప్పుడు ఎక్కడ నుండి ఎక్కడి తీసుకువస్తారనేది ప్రభుత్వం చెప్పాలి. పైప్‌లైన్ సైజ్ ఎంత కావాలి? సంవత్సరం మొత్తంలో ఎన్ని లిఫ్టుల ద్వారా నీటిని తీసుకువస్తారనేది ఏమీ చెప్పకుండా ముందు పైపు లైన్ ఇచ్చేస్తాము, ముందు పైపులైన్ ఇచ్చేస్తాము అంటే ఎలా? అసలు నీటిని ఎక్కడి నుండి, ఏ కెపాసిటీలో లిఫ్టు చేస్తారు? ఎక్కడికి తీసుకువస్తారనేది తెలియకుండా పైపులు కావాలి, land acquisition చేయాలని అంటుంది ప్రభుత్వం.

శ్రీ తలసాని శ్రీనివాస్ యాదవ్ : అధ్యక్షా, గౌరవ సభ్యులు శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ గారు ఏమీ తెలియకుండా మేము చేశాము, అన్నీ తెలిసి మీరు చేశారని అంటున్నారు. ఆరోజు కూడా కాంగ్రెసు ప్రభుత్వం అదే అధికారులతో చేపించారు. మేము కూడా అదే అధికారులతో చేపిస్తాము. కొత్త రాష్ట్రం వచ్చింది, కొద్దిగా positive thinking ఉంటే బాగుంటుంది. గౌరవ సభ్యులు శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ గారు కూడా ఎమ్మెల్సీగా ఉన్నారు. వారు కూడా బావుల దగ్గర, చెరువుల దగ్గర పడుకోవాల్సి వస్తుంది. ఇప్పుడు అంతా నెగెటీవ్ ఆలోచన ఉంది. అధ్యక్షా, కొత్త రాష్ట్రం ఏర్పడ్డది. ఏది చేసినా పాజిటీవ్ ఆలోచనతో చేస్తున్నాము. దయచేసి గౌరవ సభ్యులు శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ గారు గతంలో ఉన్నటువంటి నెగెటీవ్ ఆలోచనని పక్కకు పెట్టి ప్రభుత్వం ఏమి చేయబోతుందో చూడండి. కాకతీయ మిషన్ ఒక ప్రణాళిక లేకుండనే చేస్తారా అధ్యక్షా? గతంలో కాంగ్రెస్ పార్టీ వారు చేయలేనటువంటివే కదా. గౌరవ సభ్యులు శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ గారు ఎదంటే అది మాట్లాడితే ఎలా? వారికి ఎలా ఉందంటే నాకు అన్ని తెలుసు కాబట్టి ప్రపంచమంతా చూసేసినట్లుగా మాట్లాడుతానంటే కుదరదు అధ్యక్షా. ఏదైనా కానీ, ప్రాక్టికల్‌గా పోయేటప్పుడు లాంగ్‌రన్‌లో ఫలితం ఉంటుంది. గౌరవ సభ్యులు శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ గారిని వచ్చే సమావేశాల్లో ఈ మాటలు మాట్లాడమనండి. పనులన్నీ ఇప్పుడు గ్రౌండ్ అవుతున్నాయి. లేకపోతే మా ప్రభుత్వానికి ఏమి తెలియనట్లు, అతను మాకు ఏదో గైడు చేస్తున్నట్లు మాట్లాడితే ఎలా? అట్లా కాదు అధ్యక్షా. ఏదైనా గానీ, సలహాలు ఇస్తున్నప్పుడు కొంత పాజిటీవ్‌గా ఉంటే మంచిగా ఉంటుంది.

తెలంగాణ రాష్ట్రంలో విద్యుత్తు కష్టాలు వస్తాయనే ఉద్దేశంతోని పక్క రాష్ట్రం వాళ్లు కానీవ్వండి. లేకపోతే కాంగ్రెస్ పార్టీలో పర్టిక్యులర్‌గా సభ్యులు శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ లాంటి వాళ్లు కానీవ్వండి విద్యుత్తు కష్టాలు వస్తాయి, ఎట్ల నడిపిస్తారో చూస్తామని అన్నారు. ఇప్పుడు చూస్తున్నాము కదా అధ్యక్షా. మార్చి చివరి వారంలో ఉన్నాము, ఏప్రిల్ మొదటి వారానికి వస్తున్నాము. గ్రామీణ ప్రాంతాల్లో గానీ, హైదరాబాద్‌లో గానీ విద్యుత్తు లోటు లేకుండా విద్యుత్తు సరఫరా చేస్తున్నాము. దానికి ఇంత అవుతుందీ, ప్రభుత్వం ఇలా చేస్తుందని అంటున్నారు. అసలు మీరంతా ఉద్ధరించి ఉంటే, ఈ పరిస్థితులు ఇలా ఎందుకు ఉంటుండే అది కూడా చెప్పాలి. ఏదీ లేకుండా ఏది పడితే అది మాట్లాడితే కుదరదు కదా సార్. అనుభవం ఉన్నటువంటి వ్యక్తులు శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ గారు. కొత్త రాష్ట్రం వచ్చింది, తప్పకుండా వారిని సలహాలు ఇవ్వాలని కోరుతున్నాను. అంతే గానీ, ప్రభుత్వానికి ఏమీ తెలియదు, మేమే అన్ని చేశామని అనుకుంటే కుదరదు అధ్యక్షా.

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ : అధ్యక్షా, మంత్రివర్యులు సలహాలివ్వద్దని అంటున్నారు.

శ్రీ తలసాని శ్రీనివాస్ యాదవ్ : అధ్యక్షా, సలహాలివ్వద్దని ఎప్పుడు అన్నాను?

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ : ఇప్పుడు మీరే అన్నారు.

శ్రీ తలసాని శ్రీనివాస్ యాదవ్ : అధ్యక్షా, సలహాలివ్వద్దని నేను అనడం లేదు. కానీ, ప్రతిదీ నెగెటీవ్ ఆలోచనతో ఇవ్వద్దనేది నా ఉద్దేశ్యం. సలహాలివ్వద్దని నేను అనడం లేదు. షబ్బీర్ గారు సీనియర్ సభ్యులు, సలహాలివ్వండి. తప్పకుండా ప్రభుత్వం స్వీకరిస్తుంది. మా ఉద్దేశం సలహాలివ్వద్దని కాదు. కానీ, ప్రతి దానిమీద నెగెటీవ్ ఆలోచనతో ఇవ్వద్దని నా ఆలోచన.

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ : అధ్యక్షా, ఇప్పుడు ప్రభుత్వం ఆడిందే ఆడు, పాడిందే పాడు అంటే మేము చేయమది. మాతో కాదు అది. మాకు ఏ పాట వచ్చిందో అదే పాట పాడుతం. ఏ ఆట వచ్చే అదే ఆట ఆడుతాము. కానీ, మీరు చెప్పేది ఏమి అవసరం లేదు. మేము ప్రతిపక్ష వాళ్లం. మా డ్యూటీ మేము చేస్తాము. అధ్యక్షా వాటర్ గ్రిడ్ గురించి చెప్పను. సరే అది వారి ఇష్టం.

అధ్యక్షా, నా నియోజకవర్గంలోని మాసాయిపేట గ్రామంలో నరేష్ అనే అబ్బాయి ఆత్మహత్య చేసుకుంటే, అక్కడికి ఆర్థిక మంత్రి గారు మరియు సాగునీటి శాఖా మాత్యులు కూడా రావడం జరిగింది. తెలంగాణ అమరవీరుల లిస్టులో అతని పేరే లేకుండా పోయింది. గతంలో కూడా గౌరవ మంత్రి వర్యులతో చెప్పి ఆ పేరు ఆ లిస్టులో కలపాలని చెప్పాను. అదే గ్రామంలో బాలయ్య అని పేరు కూడా చెప్పాను, ఆ పేరు కూడా లేదు. అలాగే కరీం అనే వ్యక్తి జై తెలంగాణ అని నడిచే రైలుకు అడ్డంపోయి చనిపోతే అతని శవాన్ని తీసుకువచ్చి ఎమ్మెల్యే గారైన శ్రీ గంప గోవర్థన్ గారి ఇంటిముందు పెడితే అతను అదే రోజు టిఆర్ఎస్ పార్టీలో చేరినాడు. ఇట్లా దాదాపుగా రెండువేల మంది ఉన్నారని చెబితే, ఇప్పుడు ప్రభుత్వం మాత్రం 459మంది అని చెబుతున్నారు. అందులో 22మంది అడ్రస్ లేదని చెబుతున్నారు.

మొన్నటివరకు నేను కూడా ప్రభుత్వం అందరికీ చెక్కులు ఇచ్చింది అని అనుకున్నాను. కానీ, రెండు రోజుల క్రితం నిజామాబాద్ డిఆర్ఓ గారు ఫోన్ చేసి 31మంది అమరవీరుల చెక్కులు పంపించడం జరుగుతుందని తెలియజేశారు. కానిస్టేబుల్ కిష్టయ్య, చాలా గొప్ప వ్యక్తి అతను కామారెడ్డి వాస్తవ్యుడే. కామారెడ్డిలో సెల్ టవర్ ఎక్కి జై తెలంగాణ అని రివాల్వర్‌తో కాల్చుకొని చనిపోయినటువంటి వారి భార్య ఫోను చేసి చెక్కులు ఇంకా ఇవ్వలేదని నాకు తెలియజేయడం జరిగింది. దాంతో ఆర్‌డిఓ గారికి ఫోను చేసి అసల్‌దారి అయిన కానిస్టేబుల్ కిష్టయ్య భార్య శ్రీమతి పద్మాకే విలువ లేదేమిటి అని అడగడం జరిగింది. దాంతో అతను ఆ అమ్మాయి ఫోన్ నెంబర్ దొరకడం లేదు, ఫోన్ నెంబర్ గురించి ప్రయత్నం చేస్తున్నానని చెప్పడం జరిగింది. ఈరోజు సాయంత్రం కామారెడ్డిలో చెక్కులు ఇస్తున్నారని మళ్లీ నేను ఆమెకు తెలియజేయడం జరిగింది.

ప్రభుత్వం ఏర్పడి తొమ్మిది, పది నెలలు అయింది. అమరవీరులకి ఇంత నెగ్లెక్ట్ చేస్తున్నారు. రెండు రోజుల్లో శాసనసభ, శాసనమండలి సమావేశాలు ముగుస్తున్నాయి. కాబట్టి వెంటనే నేను చెప్పినటువంటి వారి పేర్లు నోట్ చేసుకొని, ఇంకా ఎవరైనా ఉంటే వారందరికీ కూడా వెంటనే సాయం చేయాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఎందుకంటే ఆర్థిక మంత్రి గారు విద్యార్థి దశ నుండి ఉద్యమాల్లో ఉన్నారు. విద్యార్థులంతా ఆర్థిక మంత్రి గారి మీద చాలా ఆశలు పెట్టుకున్నారు.

గౌరవ మంత్రి వర్యులు శ్రీ తలసాని శ్రీనివాస్ యాదవ్ గారు అప్పుడు అదే అధికారులున్నారు, ఇప్పుడు అదే అధికారులున్నారని చెప్పారు. అవును, WAPCOS Government of India సంస్థ. వాప్కోస్ సంస్థ భారతదేశంలో అందరికీ సుపరిచితమే. కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు వారితోనే చేయించింది. మళ్లీ అదే సంస్థకిచ్చి మళ్లీ రీసర్వే చేయిస్తున్నారు. తప్పేమి లేదు. వారిచ్చిన నివేదిక మీదనే ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టు తయారయింది. నిన్న పేపర్లో చూస్తే జాతీయ ప్రాజెక్టుగా డిక్లేర్ చేయాలని కోరుతున్నారు. ఇక్కడేమో వ్యాప్కోస్‌తో మరియు పదవీ విరమణ చేసిన అధికారులతో రీసర్వే చేయిస్తామంటున్నారు. అందరం కూడా గందరగోళంలో ఉన్నాము.

سب حیران، پریشان ہیں، پھر یہ پراجیکٹ ہے کدھر؟ کبھی مرکزی حکومت National Project بول رہی ہے، کبھی re-survey کہا جا رہا ہے، کبھی re-alignment کہا جا رہا ہے تو اس طریقہ سے یہ confusion ختم کرکے one decision میں آجاؤ، yes، مرکزی حکومت سے National Project بول کر پیسہ لائیں گے، پولاورم کو کیسے دیتے ہیں، ہم کو کیسے نہیں دیتے؟ سب مل کر لڑیں گے اور جا کر لے کر آئیں گے۔

అలాగే పరిశ్రమల విషయానికి వస్తే, నిజాం షుగర్ ఫ్యాక్టరీ ఏమీ కాలేదు. ఆజాంజాహీ మిల్స్ ఇంకా అలానే ఉంది. కాగజ్‌నగర్‌లోని పేపర్ మిల్ అలానే ఉంది.

శ్రీ మహమూద్ అలీ (ఉప ముఖ్యమంత్రి మరియు రెవెన్యూ శాఖామాత్యులు) : అధ్యక్షా, వారు సలహాలు ఇవ్వడం లేదు. ఖాళీ క్రిటిసైజ్ చేస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పది సంవత్సరాలు పరిపాలించి మొత్తం నష్టం చేశారు. ఇప్పుడు చెబితే ఎలా అధ్యక్షా. వారి పీరియడ్‌లో ఏమి చేశారు?

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ : అధ్యక్షా, నిజాం షుగర్ ఫ్యాక్టరీని తీసుకొని ప్రైవేటు వ్యక్తితో నడిపిస్తామని టిఆర్ఎస్ మ్యానిఫెస్టోలోనే చెప్పడం జరిగింది.

(తెలంగాణ రాష్ట్ర సమితి మ్యానిఫెస్టో పుస్తకాన్ని చూపించడం జరిగింది)

నిజాం షుగర్ ఫ్యాక్టరీని తక్షణమే తీసుకొని ప్రభుత్వ పరంగా నడిపిస్తామని చెప్పినారు. దాని గురించి నేను అడుగుతున్నాను. ప్రభుత్వం చెప్పింది, నేను జ్ఞాపకం చేస్తున్నాను. మీరు నడిపీయకండి, వాపస్ ఇచ్చేయండి మాకేముంది. అది ప్రభుత్వం మీదనే ఆధారపడి ఉంది.

جناب محمد علی شبیر (Janab Mohd.Ali Shabbir): میں بتانے کے لئے بول رہا ہوں۔

جناب چیرمین (Mr.Chairman): میں آپ کو کتنا request کر رہا ہوں، مگر آپ میری طرف نہیں دیکھ رہے ہیں۔

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్: అధ్యక్షా, మంత్రిగారి సబ్జెక్టు, NRI. మీరు ఉద్యమంలో ఉన్నప్పుడు దుబాయికి, గల్ఫ్ దేశాలకు పోయి, అక్కడ మన తెలంగాణ బిడ్డలు ఇబ్బందిలో ఉంటే తీసుకువద్దామని, అప్పుడు మీరు అధికారంలో లేకున్నా, సిన్సియర్‌గా ప్రయత్నం చేసినారు. ప్రభుత్వానికి మంచి సలహాలు కూడా ఇచ్చినారు. NRI మినిస్టర్‌గా మేము కూడా ప్రయత్నం చేసినాము. చాలా మటుకు సాధించుకున్నాము. కాని, ఈ బడ్జెటులో కేటాయింపులు లేవు. అప్రాప్రియేషన్‌లో చూస్తామని మీరు హామీ ఇచ్చినారు. కాని ఈ బడ్జెటులో అది కనబడలేదు. మరి ఫైనాన్స్ సెక్రటరీ గారు కూడా ఇక్కడనే ఉన్నారు. మీరు కూడా తెలంగాణ బిడ్డనే కాబట్టి, బడ్జెటులో ఉన్నదో, లేదో కొంచెం confusion ఉంది. అది మీ స్పీచ్ లో కొంచెం క్లారిటి ఇవ్వండి. తరువాత NAC Centre. నిన్న నేను అడిగాను. దానికి in-chargeగా R&B Chief Engineer గారున్నారు. National Academy for Construction ద్వారా మనము Skill develop చేస్తున్నాము.

دو، تین، چار مہینے کے کورس میں Plumber, Fitter, Rod/Glass Cutter میں ایسے چھوٹے چھوٹے پیشے سیکھ کر اور باہر جا کر اپنے پیروں پر زندگی گزار رہے ہیں مگر ان دونوں حکومت کے بیچ میں problem کیا ہے، نہیں معلوم۔ آپ فوری sort out کر کے NAC Center کو پھر سے restore کرو اور زیادہ سینٹر کھول کر ہمارے تلنگانہ کے بچوں کو employment دو، کیونکہ حکومت سب کچھ نہیں دے سکتی، یہ indirect employment دینے کا راستہ ہے، اس کو ہم آگے بڑھانے کے لئے کہتے ہیں۔ کلیان لکشمی اور شادی مبارک، اس میں ایس سی، ایس ٹی اور مسلمانوں کے لئے ہے، backward classes کے لئے نہیں ہے۔ بی سیز کی شادیوں کے لئے بھی کلیان لکشمی کو شامل کیجئے۔ آپ نے اس میں تھوڑے سے مراعات دئے ہیں، اور بھی کچھ نکالئے، یہ کوئی نئی چیز نہیں ہے۔ ہم پچیس ہزار دے رہے تھے، آپ 51,000 دے رہے ہیں، لیکن اس کو۔۔۔

جناب محمد محمود علی (Janab Md.Mahmood Ali): دیکھئے آپ تین چار سو سے زیادہ شادیاں نہیں کئے۔ اس مرتبہ اب تک ہم نے 6,000 applications لئے اور 4,700 شادیاں ہو چکی ہیں۔ اس پر بھی criticize کئے اور چشمہ بھی criticize کا لگائے تو ہر چیز صبح سے شام تک criticize ہی نظر آتے، اچھے کام کر رہے ہیں، ان کو بھی دیکھو۔ آدھا گھنٹہ بھاشن دئے، مگر ٹی آر ایس والے کبھی ایک بھی اچھا کام کئے بولے؟ نو مہینے ہم نے اتنے اچھے فیصلے کئے، صاحب، کبھی انہوں نے ایسا کہا کیا؟

جناب محمد علی شبیر (Janab Mohd.Ali Shabbir): صاحب، ہمارے ڈپٹی سی ایم صاحب نے اسی ہاؤز میں کہا تھا کہ ہم 40,000 شادیاں کریں گے۔ چیر مین صاحب! میں آپ کے اوپر notice دینے والا ہوں۔ 40,000 سے پھر 20,000 کو آئے، اور اب آئے 2,000 کو۔ کیا بول رہے ہیں، یہ ہاؤز ہے، اسمبلی ہے، کونسل ہے۔ یہ بات کرنے کے لئے پبلک پلیٹ فارم نہیں ہے، Public Debate نہیں ہے۔

ఆయన మధ్యలో అడ్డు వస్తే నేనేం చెయ్యాలి అధ్యక్షా? ఇది పబ్లిక్ డిబేట్ కాదు. నేను అన్నానా? ఆఇలను కూడా include చెయ్యమంటున్నా కాని నేను ఎక్కడ పొరపాటు మాట్లాడాను?

میں نے کہا کہ backward class والوں کو بھی اس اسکیم میں شامل کرو۔ آپ کو سمجھ میں نہیں آیا تو میں کیا کروں؟

అయిపోయింది సార్. ఇంతసేపు నాకు అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియచేస్తూ, ఈ అప్రాప్రియేషన్ బిల్లుకు మద్దతు తెలియచేస్తున్నాను.

శ్రీ ఈటెల రాజేందర్ : అధ్యక్షా, నాకేమీ ఇబ్బంది లేదు. Appropriation Bill పాస్ చేస్తానంటే ఐదు నిముషాల్లో క్లోజ్ చేస్తా. గౌరవ సభ్యులు 19 మంది మాట్లాడినారు. అందులో 30,40 సంవత్సరాలు రాజకీయ అనుభవం ఉన్నవాళ్లు, పరిపాలన అనుభవం ఉన్నటువంటి పెద్దలు అనేక సూచనలు, సలహాలు ఇచ్చారు కాబట్టి, తప్పకుండా ఉన్నంతలో కొంత వారు లేవనెత్తినటువంటి, న్యాయపరమైనటువంటి, ప్రజల అంశాలకు కాస్తో,కూస్తో స్పందించవలసిన అవసరం ఉంది కాబట్టి, ప్రభుత్వ కర్తవ్యంగా నేను భావిస్తున్నాను. ఈ చర్చలో పాల్గొన్న గౌరవనీయులు మన LOP గారు, శ్రీ డి. శ్రీనివాస్‌గారు, పెద్దలు తెలుగుదేశం పార్టీ ఫ్లోర్ లీడర్ శ్రీ నర్సారెడ్డిగారు, సర్వశ్రీ పాతూరి సుధాకర రెడ్డిగారు, జనార్థన రెడ్డిగారు, నాగేశ్వర్‌గారు, పొంగులేటి సుధాకరరెడ్డిగారు, భాను ప్రసాదరావుగారు, యాదవరెడ్డి గారు, పోట్ల నాగేశ్వరరావు గారు, బోడకుంటి వెంకటేశ్వర్లు గారు, దిలీప్ గారు, రిజ్వీ గారు, రాజలింగం గారు, పీర్ షబ్బీర్ అహమ్మద్ గారు, కర్నె ప్రభాకర్ గారు, రాములు నాయక్ గారు, రాజేశ్వర రావుగారు, వెంకట్రావు గారు మరియు షబ్బీర్ అలీ గారు మాట్లాడినారు. నిన్ననే శాసన సభలో కూడా తెలంగాణ రాష్ట్రంలో ఇరవై సంవత్సరాల తరువాత గొప్పగా చర్చలు జరిగిన సందర్భం చూడలేదని చెప్పి, ప్రతిపక్ష పార్టీల నాయకులు వెలిబుచ్చిన అభిప్రాయం. ఈ సభలో కూడా గొప్పగా, అందరి ఆలోచనల మేరకు , అందరి సూచనలు, సలహాల మేరకు ఈ సభ కూడా చాలా గొప్పగా నిర్వహించుకున్నట్లుగా నేను భావిస్తున్నాను. ఉద్యమ సందర్భంలో వీరికి సభ నిర్వహించుకునే తెలివి ఉండదనే మాటలు వినిపించాయి. వీళ్లది రాజకీయ పరిపక్వత లేనటువంటి సమాజం అని వ్యంగ్యంగా మాట్లాడారు. కాని తొమ్మిది నెలల కాలంలో కొన్నికొన్ని గొప్ప విషయాలు సాధించడమే కాకుండా, ప్రజాస్వామ్యాన్ని పరిపుష్టి చేయడంలో తెలంగాణ చట్టసభలు గొప్ప పాత్రను నిర్వహించాయని నేను భావిస్తా ఉన్నాను అధ్యక్షా.